www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 270 బుధవారం, జూన్ 11, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad



రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400


# మోడీ పాలనలో పేదరికం 11.28 శాతానికి తగ్గింది

- దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు
- నీతి ఆయోగ్ రూపకల్పన మోడీ ఆలోచనే
- పన్ను చెల్లింపుదారుల్లో 127 శాతం పెరుగుదల
- భారత రక్షణ వ్యవస్థ సత్తా ప్రపంచ దేశాలకు తెలిసింది
- విజయవాడలో మీడియాతో మాట్లాడిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**విజయవాడ,జూన్10:** దేశంలో నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఏ పాలనలో 2013.-14లో పేదరికం 29.17 శాతం ఉండగా, 2022.-23 నాటికి 11.28 శాతానికి తగ్గి ఏకంగా 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో స్వర్ణయుగానికి అడుగులు పడి 11 ఏళ్లు పూర్తవుతోందని అన్నారు. 2014లో ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ మిగతావి 2లో

# ఢిల్లీలోనే మకాం వేసిన సీఎం రేవంత్



- మంత్రులకు శాఖల కేటాయింపులపై కసరత్తు
- కొందరు మంత్రుల శాఖల మార్పుపైనా చర్చ
- కెసి వేణుగోపాల్, ఖర్గేలతో సిఎం మంతనాలు
- పిలుపు రావడంతో హుటాహుటిన ఢిల్లీకి మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్,జూన్10:** తెలంగాణ మంత్రు ల శాఖల్లో భారీ మార్పులకు అవకాశం ఉన్నట్లు సమాచారం. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు శాఖల మార్పులపైన కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే రెండురోజులుగా ఢిల్లీలో మకాం వేసిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఇకపోతే సోమవారం కాంగ్రెస్ కార్యదర్శి కేసీ వేణుగోపాలతో గంటకుపైగా రేవంత్ రెడ్డి సమావేశమ య్యారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి బేటి అయ్యారు. ఖర్గేతో భేటీ తరువాత మంత్రుల శాఖల మార్పులు ఖరారు కానున్నాయి సమాచరం. అలాగే కొత్త మంత్రులకు కూడా శాఖల కేటాయింపు జరుగుతుంది. ఈ క్రమంలో ప్రస్తుతం వివిధ శాఖలను నిర్వహిస్తున్న మంత్రుల శాఖల్లో కూడా మార్పులు చోటుచేసుకుం టాయని ప్రచారం నడుస్తోంది. మంత్రి పదవులే కాదు.. శాఖల కేటాయింపుల్లోనూ సామాజిక న్యాయం కు ప్రాధాన్యత నివ్వాలని కాంగ్రెస్ అధిష్టానం పేర్కొంది. కొందరు మంత్రుల పనితీరు సరిగా లేదంటూ ఇప్పటికే కొందరు పార్టీ నేతలు మిగతావి 2లో



# నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్

- మరోమారు కెసిఆర్‌తో హరీష్ సుదీర్ఘ మంతనాలు
- చర్చనీయంశాలపై ఇరువురు నేతల మల్లగుల్లాలు
- భారీ కాన్వాయ్‌తో కెసిఆర్ హాజరయ్యేలా ప్లాన్

**/గజ్వెల్,జూన్10:** కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా భారీగా జనసమీకరణతో రావాలని పార్టీలో చర్చించారు. కెసిఆర్ వెంట భారీ కాన్వాయ్‌తో వచ్చి హల్‌చల్ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలావుంటే మాజీ మంత్రి మిగతావి 2లో

# బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు అనుకూలం

- తెలంగాణలో పెట్టుబడులతో షైవా గ్రూప్ భాగస్వామి
- రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎంవోయూ
- ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు
- ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు
- ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి




**హైదరాబాద్,జూన్10:** తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల్లో చూపించే ప్రభుత్వం అని ఐటీ శాఖా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దని, తెలంగాణకు వచ్చే పెట్టుబడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తోందని, తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి షైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుందని మిగతావి 2లో

# అంతర్జాతీయ సినీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి

- ఈ మేరకు సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు డీపీఆర్ సిద్ధం చేయాలి
- మంత్రివర్గ ఉపసంఘం ఆదేశాలు



**హైదరాబాద్,జూన్10:** హైదరాబాద్‌ను అంతర్జాతీయ సినీ సిటీగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులను మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది. నగరంలో మరింతగా సినీరంగం అభివృద్ధి చెందాలని ఆశించారు. ఇందుకు తగుచర్యలు అవసరమని అభిప్రాయ పడింది. సినీరంగంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డి.శ్రీధర్ బాబుతో కూడిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. జాతీయ, అంతర్జాతీయ సినీ పరిశ్రమలను ఆకర్షించేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని కేబినెట్ సబ్ కమిటీ- పేర్కొంది. సినిమా షూటింగ్‌లకు పోలీసు, ఫైర్, మున్సిపాలిటీ- తదితర శాఖల అనుమతులన్నీ సింగిల్ విండో పద్ధతిలో అందేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. అనుమతులు పొందేందుకు ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో మిగతావి 2లో

# ఆషాఢ బోనాలకు 20 కోట్లు విడుదల

- శాఖల మధ్య సమన్వయంతో ముందుకు సాగాలి
- హైదరాబాద్‌కు పేరు తెచ్చేలి బోనాల నిర్వహణ
- అధికారులతో మంత్రులు పొన్నం, కొండా సురేఖల సమీక్ష



**హైదరాబాద్,జూన్10:** నగరంలో ప్రసిద్ధి చెందిన ఆషాఢ పండుగ బోనాల ఉత్సవాలు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో బోనాల ఉత్సవాలపై మంగళవారం అన్ని విభాగాల అధికారులతో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్లఉ సమీక్షించారు. బోనాల పండుగ కోసం ప్రభుత్వం రూ. 20 కోట్లు కేటాయించిందని మంత్రి తెలిపారు. ఎటు వంటి ఇబ్బంది లేకుండా గత ఏడాది బోనాల పండుగ జరుపుకున్నామని, ఒకటి రెండు చోట్ల ఇబ్బందులు తలెత్తాయని.. ఈ సారి ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు. వీఐపీ మూమెంట్‌లో తొక్కిసలాటలు జరుగుతున్నాయని, అవి జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు- చెప్పారు. జోగినీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. గతంలో జరిగిన దానికంటే ఇంకా మంచిగా బోనాల ఉత్సవాలు జరపాలని అనుకుంటున్నామని మంత్రి కొండా సురేఖ చెప్పారు. సరస్వతి పుష్కరాలు కూడా అద్భుతంగా నిర్వహించామని.. పక్క రాష్ట్రాల భక్తులు కూడా ఎంతో అభినందించారని అన్నారు. అధికారులు సమన్వయంతో ఉండి డ్యూటీ చేయాలని.. సంయమనం పాటించాలని కోరు తున్నామన్నారు. భక్తులతో దురుసుగా మిగతావి 2లో




# హైకోర్టులో హరీష్ రావుకు ఊరట

- ఎన్నికల పిటిషన్‌ను కొట్టేసిన కోర్టు

**హైదరాబాద్,జూన్10:** హైకోర్టులో మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఊరట లభించింది. ఆయనపై వేసిన ఎన్నికల పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఎన్నికల అఫిడ విట్‌లో హరీశ్‌రావు సరైన వివరాలు ఇవ్వలేదని గతంలో చక్రధర్ గౌడ్ వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేటలో బీఆర్‌ఎస్ నుంచి హరీశ్‌రావు, కాంగ్రెస్ నుంచి హరికృష్ణ, బీఎస్పీ నుంచి చక్రధర్ గౌడ్ పోటీ చేశారు. అయితే ఈ ఎన్నికల్లో గెలిచిన హరీశ్‌రావు అఫిడవిట్‌లో పూర్తి సమాచారం వెల్లడించకుండా రహస్యంగా ఉంచారని చక్రధర్ గౌడ్ పిటిషన్ దాఖలు చేశారు. తన కుమారుడి వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై తాజాగా మరోసారి విచారణ చేపట్టిన హైకోర్టు.. దాన్ని కొట్టివేసింది. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులపై కాంగ్రెస్ మిగతావి 2లో

# పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా

- జై బాపు జై భీమ్ జై సంవిధాన్' కార్యక్రమంలో పిసిసి చీఫ్




**/హైదరాబాద్,జూన్10:** పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అమిత్ షా అవమానించారని టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి ప్రయత్నిస్తోందని ఆయన పేర్కొన్నారు. షాద్‌నగర్‌లో నిరసన కాలర్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగం పరిరక్షణే ధ్యేయంగా 'జై బాపు జై భీమ్ జై సంవిధాన్' కార్యక్రమాలు చేపట్టామని ఆయన తెలిపారు. దేశ సమగ్రతకు తూట్లు- పొడిచే విధంగా ప్రధాని, అమిత్ షాలు వ్యవహాహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. అధికారమే పరమావధిగా అధికారం లేకుంటే బ్రతకలేమన్న విధంగా బిజెపి నేతలు వ్యవహారిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ స్వలాభం కోసం బిజెపి నేతలు కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి దేశాన్ని విచ్చినం చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. దేశ విచ్ఛిన్న శక్తుల కుట్రలను తిప్పికొట్టేందుకు ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పిలుపు మేరకు గల్లీ నుంచి ఢిల్లీ వరకు 'జై బాపు జై భీమ్ జై సంవిధాన్' కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్టు- ఆయన తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉండి కూడా చేసిన అభివృద్ధి గురించి చెప్పుకోలేని స్థితిలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉందన్నారు. 400 సీట్లు- వస్తాయని నమ్మ బలికిన బిజెపి నేతలకు ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెపారని అయినా వారిలో మార్పు రాలేదని ఆయన ఎద్దేవా చేశారు. పిసిసి కార్యవర్గంలో 70 శాతం మేరకు బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చోటు- కల్పించి సామాజిక న్యాయానికి, మహిళలకు పెద్దపీట వేశామన్నారు.

బుధవారం,
జూన్ 11, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# అంతర్జాతీయ సినీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. థియేటర్లలో తినుబండారాల ధరలను నియంత్రించాలని అధికారులకు ఉపముఖ్య మంత్రి, మంత్రులు స్పష్టం చేశారు. అధిక ధరలకు విక్రయించడం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఫిలిం డెవలప్‌మె ంట్ కార్పొరేషన్‌కు గతంలో ప్రభుత్వం కేటాయి ంచిన 50 ఎకరాల్లో ప్రస్తుతం నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయో తెలపాలని కేబినెట్ సబ్ కమిటీ- ఆదేశించింది. సినీ కార్మికుల కోసం నిర్మించిన చిత్రపురి కాలనీపై ఏర్పాటు చేసిన కమిటీని తదుపరి సమావేశానికి పిలిపించాలని తెలిపారు. ఈనెల 14న గద్దర్ ఫిలిం అవార్డుల వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ- సీఎం దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, కమిషనర్ హరీష్, డైరెక్టర్ కిశోర్ బాబు, హోం శాఖ ప్రత్యేక సీఎస్ రవి గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టులో హరీష్ రావుకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ, రేవంత్ రెడ్డి కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టిసారించాలని సూచించారు. అక్రమ కేసులకు భయపడేది లేదని.. ప్రజాక్షేత్రం లో కాంగ్రెస్ నయవంచనను ఎండగట్టి తీరుతామని హెచ్చరిం చారు. ప్రజల తరపున ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

# బస్ పాస్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలి

**- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు**

హైదరాబాద్,జూన్10: సాధారణ ప్రజలు, విద్యార్థుల బస్ పాస్ చార్జీల పెంపును వెంటనే ఉపసంహరించు కోవాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ వేర్వేరు ప్రకటనల్లో డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఆర్‌టిసి సంస్థ సాధారణ ప్రజలు, విద్యార్థుల బస్ పాస్ చార్జీలు 20 శాతం పెంపు వల్ల పేద ప్రజలపై పెను భారం పడుతుందని తక్కలపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌టిసి బస్ పాస్ చార్జీలు పెంచి ఒక్కో ప్రయాణికుడిపై ప్రతి నెల రూ. 200 వందల నుంచి రూ. 300 భారం మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్‌టిసి బస్సుల్లో పేద మధ్య తరగతి ప్రజలు మాత్రమే ప్రయాణి స్తారని వారికి రాయితీలను ఇవ్వాల్సింది పోయి వారిపై భారం పెంచేలా చార్జీలు పెంచారని విమర్శించారు. కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ ప్రజలపై చార్జీల భారం మోపుతున్నరని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచితంగా ఆర్‌టిసి బస్సుల్లో కోట్లాది మందికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పుకుంటూ ఆర్‌టిసిపై జీవన ప్రయాణం కొనసాగించే వారికి ఆర్థిక భారం మోపుతూ చార్జీలు పెంచిందని అన్నారు. చార్జీల పెంపుపై ప్రభుత్వం, ఆర్‌టిసి సంస్థ పునరాలోచించాలని, పెంచిన చార్జీలను తగ్గించాలని, ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ఆర్‌టిసిలో విద్యార్థులకు ఉచిత బస్ పాసులు ఇవ్వాలని శ్రీనివాస్ రావు, మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

# 14న గద్దర్ అవార్డుల వేడుక

**- ముస్తాబవుతున్న హైటెక్స్ వేదిక**

హైదరాబాద్,జూన్10: జూన్ 14న గద్దర్ అవార్డుల వేడుకను అంగరంగ వైభవంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి తెలంగాణ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దాదాపు కొంత విరామం తరువాత ప్రభుత్వ అందిస్తున్న తెలంగాణ గద్దర్ అవార్డులు అందుకోనుండడం పట్ల అవార్డుల విజేత లు, తెలుగు సినిమా ప్రముఖులు, తెలుగు సినిమా ప్రేక్షకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రతిభను గుర్తించి తగు రీతిలో సత్కరించబోతున్న తెలంగాణ ప్రభుత్వం మీద ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు. ఈ వేడుకను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటి రెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు అత్యంత ఘనంగా జరిపించడానికి తగు ఏర్పాట్లు- చేయిస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక వేడుకకు తెలుగు తారాలోకమంతా తరలి రాబోతు న్నారు. కొంత విరామం తరువాత సినిమా నటీనటులను, సాంకేతిక నిపుణుల ప్రతిభను ప్రోత్సాహించే సంప్రదాయ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం మళ్లీ శ్రీకారం చుట్టింది. తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్‌ను ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. 2024లో విడుదలైన ఉత్తమ చిత్రాలకు వాటిలో నటించి ఉత్తమ ప్రతిభను చూపిన నటీనటులకు, సాంకేతిక నిపుణులతో పాటు- 2014 జూన్ నుండి 2024 డిసెంబర్ 31 వరకు సెన్సారు జరుపుకున్న చిత్రాల్లో కూడా ఉత్తమ చిత్రాలను ఎంపిక చేసి ఇందులో భాగంగా అవార్డ్ ఇవ్వనున్నారు.

# ఢిల్లీలోనే మకాం వేసిన సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

పనితీరుపై ఇప్పటికే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అధిష్టానానికి నివేదిక ఇచ్చారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, వివిధ స్థాయి నేతలతో భేటీలో అందిన సమాచారం ఆధారంగా ఆమె నివేదికలు రూపొందించారు. కీలక శాఖల బాధ్యతలు అన్ని కొందరు మంత్రులే నిర్వహిస్తుండటంతో పని భారం కారణంగా కొన్ని శాఖల్లో ఆశించిన ఫలితాలు రావట్లేదనే అంచనలో కాంగ్రెస్ ముఖ్య నేతలు ఉన్నారు. మంత్రుల పనితీరు వ్యవహార శైలిపై కేసి వేణుగోపాల్ గతంలోనే ఢిల్లీలో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాలనా వ్యవహారాలు, మంత్రుల వ్యవహార శైలి, పనితీరుపై తన అంచనాలను అధిష్టాన ముఖ్యులతో సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. విద్య, మున్సిపల్ పట్టణాభివృద్ధి, హోం, న్యాయం సహా పదికి పైగా కీలక శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్ద ఉన్న మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖను విడగొట్టి మున్సిపల్ శాఖను మరొకరికి ఇచ్చే అవకాశం ఉంది. కాగా తనకు విద్యుత్తు లేదా విద్యాశాఖ ఇవ్వాలని వివేక్ కోరుతున్నారు. ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వద్ద విద్యుత్ శాఖ ఉంది. త్వరలో కొన్ని కార్పొరేషన్ ఛైర్మన్ పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా తెలంగాణలో కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖల కేటాయింపుపై హస్తినలో కసరత్తు మొదలైంది. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయి దాదాపు గంటసేపు చర్చించారు. మంత్రులకు శాఖల కేటాయింపుపైనే ప్రధానంగా వీరి చర్చ సాగినట్టు- తెలిసింది. ప్రస్తుతం మంత్రివర్గంలో ఎవరెవరి దగ్గర ఏయే శాఖలున్నాయి? రెండు, మూడు మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారెవరు? కొత్తగా మంత్రివర్గంలో చేరిన వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్‌కు ఏ శాఖలు కేటాయించాలి? అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్టు సమాచారం. దీనికి సంబంధించిన జాబితాను కేసీ వేణుగోపాల్‌కు సీఎం రేవంత్ అందించినట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలను కొత్తవారికి కేటాయించే అంశంపై సమాలోచన జరిగినట్టు- తెలుస్తోంది. అయితే, ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలన్నీ ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. అందులో ప్రధానమైనవి.. విద్య, పురపాలకం, హోం, గనులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ- సంక్షేమం, వాణిజ్య పన్నులు, పశుసంవర్ధక శాఖ, న్యాయ, కార్మిక, క్రీడలు యువజన శాఖ. వీటిలో విద్యా శాఖను తనకు కేటాయించాలని గడ్డం వివేక్ కోరుతున్నట్టు- తెలిసింది. ఇదే విషయాన్ని మల్లికార్జున ఖర్గేకు సైతం తెలియజేసినట్టు- సమాచారం. అయితే, వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ.. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్టు- జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతోపాటు-.. మంత్రివర్గంలో స్థానం దక్కుతుందని ఆశించి నిరాశ చెందిన వారి ప్రభావమెంత వారిని శాంతింపజేయడం ఎలా అనే అంశాలపై కూడా కేసీ, రేవంత్ రెడ్డి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం. మంత్రివర్గంలో మరో ముగ్గురికి అవకాశం ఉన్న నేపథ్యంలో మిగిలిన వారికి ఈసారి చోటు- కల్పిస్తామనే నమ్మకం కలిగించాలని రేవంత్ రెడ్డికి కేసీ సూచించినట్టు తెలిసింది. అలాగే.. ప్రస్తుతం కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారి వ్యవహారశైలి, పనితీరు తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నట్టు- సమాచారం. ఈ నేపథ్యంలో ఒకరిద్దరి మంత్రుల శాఖల్లో మార్పులు చేసే అవకాశం ఉన్నట్టు- కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఉత్తమ్‌కు పిలుపు రావడంతో అనుమానలు బలపడుతున్నాయి. ఉత్తమ్ నీటిపారుదలతో పాటు పౌరసరఫరాల శాఖ నిర్వహిస్తున్నారు. దీంతో ఆయన శాఖల్లో మార్పులు జరగవచ్చని అంటున్నారు.

# మోడీ పాలనలో పేదరికం 11.28 శాతానికి తగ్గింది

(మొదటి పేజీ తరువాయి)

బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశంలోని అన్ని రంగాల్లో సమాన అభివృద్ధికి బాటలు పడ్డాయని తెలిపారు.కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాలన 11 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా విజయవాడలో మంగళవారం జరిగిన సమావేశంలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఈ 11 ఏళ్లలో మోడీ నేతృత్వంలో జరిగిన పురోగతి కారణంగా జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించామని పేర్కొన్నారు.**నీతి ఆయోగ్ రూపకల్పన మోడీ ఆలోచనే...** ప్రణాళికా సంఘం స్థానంలో నీతి ఆయోగ్‌ను తీసుకొచ్చి రాష్ట్రాల సమస్యలకు శాస్త్రీయమైన పరిష్కారం అందించేందుకు సమగ్రమైన వ్యవస్థతో నీతి ఆయోగ్ రూపకల్పన మోడీ ఆలోచనేనని కిషన్‌రెడ్డి తెలిపారు. దేశంలో పన్నుల వ్యవస్థలో సంస్కరణల విషయంలో మోడీ ప్రత్యేక చొరవ తీసుకున్నారని గుర్తు చేశారు. అందుకే 2014కు ముందు 32 శాతంగా ఉన్న రాష్ట్రాల పన్నుల వాటాను 42 శాతానికి పెంచిన ఘనత కేంద్రంలోని ఎన్డీయే సర్కారుదేనని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం నల్లధనంపై యుద్ధం ప్రకటించి, దీనిలో భాగంగా పెద్ద నోట్ల రద్దు చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని తెలిపారు. 2014లో 6.91 కోట్ల మంది పన్ను చెల్లిస్తుండగా, 2024-.25 నాటికి ఈ సంఖ్య 15.66 కోట్లకు పెరగడంతో పాటు మంది పన్ను చెల్లిస్తున్న వారి సంఖ్య 127 శాతం పెరిగిందని వెల్లడించారు. పీఎం కిసాన్ పథకం ప్రారంభించినప్పటి నుంచి 11 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.3.7 లక్షల కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో 19వ విడత కిసాన్ సమ్మాన్ నిధి కింద 9.8 కోట్ల మంది రైతులకు రూ.22 వేల కోట్ల నిధులు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ఆహార ధాన్యాల ఉత్పత్తి ఏకంగా 3,310 లక్షల టన్నులకు పెరిగిందని చెప్పారు.**ప్రపంచ దేశాలకు రక్షణ రంగంలో మన సత్తా చాటాం...** దేశ భద్రతకు మోడీ నేతృత్వంలో అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు శత్రుదేశాలతో పాటు, ప్రపంచ దేశాలకు రక్షణ రంగంలో మన సత్తాను చాటిచెప్పే విధంగా అభివృద్ధి చెందామని వివరించారు. 2016లో ఉరి క్యాంప్‌పై ఉగ్రదాడి జరిగిన తర్వాత మన సైన్యం పాక్ ఆక్రమిత కశ్మీర్ లోకి ప్రవేశించి సర్జికల్ స్ట్రయిక్స్ చేసి, పాక్‌కు ముచ్చెమటలు పట్టించిందని తెలిపారు. 2019లో పుల్వామా దాడికి ప్రతీకారంగా బాలాకోట్లో ఎయిర్ స్ట్రైక్ చేసి, ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసిన సంగతి వెల్లడించారు.**ఆయుష్మాన్ భారత్ పథకంలో నాణ్యమైన వైద్య సేవలు** ఆయుష్మాన్ భారత్ పథకం కింద దేశంలోని 50 కోట్ల మంది పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని కిషన్‌రెడ్డి అన్నారు. 75 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ 'ఆయుష్మాన్ భారత్' పథకం పరిధిలోకి తీసుకొచ్చి ఉచితంగా వైద్య సేవలు అందించాలని ప్రధానమంత్రి సంకల్పించారని చెప్పారు. దేశంలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు, మరుగుదొడ్లు నిర్మించేందుకు, పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు స్వచ్ఛ భారత్ మిషన్ కింద రూ.95 వేల కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. ఆడపిల్లల సంఖ్యను పెంచి వారికి విద్యను చేరువ చేయాలనే సంకల్పంతో 'బేటీ బచావో-బేటీ పఢావో' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని స్పష్టం చేశారు. ఇంకా ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలను మోడీ ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు.

# నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

హరీశ్ రావు మరోసారి కెసిఆర్‌తో భేటీఅయ్యారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్, హరీశ్ రావు మధ్య కాళేశ్వరం కమిషన్ విచారణ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. కాళేశ్వరం కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో ఇద్దరు నేతలు విచారణ అంశంపై చర్చించారు. బలప్రదర్శన ఏర్పాట్లపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్‌కి ఇచ్చేందుకు ఇప్పటికే కేసీఆర్ నివేదిక సిద్ధం చేశారు. అయితే హరీష్ రావును కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నల ఆధారంగా మరో నివేదిక కూడా సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. హరీష్ రావుతో పాటు- ఫామ్‌హౌస్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కూడా ఉన్నారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరయ్యారు. విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లిన హరీశ్ రావు.. కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, విచారణ తీరుపై కేసీఆర్‌కు వివరించారు. వీరి భేటీ సుమారు 5 గంటల పాటు సాగింది. మంగళవారం మరోసారి హరీశ్ రావు ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో భేటీ- అయ్యారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం కేసీఆర్ హాజరుకావాల్సి ఉండడంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. విచారణ సందర్భంగా కమిషన్‌కు అందించాల్సిన డాక్యుమెంట్స్ ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు- సమాచారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయ్యేందుకు కేసీఆర్ వెళ్లే సమయంలో ఆయనకు మద్దతుగా భారీ సంఖ్యలో బీఆర్‌ఎస్ శ్రేణులు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించినట్లు- సమాచారం. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డితో పాటు- చుట్టుపక్కల జిల్లాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివస్తారని తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ పియర్స్ కుంగడం.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో బుంగలు బయటపడిన నేపథ్యంలో గతేడాది రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను నియమించింది. ఇప్పటికే ఈటెల, హరీష్‌లతో విచారణ ముగిసింది.

# బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు అనుకూలం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. తెలంగాణలో షైవా గ్రూప్ భాగస్వామిగా మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. షైవా గ్రూప్, టారానిస్ క్యాపిటల్ కలిపి రాష్ట్రంలో రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో మంగళవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు తెలంగాణ అనుకూల ప్రదేశమన్నారు. తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యమయ్యేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ఏడాదిన్నరలో రూ.3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. ప్రభుత్వంపై నమ్మకంతో పెట్టు-బడిదారులు ముందుకు వస్తున్నారన్నారు. యువత మన ఆస్తి.. వారిలో నైపుణ్యాలు నింపేందుకు స్కిల్ యూనివర్సిటీ- ఏర్పాటు- చేశామని తెలిపారు. మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల్లో చూపిస్తున్నాం' అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 'పెట్టుబడులు రావడం లేదు, కంపెనీలు పోతున్నాయి అనే విమర్శలకు ఇది కౌంటర్ అన్నారు. తెలంగాణకు వచ్చే పెట్టు-బడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా?. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో యువతకు మరింత ఉపాధి లభించనుంది. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారింది. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దు. పరిశ్రమల వాతావరణాన్ని డిస్టర్బ్ చేయొద్దు. భవిష్యత్తులో పెద్ద సంఖ్యలో పెట్టు-బడులు తీసుకొస్తాం' అని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు.

# రాహుల్ ఆశయాలను అనుసరిస్తున్న రేవంత్

**● ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్**

హైదరాబాద్,జూన్10: కాంగ్రెస్ పార్టీలో హామీలు ఉండవని.. పనిచేసే వారికే పదవులు దక్కుతాయని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. అలాగే రాహుల్ విధానాలకు అనుగుణంగా సిఎం రేవంత్ పనితీరు ఉందన్నారు. ఆయన ఆలోచనలు ముందుకు తీసుకుని వెళుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. హిమాయత్‌నగర్‌లో రూ.60లక్షలతో రోడ్డు పనులను దానం ప్రారంభించారు. అనంతరం ఆదర్శ్ నగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో 150 మందికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా దానం మాట్లాడారు. సామాజిక న్యాయం పాటిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గ విస్తరణ చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎస్సీ, బీసీలకు ప్రాధాన్యం కల్పించారు.

# ఆషాఢ బోనాలకు 20 కోట్లు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ప్రవర్తించకుండా మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ దర్శనం చేయించాలన్నారు. గత ఏడాది బోనాల సమయంలో పొన్నం ప్రభాకర్ వీడియో వైరల్ అయిందని.. ఈసారి ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎవరి డ్యూటీ వారు సక్రమంగా చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు సూచించారు. గోల్కొండ జగదాంబిక అమ్మవారి తొలి బోనంతో బోనాల ఉత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. గోల్కొండ జాతర, బల్కంపేట ఎల్లమ్మ తల్లి వార్షిక కల్యాణోత్సవం, లష్కర్, లాల్ దర్వాజ బోనాలు, అమ్మవారి అంబారి ఊరేగింపు, రంగం కార్యక్రమాలు అన్ని సక్రమంగా జరిగేలా యాక్షన్ ప్లాన్ రెడీ చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఈసారి బోనాలకు ప్రభుత్వం రూ. 20 కోట్లు- విడుదల చేసింద న్నారు. నూతన దేవాలయాలు యాడ్ అయ్యాయి కాబట్టి ఇంకో 10 శాతం ఫండ్స్ రిలీజ్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎండోమెంట్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ చెక్కులు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలన్నారు. డ్యూటీ లా కాకుండా ప్రతి ఒక్కరు అమ్మవారి ఆజ్ఞతో సేవ చేస్తున్నామని అనుకోవాలన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమం జరగాలని కోరుకుంటు-న్నట్లు- మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈ ఏడాది తొలి బోనం జూన్ 26న చారిత్రాత్మక గోల్కొండ కోటలో ప్రారంభం కానుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. తర్వాత వరుసగా బల్కంపేట ఎల్లమ్మ, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ బోనాలు జరగనున్నాయి. బోనాల పండుగను రాష్ట్ర గౌరవానికి మారు పేరుగా మార్చేం దుకు ప్రభుత్వం ఇప్పటికే రూ. 20 కోట్లు- కేటాయించింది. పండుగకు ముందు దేవాలయాల అభివృ ద్ధికి ఇవ్వబోయే చెక్కులను రెవెన్యూ మరియు ఎండోమెంట్స్ శాఖలు సమన్వయం చేసుకొని పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రత్యేకించి ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ, బల్కంపేట ఎల్లమ్మ ఉత్సవాలపై 'ప్లాన్ ఆఫ్ యాక్షన్' సిద్ధం చేయాలని అన్నారు. అమ్మవారి ఆశీర్వా దంతో బోనాల పండుగ విజయవంతంగా జరిగితే, ఇది హైదరాబాద్ నగరానికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవాన్ని తీసుకొస్తుంది అని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. అందరూ బాధ్యతగా తమ పనిని నిర్వహించి, నృత్యాలు, ఊరేగింపులు, సంప్రదాయ వేడుకలతో బోనాలను ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు.

# విపత్తు నిర్వహణ హైడ్రాకు అప్పగింత

హైదరాబాద్,జూన్10: విపత్తు నిర్వహణ అంతా ఒకే గొడుగు కింద ఉండాలని ప్రభుత్వం ఆదేశించిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. వర్షాకాలం అత్యవసర బాధ్యతల అప్పగింతపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు.

హైదరాబాద్
పీపుల్స్ న్యూస్ దినపత్రిక
బుధవారం,
జూన్ 11, 2025


# మద్యం సేవించి వాహనం నడిపితే జైలుకే

**ఎస్సై తాజుద్దీన్**



**ములుగు ప్రతినిధి జూన్ 10(పీపుల్స్ న్యూస్):** ఏటూరునాగారం మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు ఇక జైలుకే అని ఏటూరునాగారం ఎస్సై తాజుద్దీన్ తెలిపారు. ఇటీవల డ్రంక్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారి పై కేసులు నమోదు చేశారని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన సోలాపురం శేషుకి రూ.2000, కొంచడాయి మన్మదరావుకి రూ.2000,వేమ సాంబశివ రావుకి రూ. 3000, రేబ్బల సత్యంకి రూ.2000, తోలెం ఆది నారాయణకి రూ. 2000, జరిమాన విధించారని, అలాగే ఈ ఐదుగురుకి 2 నుండి 3 రోజుల జైలు శిక్ష విధించారని ఎస్సై తాజుద్దీన్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లడుతూ వాహనా దారులు వాహన పత్రాలు కలిగి ఉండాలని, ఎవరైన వాహనాలను ట్రాఫిక్ కు అంతరాయం కలిగేలా రోడ్ల పై నిలిపితే వారి పైన శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని, అలాగే కొంత మంది యువకులు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్నట్లు పోలిసుల దృష్టికి వచ్చిందని, అటువంటి వారి పై ఇక పైన శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తాజుద్దీన్ తెలిపారు.

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట - లక్ష్మీదేవిపేట





**ములుగు ప్రతినిధి జూన్ 10( పీపుల్స్ న్యూస్ ):** ములుగు జిల్లా వెంటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామంలో బడిబాటలో బాగంగా ప్రాథమిక పాఠశాల మరియు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వాడవాడలా తిరుగుతూ తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమం గురించి, విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాల గురించి, మరియు పాఠశాల పనితీరు అభివృద్ధి గురించి తెలియజేస్తూ నమోదు శాతం పెంపుదల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. విజయవంతంగా బడిబాట కార్యక్రమం నడుస్తున్నదని చాలా మంది తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలకు పంపించడానికి ఆసక్తి కనబరుస్తున్నారని ఉపాధ్యాయులు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.

# తెలంగాణ సాంస్కృతిక సారధి ప్రచారం

**కళాబృందం వారిచే బడిబాట ప్రచారం లక్ష్మీదేవి పేట**



**ములుగు ప్రతినిధి జూన్ 10 (పీపుల్స్ న్యూస్):** ములుగు జిల్లా వెంటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామంలో బడిబాటలో బాగం గా ప్రాథమిక పాఠశాల మరియు ఉన్నత పాఠశాల ఉపాధ్యా యులు వాడవాడలా తిరుగుతూ తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తీసుకొని నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమం గురించి, విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాల గురించి, మరియు పాఠశాల పనితీరు అభివృద్ధి గురించి తెలియజేస్తూ నమోదు శాతం పెంపుదల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. విజయ వంతంగా బడిబాట కార్యక్రమం నడుస్తున్నదని చాలా మంది తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలకు పంపించడానికి ఆసక్తి కనబరుస్తున్నారని ఉపాధ్యాయులు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.

# రామప్ప దేవాలయం ను సందర్శించిన ట్రైనీ ఐఏఎస్ లు




**ములుగు ప్రతినిధి జూన్ 10(పీపుల్స్ న్యూస్):** మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయం ను మంగళవారం ఎంసీ హెచ్ ఆర్ డి హైదరాబాద్ లో శిక్షణ పోందుతున్న ట్రైనీ ఐఏఎస్ లు తెలంగాణ దర్శన్ లో భాగంగా రామప్ప దేవాలయం ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరిశ్ శర్మ, ఉమాశంకర్ లు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు ఆలయ మండపం లో ఈవో బిళ్ళ శ్రీనివాస్ శేషావస్త్రాలతో సత్కరించారు. ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు, వారి వెంట ఎంసీ హెచ్ ఆర్ డి అధికారులు, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ కుసుమ సూర్య కిరణ్, రెవెన్యూ సీనీయర్ అసిస్టెంట్ రాజు, టూరిజం గైడ్ వెంకటేష్, రెవెన్యూ, దేవాదాయ శాఖ ల సిబ్బంది

# బీసీ రిజర్వేషన్లు పెంచాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

**-వేముల మహేందర్ గౌడ్**



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి జూన్ 10 (పీపుల్స్ న్యూస్):** బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచిన తర్వాతనే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని, రిజర్వేషన్ల పెంపు కోసం సీఎం నేతృత్వంలో అఖిలపక్షం నేతలతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి ఢిల్లీకి వెళ్లాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీ సంఘాలు చేసిన పోరాటాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి త్వరలోనే దేశవ్యాప్తంగా సమగ్ర కులగణనను చేపడతామని ప్రకటించడం అభినందనీయమన్నారు. కానీ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్లో చేర్చి రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత కల్పించాలని, అప్పుడే కేంద్ర ప్రభుత్వాన్ని బీసీలు విశ్వసిస్తారన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకం జాబితాల్లో అనర్హుల పేర్లు ఉంటే తొలగిస్తాం

**-ప్రతీ పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం**
**-కొర్కిశాలలో భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్**
**-మొట్లపల్లి, పిడిసిల్ల, రంగాపురం గ్రామాల్లో పల్లె దవాఖానాలను ప్రారంభించిన ఎమ్మెల్యే**
**-గుండ్లకర్తి గ్రామంలో జీపీ బిల్డింగ్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**
**-పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే**
**-మొగుళ్ళపల్లి మండలంలో వివిధ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన, లబ్ధిదారులకు మంజూరీ పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్**

**మొగుళ్ళ పల్లి ప్రతినిధి జూన్ 10 (పీపుల్స్ న్యూస్):** ఇందిరమ్మ ఇళ్ల పథకం జాబితాల్లో అనర్హుల పేర్లు ఉంటే తొలగిస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్ళపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. మొగుళ్ళపల్లి మండల కేంద్రంతో పాటు ఇప్పలపల్లి, పోతుగల్, కొర్కిశాల, గణేష్ పల్లి, పెద్దకోమటిపల్లి, పర్లపల్లి, మొట్లపల్లి, గుండ్లకర్తి, మెట్టుపల్లి,



నర్సింగాపూర్, వేములపల్లి, బంగ్లాపల్లి, ఎల్లారెడ్డిపల్లి, పిడిసిల్ల, ముల్కలపల్లి, ఇస్సిపేట,పాత ఇస్సిపేట, వాగొడ్డుపల్లి, చింతల పల్లి, రంగాపురం గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరీ పత్రాలను జిల్లా అదనపు కలెక్టర్, జడ్పీ సీఈవో విజయలక్ష్మీ, జిల్లా హౌసింగ్ పీడీ లోకీలాల్, ఎంపీడీఓ, ఎమ్మార్వోలతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. కొర్కిశాలలో భూ భారతి అవగాహన సదస్సులో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. అనంతరం పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. మొట్లపల్లి, పిడిసిల్ల, రంగాపురం గ్రామాల్లో పల్లె దవాఖానాలను ప్రారంభించారు. గుండ్లకర్తి గ్రామంలో జీపీ బిల్డింగ్ కు శంకుస్థాపన చేశారు. మొగుళ్ళపల్లిలో అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన బాగుంటుందన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాజకీయపార్టీలకు అతీతంగా పేద, నిరుపేదలకు మొదటి విడతలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతీ రూపాయి కూడా పేదలకు ఉపయోగపడాలని తాము ప్రయత్నిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పీఏసీఎస్ మొగుళ్ళపల్లి మాజీ చైర్మన్ ఫోలీనేని లింగారావు, పీఏసీస్ మొగుళ్ళపల్లి వైస్ చైర్మన్ కొమురోజు శ్రీనివాస్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకుడు తక్కల్లపల్లి రాజు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మంద సాంబయ్య,కేతిపల్లి తిరుపతిరెడ్డి, రొంటాల సంపత్, చర్లపల్లి శ్రీధర్ గౌడ్, క్యాతరాజు లింగమూర్తి, పొన్నాల విజయేందర్ రెడ్డి, ఎలేటి శివారెడ్డి, పడిదల ప్రకాష్ రావు,మల్సాని రాజేశ్వర్ రావు తదితరులున్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ ములుగు నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శిగా దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చుంచు రమేష్

**ములుగు ప్రతినిధి జూన్ 10(పీపుల్స్ న్యూస్):** లయన్స్ క్లబ్ ఆఫ్ ములుగు 11 వ చాటర్ నైట్ 12వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం లయన్స్ క్లబ్ ఆఫ్ ములుగు అధ్యక్షుడు మెరుగు రమేష్ అధ్యక్షతన ములుగు జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ గవర్నర్ లయన్ కుందూరు వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ రూరల్ ప్రాంతంలో ములుగు లయన్స్ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ అవసరార్థులకు బ్లాంకెట్స్ దుప్పట్లు టార్పాలీన్ కవర్స్ అందజేస్తున్నారు, అంగర్ రిలీఫ్ అవగాహన సదస్సులు స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు బ్యాగ్స్ నోట్ బుక్స్ ఎగ్జామ్, నోట్ బుక్స్ ఎస్ఎస్సి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ ఉచితంగా అందజేస్తున్నారు 320 ఎఫ్ డిస్టిక్ లో ములుగు క్లబ్ సేవా కార్యక్రమాలలో ముందువరుసలో ఉంటుందని అన్నారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ సుధాకర్ రెడ్డి (ఎలెక్ట్ ) నూతన అధ్యక్షులు దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి చుంచు రమేష్,కోశాధికారి ఆడిపు రాజు ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ గండ్రకోట సుధీర్ సెకండ్ వైస్ ప్రెసిడెంట్ బోయినపల్లి శ్రీధర్ రావు ఇతర కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు. ఇండక్షన్ ఆఫీసర్ ఎం పద్మజా దేవి లయన్స్ క్లబ్ ఆఫ్ ములుగు లో కొత్తగా లైనిజంలోకి వచ్చిన సభ్యుడు రుద్రోజు వంశీకృష్ణ కు లయ నిజం గురించి వివరించి వారిని లయన్స్ క్లబ్ లోకి ఆహ్వానించారు. నూతన అధ్యక్షులు దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ములుగు లయన్స్ క్లబ్ ద్వారా ఇకముందు కూడా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ అవసరార్థులను ఆదుకుంటామని మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో 320ఫ్రెండ్స్ డాక్టర్ ఏ రాజేశ్వరిఎలక్ట్ సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ పుట్ట హరి కిషన్ రెడ్డి, జి ఎస్ టీ కోఆర్డినేటర్ రేగురి రమణారెడ్డి, రీసన్ చైర్ పర్సన్ పెద్ది రేవతి, జోన్ చైర్ పర్సన్ ఆకుల వనజ పి ఆర్ సి



పద్మజాదేవి ములుగు లయన్స్ సానికొమ్ము రవీందర్ రెడ్డి కొండి సాంబశివ ముక్కు సుబ్బారెడ్డి, సుంకరి రవీందర్ సముద్రాల రఘు, డాక్టర్ ఏ అప్పయ్య, ఉదయ్ కిరణ్ హరిచంద్ర రెడ్డి,లక్క నవీన్ రెడ్డి వెల్దండ శ్రీధర్ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# తాడ్వాయి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లో జరిగిన అక్రమాలను అవినీతిని నిరూపించడానికి ప్రజల సమక్షంలో బహిరంగ చర్చకు మేము సిద్ధం మీరు సిద్ధమా

**తేదీ సమయం స్థలం మీరే నిర్ణయించండి.. మేము వస్తాము.. మా సవాలను స్వీకరిస్తారా**
**మీ పార్టీకి చెందిన నాయకుడు గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ కు చెందిన ఇసుక లారీని అప్పటి తాసిల్దార్ గిరిబాబు పట్టుకున్నది వాస్తవం కాదా**
**అక్రమ మైన ఇసుక లారీని పట్టుకున్నందుకు గిరిబాబును బదిలీ చేయించింది వాస్తవం కాదా**
**వాస్తవము కానట్లయితే కాంగ్రెస్ నాయకులు మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ప్రమాణం చేయగలరా**
**ఎక్స్ జెడ్పీటిసి రామసహాయం శ్రీనివాస్ రెడ్డి**

**ములుగు ప్రతినిధి జూన్ 10( పీపుల్స్ న్యూస్ ):** ఇటీవల తాడ్వాయి మండలంలో మంజూరు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నటువంటి అంకంపల్లి గ్రామపంచాయతీ గవర్నర్ దత్తత తీసుకున్న కొండపర్తి గ్రామము మినహా తాడ్వాయి మండలంలో ఏ గ్రామ పంచాయతీలో అర్హులు



అయినటువంటి అత్యంత పేదలకు ఇండ్లు ఇవ్వకుండా అనర్హులు అయినటువంటి కాంగ్రెస్ కార్యకర్తలకు ఇచ్చినటువంటి విషయాన్ని అందులో జరిగినటువంటి అక్రమాలను అవినీతిని నిరూపించడానికి టిఆర్ఎస్ పార్టీ గా మేము సిద్ధం?? మీరు సిద్ధమా?? అని ఈ సందర్భంగా మిమ్మల్ని అడుగుతున్నాను మీరు సిద్ధంగా ఉన్నట్టయితే తేదీ సమయం మీరే నిర్ణయించండి మేము రావడానికి సిద్ధం మేడారం గ్రామం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తూ ఇందిరమ్మ ఇండ్ల కోసమే అని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు కానీ వాస్తవంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కాకముందే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అప్పటినుండి ఇసుక అక్రమ తరలింపు వాస్తవం కాదా ఇట్టి విషయంలో అక్రమ తరలింపుకు అడ్డుకున్న ఎమ్మార్వో గిరిబాబును బదిలీ చేసింది వాస్తవం కాదా? ఇది వాస్తవం కాకపోతే మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల మీద ప్రమాణం చేయగలరా లేకపోతే మేము ప్రమాణం చేయడానికి సిద్ధం?ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇందారపు లాలయ్య మాజీ కోఆప్షన్ మెంబర్ దిలావర్ ఖాన్ మాజీ సర్పంచ్ మేడిశెట్టి నరసింహులు మాజీ ఎంపిటిసి దానికి నరసింహారావు మాజీ సర్పంచ్ పుల్లూరు గౌరమ్మ మాజీ అధ్యక్షులు నూశెట్టి రమేష్ నాలి నాగేశ్వరరావు నాలి రమేష్ పాయం సమ్మయ్య బీసీ సెల్ మండల నాయకులు గండుబిక్షపతి మాజీ ప్రధాన కార్యదర్శి వహీద్ రామిల్ల లాలయ్య రజాక్ అరేంకృష్ణ మటన్ శోభన్ లంజపల్లి వెంకటేష్ లంజాపెల్లి రాంబాబు గడ్డం వెంకన్న బందెల తిరుపతి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ట్రెక్కింగ్ చేయడం ఇష్టమా.? ఆసియాలోని 5 హిడెన్ హిల్ స్టేషన్లు ఇవే..

మీకు హిల్ ట్రెక్కింగ్ అంటే ఇష్టమైతే ఈ స్టోరీ మీ కోసమే. ఆసియాలోని భారతీయ ప్రయాణికులకు అనువైన 5 హిడెన్ హిల్ స్టేషన్లను ఉన్నాయి. ఈ చల్లని, నిశ్శబ్ద, సుందరమైన ప్రదేశాలు ఇప్పటికీ సాధారణ పర్యాటక రాడార్‌కు దూరంగా ఉన్నాయి. మరి ఆ 5 రహస్య పర్వత ప్రాంతాలు ఏంటి.? వాటి విశిష్టలు ఏంటి.? ఈరోజు తెలుసుకుందాం రండి.. సాపా, వియత్నాం: సాపా అనేది వరి టెర్రస్‌లు, జలపాతాలు, చల్లని వాతావరణం కలిగిన ఒక చిన్న కొండ ప్రాంత పట్టణం. ఇది స్నేహపూర్వక గిరిజన ప్రజలకు నిలయం. సాధారణ గ్రామీణ జీవితాన్ని ఆస్వాదించడానికి అవకాశం ఇస్తుంది.క్యాయింగ్ టోంగ్, మయన్మార్: క్యాయింగ్ టోంగ్ తూర్పు మయన్మార్‌లో ఉంది. పర్వతాలు, సరస్సులతో ఆకట్టుకుంటుంది ఈ ప్రాంతం. ఇది పురాతన దేవాలయాలు, అందాల ప్రకృతికి ప్రసిద్ధి. ఈ ప్రదేశం ప్రశాంతంగా ఉంటుంది. ప్రయాణికులకు అనువైనది. ఎల్లా, శ్రీలంక: ఎల్లా అనేది పచ్చని కొండలు, టీ తోటలకు ప్రసిద్ధి చెందిన అందమైన హిల్ స్టేషన్. నైన్ ఆర్చ్ బ్రిడ్జి, ఎల్లా రాక్ ప్రసిద్ధ ప్రదేశాలు. ఇది ప్రకృతి నడకలకు, సుందరమైన దృశ్యాల ద్వారా రైలు ప్రయాణాలకు అనువైనది.తవాంగ్, అరుణాచల్ ప్రదేశ్, భారతదేశం: తవాంగ్ భారతదేశంలోని ఈశాన్య భాగంలో ఉన్న ఒక అందమైన పట్టణం. ఇది పాత మఠాలు,మంచుతో కప్పబడిన శిఖరాలు, ప్రశాంత వాతావరణానికి ప్రసిద్ధి చెందింది. ఇది అంత రద్దీగా ఉండదు, ఇది శాంతి, ప్రకృతిని కోరుకునే ప్రజలకు సరైనది.బాగ్యుయో, ఫిలిప్పీన్స్: బాగ్యుయోను ఫిలిప్పీన్స్ వేసవి రాజధాని అని పిలుస్తారు. ఇది పైన్ చెట్లు, రంగురంగుల మార్కెట్లు, చల్లని గాలులతో నిండి ఉంటుంది. ఇది అంత రద్దీగా ఉండదు. స్థానిక సంస్కృతిని



ఆస్వాదించే ప్రజలకు సరైనది.

# ఖాళీ కడుపుతో కొబ్బరి తింటే ఇన్ని లాభాలా..? అద్భుతమైన ప్రయోజనాలు తెలిస్తే..

కొబ్బరి.. దీనిని అనేక విధాలుగా ప్రతి ఇంట్లోనూ ఉపయోగిస్తుంటారు. కొబ్బరి నీళ్లు, కొబ్బరి కాయ, పచ్చికొబ్బరి, వంటకాలకు వాడే ఎండుకొబ్బరిని ఎక్కువగా వినియోగిస్తుంటారు. కానీ, కొబ్బరిలోని పోషకాలు మాత్రం చాలా తక్కువ మందికి మాత్రమే తెలిసి ఉంటుంది. ముఖ్యంగా పచ్చికొబ్బరిని ప్రతి రోజూ ఉదయాన్నే తీసుకుంటే బాడీకి ఎన్నో పోషకాలు అందుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పరగడుపునే పచ్చి కొబ్బరి తినటం వల్ల కలిగే లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. కొబ్బరిలో రాగి, పొటాషియం, ఇనుము, మెగ్నీషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అంతేకాదు.. ఇందులో ప్రోటీన్, ఫైబర్, మినరల్స్, ఐరన్, మాంగనీస్, కాపర్‌లు ఉన్నాయి. ఖాళీ కడుపుతో పచ్చి కొబ్బరి తింటే జీర్ణ సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. మలబద్ధకానికి చక్కటి పరిష్కారం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. పచ్చి కొబ్బరిలో ఉండే ఫైబర్, ఆమ్లాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు రక్తంలో చక్కెర



స్థాయిని నియంత్రిస్తాయి.మారుతున్న వాతావరణానికి అనుగుణంగా శరీరానికి రోగనిరోధక శక్తి చాలా అవసరం. కొబ్బరిలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీవైరల్ లక్షణాలు అంటువ్యాధులతో పోరాడే శక్తిని శరీరానికి ఇస్తుంది. పచ్చి కొబ్బరి శారీరక ఆరోగ్యానికి మాత్రమే కాదు, జుట్టు ఆరోగ్యానికి కూడా దోహదపడుతుంది.పచ్చి కొబ్బరి శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించి గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. పచ్చి కొబ్బరిలో ఉండే కొవ్వులు చర్మానికి పోషణ అందించి, చర్మాన్ని మృదువుగా, హైడ్రేటెడ్ గా ఉంచడానికి సహాయపడతాయి. అలాగే కొబ్బరి నూనెలో ఉండే కొవ్వు ఆమ్లాలు చర్మ సమస్యలకు చెక్ పెడుతాయి.ఉదయాన్నే ఖాళీ కడుపుతో కొబ్బరి తినడం వల్ల గట్ హెల్త్ ఇంప్రూవ్ అవుతుంది. అజీర్ణం, మలబద్ధకం, గ్యాస్, బ్లోటింగ్ వంటి సమస్యలను దూరం చేస్తుంది. ఖాళీ కడుపుతో పచ్చి కొబ్బరి తినడం వల్ల బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. ఇందులో ఉండే ఫైబర్ ఆకలిని తగ్గిస్తుంది. జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది, ఇది బరువు తగ్గడానికి దోహదపడుతుంది. కొబ్బరి లోని ఆరోగ్యకరమైన కొవ్వులు చర్మానికి మంచి మాయిశ్చరైజర్‌గా పనిచేస్తాయి. చర్మాన్ని మృదువుగా, కోమలంగా చేస్తుంది. కొబ్బరిలోని పోషకాలు ముఖ్యంగా ప్రోటీన్, ఐరన్ జుట్టుని పొడుగ్గా పెరిగేలా చేస్తుంది. దీంతో జుట్టు షైనీగా మారుతుంది. దీని వల్ల జుట్టు రాలడాన్ని తగ్గించి, ఒత్తుగా దృఢంగా పెరిగేలా చేస్తుంది.

# రాష్ట్రంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలి

## ప్రభుత్వానికి విద్యార్థుల తల్లిదండ్రుల విజ్ఞప్తి




**ఖైరతాబాద్, జూన్ 10:** దేశ సుభిక్షం కోసం భావిభారత సైనికులను అందించేందుకు రాష్ట్రంలోనూ సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నేషనల్ డిఫెన్స్ అకాడమీ అధ్యక్షులు డాక్టర్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ విద్యార్థులు ప్రస్తుత ఏపీలోని కోరుకొండ, కలికిరి సైనిక్ స్కూళ్లలో విద్యార్థులు ప్రైవేట్‌గా అడ్మిషన్లు పొంది చదువును పూర్తి చేస్తున్నారని తెలిపారు.తెలంగాణ ప్రాంతానికి చెందిన విద్యార్థులను ఇటీవల నాన్‌లోకల్‌గా పేర్కొంటూ సైనిక్ సకూల్ సర్క్యులర్ జారీ చేజయడంతో ఇక్కడి విద్యార్థుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందని డాక్టర్ కృష్ణా రెడ్డి అన్నారు. అందుకే రాష్ట్రంలోనూ సైనిక్ స్కూల్‌ను ఏర్పాటు చేసినట్లయితే వారి కష్టాలు తీరి కలలు సాకరమవుతాయని పేర్కొన్నారు. గతంలోనూ అప్పటి బీఆర్ఎస్ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సైతం సైనిక్ స్కూల్ ప్రస్తావన తీసుకువచ్చారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి సైనిక్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ సైనిక పాఠశాల పేరెంట్స్ అసోసియేసన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాము సాగర్, ఐలయ్య, పోచయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జంతువులపై హింస ఆపండి :

## పెటా ఇండియా ప్రతినిధి డాక్టర్ అంజనా ఆగర్వాల్

PeTA INDIA

**ఖైరతాబాద్, జూన్ 10:** రాష్ట్రంలో జంతువులపై జరుగుతున్న హింసను నిలువరించాలని శాస్త్రవేత్త, పరిశోధన విధాన సలహాదారు (పెటా ఇండియా ప్రతినిధి)డాక్టర్ అంజనా అగర్వాల్ కోరారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. కొత్త బ్రీడ్ తయారు చేసేందుకు నిర్వాహకులు జంతువులపై హింసాపూరితమైన చర్యలకు పాల్పడుతున్నారని.. ఫలితంగా పెద్ద సంఖ్యలో అవి మృత్యువాత పడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని ఓ బయోసైన్స్ ల్యాబ్‌లో నిర్వాహకులు వికృత చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. స్టెరాయిడ్స్ లాంటివి వాడుతూ వాటి ప్రాణాలను హరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త మందులను ఆమాయక జంతువులపై విచ్చలవిడిగా ప్రయోగిస్తున్నారని, అడవుల నుంచి అక్రమంగా కోతులను తీసుకువచ్చి వాటిపై ప్రయోగాలు జరుపుతున్నారని మండిపడ్డారు. దీనిపై ఇప్పటికే కమిటీ ఫర్ కంట్రోల్ అండ్ సస్ప్రిషియస్ ఫర్ ఎక్స్పరిమెంటేషన్ ఆన్ ఎనిమల్స్ (సీసీఎస్ఈఏ), సెంట్రల్ డ్రగ్స్ స్టాండార్డ్ కంట్రోల్ ఆర్గనేజేషన్ (సీడీఎఎస్ సీ వో), నేషనల్ గుడ్ ల్యాబరేటరీ ప్రాక్టీస్ కంప్లియన్స్ మానిటరింగ్ అధారిటీ (ఎన్ జీసీఎంఏ) లకు ఫిర్యాదు చేశామని తెలిపారు. తక్షణమే సదరు బయోసైన్స్ ల్యాబ్ లైసెన్సును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# బండరాయితో ముఖంపై కొట్టి


## నిజామాబాద్‌లో వ్యక్తి దారుణ హత్య




**వినాయక నగర్, జూన్ 10:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో దారుణ హత్య జరిగింది. ముఖం గుర్తుపట్టరాకుండా బండరాయితో కొట్టి దుండగులు చంపేశారు. పాంగ్ర బోర్గం బ్రిడ్జి పక్కన ఖాళీ స్థలంలో రక్తపు మడుగులో మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. సమాచారం అందుకున్న నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, నగర సీఐ శ్రీనివాస్‌రాజ్ ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. సోమవారం రాత్రి సమయంలో హత్య జరిగినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. మృతునికి సంబంధించిన ఎలాంటి ఆనవాళ్లు లభించలేదు. దీంతో మృతుని వివరాల కోసం పోలీసు బృందాలు దర్యాప్తు చేస్తున్నాయి. మృతదేహం కుడి చేతిపై సింహం గుర్తులో పట్టబొట్టు ఉండటంతో దాని ద్వారా వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఘటనాస్థలిక కొద్దిదూరంలోనే కల్లుబట్టి ఉండటంతో సోమవారం రాత్రి అక్కడకు వచ్చిన వ్యక్తుల మధ్య ఏదైనా ఘర్షణ జరిగి అది కాస్త మర్డర్‌కు దారితీసి ఉంటుందని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై ఎస్సై శ్రీకాంత్ నమోదు చేసుకుని మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. హంతకులను గుర్తించేందుకు పరిసరాల్లోని సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.

# రబ్బర్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం

## ఎగసిపడుతున్న మంటలు



**ఢిల్లీ** వరుస అగ్నిప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇవాళ ఉదయం ద్వారకా ప్రాంతంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనలో తండ్రి, ఇద్దరు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. తాజాగా ఢిల్లీలోని మరో ప్రాంతంలోనూ ప్రమాదం చోటు చేసుకుంది. మంగోల్‌పురి ఇండస్ట్రియల్ ప్రాంతం లోని రబ్బర్ ఫ్యాక్టరీలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకొని 12 ఫైర్‌ఇంజన్లతో మంటలను అదుపు చేశారు. ఇవాళ ఉదయం 9:58 గంటల ప్రాంతంలో ద్వారకా సెక్టార్-13 లోని శపథ సొసైటీలో అగ్నిప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. అపార్ట్‌మెంట్‌లోని ఎనిమిది, తొమ్మిది అంతస్తుల్లో మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు పెద్ద ఎత్తున ఎగసిపడ్డాయి. దీంతో అప్రమత్తమైన నివాసితులు ప్రమాదం నుంచి తప్పించుకునే క్రమంలో భవనంపై నుంచి కిందకు దూకేశారు. అలా ప్రాణాలను కాపాడుకునే క్రమంలో తండ్రి, ఇద్దరు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. ముందుగా పదేళ్ల ఇద్దరు చిన్నారులు ప్రమాదం నుంచి బయటపడేందుకు బాల్కనీ నుంచి కిందుకు దూకేశారు. పిల్లల తండ్రి 35 ఏళ్ల యష్ యాదవ్ కూడా కిందకు దూకాడు. దీంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. అధికారులు వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించగా.. అప్పటికే వారు ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధరించారు.

# కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం..

## మాట ఇచ్చి నిలబెట్టుకున్న రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి

### మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్










**పటాన్ చెరువు : జూన్ 10, (పీపుల్స్ న్యూస్ )**
కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. తెలంగాణ మంత్రి వర్గ కూర్పులో బహుజనులకు ప్రాధాన్యత ఇవ్వడాన్ని స్వాగతిస్తూ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ మహేష్ గౌడ్ ల చిత్రపటాలకు చిట్కుల్ లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్,కరీంనగర్,రాజన్న సిరిసిల్ల,రంగారెడ్డి,మెదక్,జయశంకర్ భూపాలపల్లి జిల్లాల ఎన్ఎంఆర్ యువసేన సోషల్ మీడియా ప్రతినిధులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఎన్నికల ముందు అన్ని వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ బహుజన రాజ్యాధికారం సాధిస్తామని ప్రకటించిన రాహుల్ గాంధీ అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ మంత్రి వర్గంలో సామాజిక సమీకరణల ఆధారంగా బీసీ ముదిరాజ్ నుంచి వాకాటి శ్రీహరి,ఎస్సీ సామాజిక వర్గం నుంచి వివేక్ వెంకటస్వామి,అడ్లూరి లక్ష్మణ్ లకు మంత్రి పదవులు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే బడుగు బలహీన వర్గాల నాయకులకు ముఖ్యంగా ముదిరాజ్ బిడ్డకు మంత్రి వర్గంలో పెద్ద పీట వేశారని కొనియాడారు. బీసీ కుల గణన చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచిన రేవంత్ సర్కార్ జనాభా దామాషా ను ఆచరణలో పెట్టి మంత్రి వర్గంలో అన్ని కులాలను భాగస్వామ్యులను చేశారని వివరించారు. బహుజనులకు పెద్ద పీట వేసిన కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలంతా రుణపడి ఉంటామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ అన్ని కులాలకు అవకాశాలు కల్పించాలని కోరారు

# మేము సైతం "నీలం" కోసం..

- ఆరు జిల్లాల నుంచి భారీగా తరలిన అభిమానులు..
- సోషల్ మీడియా వారియర్స్ కు తన సంపూర్ణ సహకారం ఉంటుంది
- మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్.

**పటాన్ చెరువు : జూన్ 10, (పీపుల్స్ న్యూస్ )** బహుజనుల కోసం మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ చేస్తున్న సేవలు వెలకట్టలేనివని అలాంటి నాయకుడి బాటలోనే మేము సైతం పయనిస్తు ఆయన చేస్తున్న సేవ కార్యక్రమాలను,కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రతి గ్రామానికి చేరవేస్తామని ఎన్.ఎం.ఆర్ యువసేన సోషల్ మీడియా ప్రతినిధులు స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆరు జిల్లాలు మహబూబ్ నగర్,కరీంనగర్,రాజన్న సిరిసిల్ల,రంగారెడ్డి ,మెదక్,జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు చెందిన నీలం మధు





సోషల్ మీడియా ప్రతినిధులు, అభిమానులు చిట్కుల్ లోని ఆయన క్యాంపు కార్యాలయానికి తరలివచ్చి నీలంతో ఆత్మీయంగా సమావేశం అయ్యారు. బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా న్యాయం చేయాలని గొంతెత్తి ముందు నిలిచిన నీలం మధు సేవలను విస్తృతంగా ప్రచారం చేస్తామన్నారు. నీలం కు, కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా సోషల్ మీడియా లో ప్రచారం చేయడంతో పాటు ఆయన బహుజనుల అభ్యున్నతి కోసం చేస్తున్న సేవలను ప్రజా క్షేత్రంలో తీసుకుని వెళ్లేలా కృషి చేస్తామని తెలిపారు. అందుకోసం ప్రతి జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ కమిటీలను వేస్తూ ఎన్ ఎం ఆర్ యువసేన ను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నీలం మాట్లాడుతూ ఎన్ ఎం ఆర్ యువసేన తరపున ప్రజలకు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూనే బహుజనుల ఐక్యత కు కృషి చేయాలని పిలుపునిచ్చారు, ఆ తర్వాత ఆరు జిల్లాలకు సంబంధి ంచిన సోషల్ మీడియా ప్రతినిధులను నీలం అభినందించి వారికి సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల - బోయిని దేవరాజ్, కరీంనగర్- మహేందర్, రంగారెడ్ డి-శ్రీధర్ వర్మ, భూపాలపల్లి-జోడు ప్రదీప్,మెదక్ - శేఖర్,మహబూబునగర్ - మేకల శివ,చోక్కల రాములు,గొడుగు శ్రీనివాస్, మహేష్, శేఖర్, రంజిత్, శివ,భిక్షపతి,ఆరు జిల్లాలకు చెందిన ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు , సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## ఆస్ట్రియా స్కూల్‌లో కాల్పులు.. 8 మంది మృతి

**వియన్నా:** ఆస్ట్రియాలోని గ్రాజ్ సిటీలో ఉన్న లెండ్ ప్రాంతంలోని స్కూల్‌లో షూటింగ్ ఘటన చోటుచేసు కున్నది. ఆ కాల్పుల్లో ఎనిమిది మంది మృతిచెందారు. షూటింగ్ ఘటనకు ధీటుగా పోలీసులు స్పందిస్తున్నారు. ఆ ప్రాంతాన్ని సీజ్ చేశారు. బాధితుల పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. కాల్పుల్లో అనేక మంది గాయపడ్డారు. దీంట్లో విద్యార్థులు, టీచర్లు ఉన్నట్లు కూడా తెలిసింది. ఓ వీధిలో పోలీసులు సెర్చ్ ఆపరేషన్ మొదలు పెట్టారు. ఆ ప్రాంతంలో సెకండరీ స్కూల్ ఉన్నట్లు తెలుస్తోంది. అధికారులు దీనిపై పూర్తి వివరణ ఇవ్వలేదు.



## బాలికల నమోదు లక్ష్యంగా
## గ్రామాల్లో కొనసాగుతున్న బడిబాట

**బొంరాస్ పేట/కొడంగల్, జూన్ 10:** ప్రభుత్వ పాఠశాలలో బాలికల నమోదు లక్ష్యంగా గ్రామ గ్రామాన పర్యటిస్తుస్తూ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వికారాబాద్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల చిత్రలేఖన ఉపాధ్యాయులు తిరుమలేశ్ తెలిపారు. మంగళవారం పట్టణ పరిధిలో బడిబాట కార్యక్రమంలో భాగంగా వినూత్నంగా పప్పెట్ షో ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం సాయంత్రం రాగిజావ అందిస్తున్నామని తెలిపారు. భోజన సదుపాయంతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు, నోట్ బుక్స్ అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా అన్నింటా శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉండటంవల్ల నాణ్యమైన విద్యాబోధన అందుకోవచ్చని తెలిపారు. విశాలమైన తరగతి గదులు, క్రీడా మైదానాలతోపాటు క్రీడా వస్తువులు, ఆహ్లాదకరమైన పాఠశాల వాతావరణం ఉంటుందని అన్నారు. కాబట్టి విద్యార్థినుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే చిన్నారులకు భవిష్యత్తును అందించాలని కోరారు.




## ప్రజాసంఘాల నాయకుల అరెస్టుపై
## దుద్యాలలో సీఐటీయూ నిరసన



**బొంరాస్ పేట, జూన్ 10 :** దళిత నాయకుల అరెస్టుపై వికారాబాద్ జిల్లా దుద్యాల మండల కేంద్రంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బస్సు చంద్రయ్య నిరసన తెలిపారు. తాండూర్ మండలం బెల్కటూర్ గ్రామంలో దళిత యువకుడి పెండ్లి ఊరేగింపు అడ్డుకుని కులం పేరుతో దూషించారని, వారిని అరెస్టు చేయాలని తాండూరు డీఎస్పీ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న దళిత సంఘాల నాయకులను అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి తాండూరు డీఎస్పీ అగ్రకుల పెత్తందారుల కొమ్ముకాస్తున్నారని బస్సు చంద్రయ్య విమర్శించారు. డీఎస్పీపై చర్యలు తీసుకోవాలని.. వెంటనే ఆయన్ను సస్పెండ్ చేసి, దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ సొంత గ్రామంలో దళితులకు ఆలయ ప్రవేశం లేకపోవడం, దళితులు పెళ్లి చేసుకొని బారాత్ నిర్వహిస్తున్న సమయంలో అగ్ర కులస్తులు అడ్డుకోవడం చాలా దుర్మార్గమని మండిపడ్డారు. నిందితులను అరెస్టు చేసేవిధంగా జిల్లా ఎస్పీకి ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్‌ను డిమాండ్ చేశారు.

## రకరకాల డ్రోన్లు, మిస్సైళ్లతో రష్యా దాడి

**కీవ్:** ఉక్రెయిన్‌పై మంగళవారం రష్యా దాడ చేసింది. రకరకాల డ్రోన్లు, మిస్సైళ్లతో అటాక్ చేసింది. కీవ్‌లోని రెసిడెన్షియల్ ప్రాంతాలతో పాటు ఒడిసా నగరంలోని మెటర్నిటీ ఆస్పత్రిని టార్గెట్ చేశారు. రష్యా తన అటాక్ సమయంలో 315 షాహిద్ టైప్ యూఏవీలను, డెకాయ్ డ్రోన్లు, రెండు కేఎన్-23 బాలిస్టిక్ మిస్సైళ్లు, అయిదు ఇస్కాండర్ కే క్రూయిజ్ మిస్సైళ్లను వాడింది. ఉక్రెయిన్ రాజధాని కీవ్‌నే ప్రధానంగా టార్గెట్ చేశారు. అటాక్ తర్వాత అనేక జిల్లాల్లో ఎమర్జెన్సీ సర్వీసులు నిర్వహిస్తున్నామని కీవ్ మేయర్ విటాలీ క్లిచ్‌కో తెలిపారు.మంగళవారం ఉదయం కీవ్ అధికారులు స్థానిక ప్రజలకు వార్నింగ్ ఇచ్చారు. ఒడిసా పట్టణంపై కూడా మంగళవారం భీకర దాడులు జరిగాయి. రష్యాకు చెందిన వైమానిక టార్గెట్లను నిర్వీర్యం చేశామని, 322 టార్గెట్లలో 284 కూల్చినట్లు ఉక్రెయిన్ వైమానిక దళం పేర్కొన్నది. కీవ్, ఒడిసా, డినిప్రో, చెర్నిహైవ్ ప్రాంతాలపై అతిపెద్ద దాడి జరిగినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు.



## జీవామృతం వాడితే తక్కువ ఖర్చుతో అధిక
## పంటల దిగుబడి : వ్యవసాయ శాస్త్రవేత్తలు

**రామాయంపేట, జూన్ 10 :** రైతులు వ్యవసాయంలో ఆధునిక పరిజానాన్ని అలవర్చుకోవాలని వ్యవసాయశాఖ శాస్త్రవేత్తలు డా. ప్రతాప్‌రెడ్డి, డా.భాస్కర్, డా.గౌతమిలు పేర్కొన్నారు. మంగళవారం రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామానికి విచ్చేసిన కృషి విజాన కేంద్రం తునికి శాస్త్రవేత్తలు రైతులకు వ్యవసాయ పంటల దిగుబడిపై అవగాహన చేపట్టారు.రైతులు ముందుగా తన వ్యవసాయ పొలాన్ని దుక్కి దున్ని సారవంతం చేసి జీవన ఎరువులైన పచ్చిరొట్ట, జీలుగ, జనుము విత్తనాలను విత్తుకోవాలన్నారు శాస్త్రవేత్తలు.వ్యవసాయశాఖ అనంతరం ు పంటలపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. ప్రతి రైతు పంటలో విత్తనాలు విత్తుకునే ముందు దుక్కిని కలియ దున్నితే దిగుబడి బాగుంటుందన్నారు. పంటలకు సేంద్రీయ ఎరువులైన జీవామృతం వాడితే తక్కువ ఖర్చుతో పంటల దిగుబడి అధిక సంఖ్యలో వస్తుందన్నారు.రైతులు విత్తనాలు కొనే ముందు జాగ్రత్తలు వహించాలన్నారు. అనంతరం శాస్త్రవేత్తలు కేంద్రప్రభుత్వం రైతుల కోసం నూతన పద్ధతులను ప్రవేశ పెట్టిందని వాటిని రైతులకు వివరించారు. వ్యవసాయశాఖ డివిజన్ ఇంచార్జి సహాయ సంచాలకులు రాజ్‌నారాయణ, అంతర్జాతీయ సంస్థ ప్రతినిధులు మధు మంజరి, ఏఈవోలు ప్రవీణ్, సాయికృష్ణ కోనాపూర్ రైతులు కరికె విద్యాసాగర్, మామిడి సిద్దిరాములు పాల్గొన్నారు.

# హోంమంత్రి పదవికి రాజీనామా చేయాలి
# వంగలపూడి అనితపై రోజా ఫైర్

**అమరావతి :** ఏపీలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, దాడులపై మాజీ మంత్రి ఆర్కే రోజా తీవ్రంగా స్పందించారు. కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఆడబిడ్డలపై ఇన్ని అరాచకాలు జరుగుతుంటే హోంమంత్రి వంగలపూడి అనితకు చీమకుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. మహిళా హోం మంత్రి ఉన్న రాష్ట్రంలో ఆడబిడ్డలపై దారుణాలు జరగడం సిగ్గుచేటు అని అన్నారు. మహిళలను కాపాడలేని పరిస్థితిలో ఉన్న అనిత.. హోంమంత్రి పదవి ఎందుకు చేపట్టారని ప్రశ్నించారు. మహిళలపై జరుగుతున్న దాడులను పట్టించుకోకుండా.. జగన్, భారతిలను విమర్శించేందుకే ఆ పదవిని తీసుకున్నారా అంటూ నిలదీశారు. నా చేతిలో గన్ ఉందా, నాకు పవర్ ఉందా అంటూ చేతగాని మాటలు మాట్లాడుతూ ఉంటే రాజీనామా చేయాలని అనితను డిమాండ్ చేశారు.నగరి నియోజకవర్గంలో మైనర్ బాలికపై అత్యాచారం జరిగినా.. అనంతపురం జిల్లాలో ఇంటర్ విద్యార్థిని కనిపించకపోయినా పట్టించుకోలేదని రోజా విమర్శించారు.



పరిటాల సునీత నియోజకవర్గంలో 14 మంది టీడీపీ నేతలు అత్యాచారానికి పాల్పడ్డారని.. ఈ అమానవీయ ఘటనకు కూటమి ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. రాష్ట్రంలో ఇన్ని అఘాయిత్యాలు జరుగుతున్న ప్రభుత్వం చొరవ చూపడం లేదని.. బాధితులకు న్యాయం జరగడం లేదని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అత్యాచారాలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్ స్పందించకపోవడాన్ని రోజా తప్పుబట్టారు. మహిళలపై హింస పెరిగినా పవన్ కల్యాణ్ స్పందిచడం లేదని.. చంద్రబాబు, లోకేశ్, పవన్ ముగ్గురూ మహిళలపై స్పందించకుండానే నిద్రపోతున్నారని విమర్శించారు.సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడం దారుణమని రోజా అన్నారు. జగన్, భారతి క్షమాపణలు చెప్పాలని కూటమి నేతలు డిమాండ్ చేయడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. క్షమాపణ అంటూ చెప్పాల్సి వస్తే ఆడబిడ్డ పుట్టుక గురించి తప్పుగా మాట్లాడిన చంద్రబాబు క్షమాపణ చెప్పాలని అన్నారు. ఆడపిల్ల కనిపిస్తే ముద్దు పెట్టాలి.. లేదంటే కడుపు చేయాలని మాట్లాడిన బాలకృష్ణపై కేసులు పెట్టాలని తెలిపారు. జగన్ లండన్‌కు వెళ్తే తప్పుడు వ్యాఖ్యలు చేసిన నారా లోకేశ్‌పై కేసు పెట్టాలన్నారు. జగన్‌ను రేణుకా చౌదరి దారుణంగా దూషించారని.. వారిపై ఎందుకు కేసు పెట్టలేదని ప్రశ్నించారు. తనను బండారు సత్యనారాయణ బూతులు తిట్టారని.. ఆయనపై ఎందుకు కేసులు పెట్టలేదని నిలదీశారు.

# ఢిల్లీలో ఘోర అగ్ని ప్రమాదం
## బాల్కనీ నుంచి దూకి తండ్రి, ఇద్దరు పిల్లలు మృతి

**ఢిల్లీ** ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. ద్వారకా ప్రాంతంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో మంగళవారం ఉదయం పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు.ద్వారకా సెక్టార్-13 లోని శపథ సొసైటీలో మంగళవారం ఉదయం 9:58 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. అపార్ట్‌మెంట్‌లోని ఎనిమిది, తొమ్మిది అంతస్తుల్లో మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు పెద్ద ఎత్తున ఎగసిపడ్డాయి. దీంతో అప్రమత్తమైన నివాసితులు ప్రమాదం నుంచి తప్పించుకునే క్రమంలో భవనంపై నుంచి కిందకు దూకేశారు. అలా ప్రాణాలను కాపాడుకునే క్రమంలో తండ్రి, ఇద్దరు పిల్లలు ప్రాణాలు



కోల్పోయారు.ముందుగా పదేళ్ల ఇద్దరు చిన్నారులు ప్రమాదం నుంచి బయటపడేందుకు బాల్కనీ నుంచి కిందకు దూకేశారు. పిల్లల తండ్రి 35 ఏళ్ల యష్ యాదవ్ కూడా కిందకు దూకాడు. దీంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. అధికారులు వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించగా.. అప్పటికే వారు ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధరించారు.పలువురు నివాసితులు ఈ మంటల్లో చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు వెంటనే ఘటనా స్థలికి చేరుకొని ఎనిమిది ఫైరింజన్ల సాయంతో మంటలను ఆర్పివేస్తున్నారు. భవనంలో చిక్కుకుపోయిన వారిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

# కొమ్మినేని శ్రీనివాసరావుకు 14 రోజుల రిమాండ్




**హైదరాబాద్, జూన్ 10, :** సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుకు గుంటూరు జిల్లాలోని మంగళగిరి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. అనంతరం ఆయన్ను గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. ఏపీ రాజధాని అమరావతిని కించపరిచారని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కంభంపాటి శిరీష ఫిర్యాదు మేరకు తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదైంది.ఇదిలా ఉంటే అమరావతి మహిళలను ఉద్దేశించి జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను జాతీయ మహిళా కమిషన్ సుమోటోగా తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర డీజీపీకి ఎన్‌సీడబ్ల్యూ చైర్‌పర్సన్ విజయ రహత్కర్ లేఖ రాశారు. ఈ వ్యవహారంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారో మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.అసలేం జరిగిందంటే. .ఓ టీవీ ఛానల్‌లో నిర్వహించిన చర్చ సందర్భంగా అమరావతి రాజధానిపై జర్నలిస్టు కృష్ణంరాజు అసభ్య వ్యాఖ్యలు చేశారు. అమరావతి వేశ్యల రాజధాని అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలతో ఏపీవ్యాప్తంగా నిరసనలు చెలరేగాయి. ఈ క్రమంలో రాజధాని రైతులు, మహిళలు,కించపరిచారని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ ఏపీ రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డైరెక్టర్ కంభంపాటి కంభంపాటి శిరీష ఫిర్యాదు మేరకు ఏపీ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. కొమ్మినేనితో పాటు, జర్నలిస్టు కృష్ణంరాజు, సాక్షి టీవీ యాజమాన్యంపైనా కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే సోమవారం ఉదయం హైదరాబాద్ జర్నలిస్ట్ కాలనీలోని కొమ్మినేని నివాసానికి వెళ్లి ఆయన్ను ఏపీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# బస్సులు పెంచమంటే.. పాస్ ధరలు పెంచేశారు!

### -24 శాతం నుంచి 50 శాతానికి పెంపు

**హైదరాబాద్, :** తాంబూలం ఇచ్చేశాం తన్నుకు చావండి అన్న చందంగా ఆర్టీసీ అధికారుల తీరు ఉంది. వాస్తవ పరిస్థితులు, క్షేత్రస్థాయిలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న కష్టాలను అర్థం చేసుకోకుండా బస్సు పాస్ ధరలను ఇష్టానుసారంగా పెంచేశారు. ఏకంగా 24 శాతం నుంచి 50 శాతం వరకు బస్ పాస్‌ల ధరలు పెంచుతూ సామాన్య ప్రయాణికులపై కాంగ్రెస్ ప్రభుత్వం భారం వేసింది. రద్దీ అధికంగా ఉంటుందని ప్రయాణికులకు ఇబ్బందులు ఉండకూడదనే ఉద్దేశంతో బస్సు పాస్ ధరలు పెంచుతున్నట్టు ఆర్టీసీ ప్రకటించింది.రద్దీ అధికంగా ఉంటే బస్సుల సంఖ్య పెంచాల్సింది పోయి బస్సు పాస్ ధరలు పెంచి మరో బస్సులో కూడా ప్రయాణించొచ్చని ఆర్టీసీ చిలకపలుకులు పలికడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బస్సుపాస్‌లను నమ్ముకొని విద్యాసంస్థలు, కార్యాలయాలకు



చేరుకుంటున్న వారిని నట్టేట ముంచేలా వివిధ రకాల బస్‌పాస్‌లపై 24 నుంచి 50 శాతం వరకు ధరలు పెంచింది. గ్రేటర్‌లో సుమారు 3.12లక్షల బస్‌పాస్‌లు ఉన్నాయి. విద్యార్థులు, ఉద్యోగులు, టూరిస్టులు, రోజువారి ప్రయాణికులు ఆర్టీసీ బస్ పాస్‌లను తీసుకుంటారు. నెలవారీ, త్రైమాసిక ఇలా పాస్‌లను పొందుతారు. అయితే బస్ పాస్ ధరలను పెంచడంపై ప్రయాణికులు, విద్యార్థి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇదేం తరీఖా..?బస్సులు విద్యార్థుల ప్రయాణం కారణంగా రద్దీని తలపిస్తున్నాయంట. అందుకోసం వారికి బస్సు పాస్ ధరలు ఆర్టీసీ పెంచింది. అయితే పెంచిన ధరతో ఆర్డినరీ బస్సుతో పాటు మెట్రో ఎక్స్‌ప్రెస్‌లో కూడా ఎక్కొచ్చని ఉచిత సలహా ఇచ్చింది. కానీ మహాలక్ష్మి ఉచిత పథకం మెట్రో ఎక్స్‌ప్రెస్‌లో కూడా వర్తిస్తుందని.. ఆ బస్సులన్నీ రద్దీని తలపిస్తున్న విషయం ఆర్టీసీ ఉన్నతాధికారులకు తెలియకపోవడం బాధకరం. మహాలక్ష్మి ఉచిత పథకం నష్టాన్ని విద్యార్థులపై ప్రభుత్వం మోపిందని విద్యార్థి సంఘాల నాయకులు మండిపడుతున్నారు. మరో రెండు రోజుల్లో పాఠశాలలు, 20 రోజుల్లో కాలేజీలు ప్రారంభం కానున్నాయి.


# ముడా కేసులో రూ.100కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ

**మైసూరు** అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ స్థలాల కేటాయింపులో జరిగిన భారీ కుంభకోణానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రూ.100 కోట్ల మార్కెట్ విలువైన 92 ఆస్తులను తాత్కాలికంగా జప్తు చేసింది. ఇప్పటి వరకు రూ.400కోట్ల విలువైన ఆస్తులు ఈ కేసులో జప్తు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న ఆస్తులు సహకార సంఘాల పేరుతో నమోదయ్యాయని.. ముడా అధికారులతో సహా పలువురు బడా వ్యక్తులకు బినామీలుగా ఉన్న వ్యక్తులపై ఈ ఆస్తులు ఉన్నాయని ఏజెన్సీ ఆరోపించింది. ఇప్పటివరకు తాత్కాలికంగా స్వాధీనం చేసుకున్న ఆస్తుల విలువ మార్కెట్ ప్రకారంగా రూ.400కోట్లుగా ఉంటుందని పేర్కొంది.ప్రస్తుత కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఇతరులపై 1860 నాటి భారత శిక్షాస్మృతి, 1988 నాటి అవినీతి నిరోధక చట్టంలోని వివిధ సెక్షన్ల కింద మైసూర్‌లోని లోకాయుక్త పోలీసులు దాఖలు చేసిన ఎఫ్‌ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు చేస్తున్నది. ముడా స్థలాల కేటాయింపులో భారీ కుంభకోణం జరిగినట్లు ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. జీటీ దినేష్ కుమార్ సహా మాజీ ముడా కమిషనర్ల పాత్ర అనర్హమైన సంస్థలు, వ్యక్తులకు పరిహారంగా స్థలాలు కేటాయించడంలో కీలక పాత్ర పోషించినట్లుగా ఈడీ వర్గాలు తెలిపాయి. అక్రమ లావాదేవీలకు సంబంధించిన ఆధారాలను సైతం కేంద్ర దర్యాప్తు సంస్థ సేకరించినట్లుగా సమాచారం.కేసు విషయానికి మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి చెందిన 3.2 ఎకరాల భూమి విషయంలో




కుంభకోణానికి సంబంధించింది. అయితే, వాస్తవానికి సతీమణి పార్వతికి 2010లో ఆమె సోదరుడు మల్లికార్జున స్వామి కేసరే గ్రామంలోని 3.2 ఎకరాల భూమిని గిఫ్ట్‌గా ఇచ్చారు. ఈ భూమిని ముడా సేకరించింది. ఆ భూమికి పరిహారం ఇవ్వాలని పార్వతి డిమాండ్ చేయడంతో ముడా ఆమెకు దక్షిణ మైసూర్‌లోని విజయానగర్‌లో 14 ప్లాట్లను కేటాయించింది. ఈ ప్లాట్ల ధర.. ప్రస్తుత కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఇతరులపై 1860 నాటి భారత శిక్షాస్మృతి, 1988 నాటి అవినీతి నిరోధక చట్టంలోని వివిధ సెక్షన్ల కింద మైసూర్‌లోని లోకాయుక్త పోలీసులు దాఖలు చేసిన ఎఫ్‌ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు చేస్తున్నది. ముడా స్థలాల కేటాయింపులో భారీ కుంభకోణం జరిగినట్లు ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. జీటీ దినేష్ కుమార్ సహా మాజీ ముడా కమిషనర్ల పాత్ర అనర్హమైన సంస్థలు, వ్యక్తులకు పరిహారంగా స్థలాలు కేటాయించడంలో కీలక పాత్ర పోషించినట్లుగా ఈడీ వర్గాలు తెలిపాయి. ఆమె ఇచ్చిన భూమి ధర కంటే ఎంతో విలువైందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్లు కేటాయించారని మండిపడుతున్నాయి. ఈ భూ కుంభకోణం విలువ రూ.3వేలకోట్ల నుంచి రూ.4వేల కోట్ల వరకు ఉంటుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.

## వర్షాకాలంలో ఇసుక సేకరణ నిషేధం: అల్లూరి కలెక్టర్



**అడ్డతీగల పతినిధి :11.**గోదావరి ఇసుక రీచ్ ల వర్షాకాలంలో ఇసుక సేకరణ నిషేధిస్తున్నామని కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. పాడేరు కలెక్టరేట్ లో జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. జూన్ 1 నుంచి అక్టోబర్ 15 వ తేదీ వరకు రుతుపవన కాలంలో గోదావరి పరివాహక ప్రాంతంలో రీచ్ ల నుంచి ఇసుకను సేకరించడాని నిలిపి వేస్తున్నామన్నారు. స్థానిక అవసరాలకు స్థానికంగా ఉన్న జలపాతాలు వాగుల నుంచి ఇసుక సేకరించవచ్చునన్నారు

## అల్లూరి జిల్లా: అడ్డతీగల మండలంలో జరుగుతున్న ఉపాధి కూలీల ఫారం పండు పనులు



**అడ్డతీగల ప్రతినిధి :11:**అడ్డతీగల మండలం నాయుడు పాకుల గ్రామంలో సప్ప నాగేశ్వరరావు, నామాల సత్య నారాయణ అనే రైతుల పంట భూములో పారం పండు పనిని ఉపాధి హామీ కూలీలు ఈ వారం చేపట్టడం జరిగినది

## అల్లూరి జిల్లా: అడ్డతీగల మండలంలో జరుగుతున్న గుబ్బలమ్మ తల్లి జాతర



**అడ్డతీగల 11** అడ్డతీగల మండలం మట్లపాడు గ్రామంలో ఇలవేల్పు అయినటువంటి గుబ్బలమ్మ తల్లి జాతర సోమవారం నుండి బుధవారం వరకు ఈ మూడు రోజులు జరుగునున్నది. ఈ జాతర లో గ్రామస్తులు మొత్తం పాల్గొనడం జరిగినది, భక్తుల అమ్మవారికి నీటిలో పసుపు కుంకుమలు కలిపి అభిషేకం చేస్తారు. దుష్టశక్తులు గ్రామంలోకి ప్రవేశించకుండా కాపాడాలని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, గ్రామస్తులు అమ్మ వారిని వేడుకుంటూ కొన్ని దశాబ్దాలు గా ఈ పండుగ సాంప్రదాయ బద్ధకంగా, ప్రతి ఏటా చేస్తున్నామని గ్రామస్తులు తెలిపారు

## 28 ఆశ్రమ పాఠశాలకు స్టేషనరీ



**గంగవరం 1:**తమ పరిధిలో అడ్డతీగల. రాజవొమ్మంగి. వై రామవరం. గంగవరం మండలాల్లో ఆశ్రమ పాఠశాలలకు స్టేషనరీ వచ్చినట్లు అడ్డతీగల ఏటీడీ కృష్ణ మోహన్ మంగళవారం తెలిపారు. వీటిని అడ్డతీగల లో డిస్ట్రిబ్యూషన్ పాయింట్ లో ఉంచామన్నారు నాలుగు మండలాల్లోనీ 28 పాఠశాలలకు వీటిని అందజేస్తామన్నారు వీటిలోని విద్యార్థులకు పంపిణీ చేయాల్సిన నోట్ బుక్స్. పెన్సిల్. ఫ్యాట్స్. వెన్నలు. స్కేలు మొదలగు 28 రకాల సామాగ్రి ఉన్నాయన్నారు

## ఆదోని లో స్వర్ణాంధ్ర విజన్ ఏ2047 ప్రణాళిక యూనిట్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే పార్థసారథి



**ఆదోని :** ఆదోని పట్టణంలో ఆదోని నియోజకవర్గం దార్శనిక కార్యచరణ ప్రణాళిక యూనిట్ (విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్) కార్యాల యాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఆదోని శాసన సభ్యులు డాక్టర్. పార్థ సారథి ఈ కార్యక్రమంలో నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్/ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ రజక కార్పొరేషన్ చైర్ పర్సన్ సావిత్రి, మున్సిపల్ కమిషనర్ కృష్ణ, ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## అల్లూరి జిల్లా: వై రామవరం మండలంలో 16 నుంచి గ్రామ సభలు



**అడ్డతీగల 11:**వై రామవరం మండలంలో ఈ నెల 16 నుంచి పెనసాం గ్రామసభలు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో బాపన దొర తెలిపారు. రేషన్, ఆధార్, ఆయుష్మాన్ భవ కార్డులకై ఈ సభలో అప్లై చేసుకోవాలని సూచించారు. 16న బడ్డ గండి,పనసల పాలెం, 17న చామగడ్డ, పాతకోట 18న చవటి దిబ్బలు, 19న చింతలపూడి, వై రామవరం, 20న దాలిపాడు, 21న యార్లగడ్డ, ధారగడ్డ, 23న దేవరమడుగులు, 24న గుర్తేడు, ఎర్రం రెడ్డిపాలెం లో సభలు జరుగుతాయని తెలిపారు.

## డ్వామా ఏపీడీగా బోయ శ్రీనివాసులు



**అనంతపురం 10:**అనంతపురం జిల్లా డ్వామా ఏపీడీగా బోయ శ్రీనివాసులు (జల్లా శ్రీనివాసులు )నియమితులయ్యారు కడప జిల్లా బద్వేలు డీ.ఎల్.డీ. ఓగా పని చేస్తున్న ఆయన్ను బుక్కరాయసముద్రం క్లస్టర్ ఏపీడీగా నియమిస్తూ ప్రభుత్వం సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది.గతంలో జెడ్పీ డిప్యూటీ సీఈఓగా పని చేసిన బోయ శ్రీనివాసులు సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్నారు. ఆయన సేవలను గుర్తించి ఇప్పుడు కడప జిల్లా బద్వేలు నుంచి బుక్కరాయసముద్రం క్లస్టర్ కు ప్రభుత్వం బదిలీ చేసింది ఉపాధి హామీ పథకాన్ని ఆయన పరుగులు పెట్టించనున్నారు.

# పిల్లల ఆటలు ఆడే హక్కును హరిస్తున్నామా !

**(11 జూన్ "అంతర్జాతీయ ఆటల దినోత్సవం" సందర్భంగా)**

ఆటలు పిల్లల జన్మ హక్కు. బాల్యం ఆటలకు నెలవు. ఆటల్లో ఆనందాన్ని పొందడం చిన్నారులకు ఇష్టమైన ఏకైక దినచర్య. పిల్లలు, పాఠశాల విద్యార్థినీవిద్యార్థులు, యువత తప్పక ఆటలకు కొంత సమయాన్ని కేటాయించాలి. ఆటలతో అనేక ప్రత్యక్ష ప్రయోజనాలు ఉన్నాయి. పిల్లల సర్వతోముఖాభివృద్ధికి, వ్యక్తిత్వ వికాసానికి ఆటలు దోహదపడతాయి. చిన్నారుల్లో సృజనశీలత పెంచడం, సామాజిక నైపుణ్యాలను వృద్ధి చేయడం, ప్రపంచ పోకడల గూర్చి అవగాహన పరుచుకోవడం ఆటలతో సుసాధ్యం అవుతుంది. ఆటల ద్వారా పిల్లలు తమ బావోద్వేగాలను వ్యక్తం చేయడం, నిలకడను అలవర్చుకోవడం, కొత్త విషయాలను నేర్చుకోవడం, అమిత సంతోషాలను పొందడం జరుగుతుంది. ఆటలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా పిల్లల్ని ఆల్-రౌండర్లుగా తీర్చిదిద్దడంతో పాటు వారి ఉజ్వల భవితకు గట్టి పునాదులు వేయడం,ఆత్మవిశ్వాసంతో కూడిన బాధ్యతగల పౌరులుగా తయారు చేయడానికి తల్లిదండ్రులు, సంరక్షకులు, ఉపాధ్యాయులు, విద్యాలయ యాజమాన్యాలు తొలి ప్రాధాన్యం ఇవ్వాలి.

**అంతర్జాతీయ ఆటల దినోత్సవం:**

ఆటలు ఒక వినోదాన్ని అందించే వేదికలు మాత్రమే కాదని, అన్ని వర్గాల, వయస్సుల వారికి ఆటలు ఒక సార్వత్రిక భాషగా జాతీయతాభావం, సాంస్కృతిక వికాసం, సామాజిక-ఆర్థిక ప్రగతి ముడిపడి ఉంటాయి. పిల్లలకు ఆటల ప్రాధాన్యాన్ని గుర్తించిన ఐరాస చొరవతో ఆటల ప్రయోజనాలను తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, సంరక్షకులు, విద్యాలయ యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, పౌర సమాజానికి వివరించడానికి ప్రతి ఏట 11 జూన్ రోజున "అంతర్జాతీయ ఆటల దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ ప్లే)" పాటించడం ఆనవాయితీగా మారింది. 2025 అంతర్జాతీయ ఆటల దినం ఇతివృత్తంగా "ఆటలను ఎంచుకొండి – ప్రతి రోజు (చూజ్ టు ప్లే – ఎవ్రీ డే)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. పిల్లలకు చేరువగా ఆటలు తీసుకురావడానికి ప్రభుత్వాలు, వ్యాపార సంస్థలు, పౌర సమాజం కూడా ప్రాధాన్యతాక్రమంలో చొరవ చూపాలి. ఆటల సంస్కృతిని కాపాడడం, ప్రోత్సహించడం, అధిక ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా పిల్లల సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని తెలుసుకోవాలి.

**ఆటలతో బహుళ ప్రయోజనాలు:**

నేర్చుకోవడానికి ఓ శక్తివంతమైన వేదిక ఆట స్థలం మాత్రమే. ఆటలతో పిల్లల్లో మేధో, సామాజిక, భావోద్వేగ, ఆధ్యాత్మిక, మానసిక, శారీరక అభివృద్ధి జరుగుతుంది. ఆటల ద్వారా జట్టుతో కలిసి పని చేయడం (టీమ్ స్పిరిట్), క్రీడా స్ఫూర్తి పెంపొందించబడడం, నాయకత్వ లక్షణాలు పెరగడం, నిలకడను నేర్చుకోవడం, సామాజిక సవాళ్లను ఎదుర్కోవడం, ఓటమిని ఆకళింపు చేసుకోవడం,భయాన్ని జయించడం లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. ఊహాశక్తి, సృజనశీలత, ఆవిష్కరణ ద్వారాలు తెరుచుకుంటాయి. ఆటల ద్వారా పాఠాలు సులభంగా అర్థం కావడం, సమగ్ర శ్రేయస్సు ఒనగూడడం, ఆశావహ దృక్పథం పెరగడం జరుగుతుంది. ఆటలు పిల్లల్లో మానసిక ఉత్సాహాన్ని, శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయి.ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధాలు, సంక్షోభాలు, విపత్తుల సమయంలో పిల్లల పరిస్థితులు దుర్భరంగా ఉంటాయి.ఇలాంటి సమయాల్లో పిల్లల్ని సంతోష పెట్టడానికి ఆటలు మాత్రమే సరైన సాధనాలుగా పని చేస్తాయి.

**ఆటల ప్రాధాన్యం తెలియని పెద్దలు :**

నేటి విద్యావిధానంలో ర్యాంకులు, మార్కులు, గ్రేడ్ల వరదల్లో తల్లిదండ్రులు కూడా కొట్టుకుపోతున్నారు. పిల్లలు ఆడుకావడానికి తల్లిదండ్రులు సరైన సమయం కూడా ఇవ్వడం లేదు. ప్రపంచవ్యాప్తంగా 78 శాతం మంది పేరెంట్స్ ఆటలు అవసరమని భావించడంతో లేదని, 73 శాతం మంది పిల్లలు తమ తల్లితండ్రులు అనుమతించడం లేదని తెలపడం విచారకరం. పేదరికం, అవిద్య, సంక్షోభాలు, విపత్తులు, వివక్ష లాంటి అంశాలు పిల్లలను ఆటలకు దూరం చేస్తున్నాయి. ఆటల రూపంలో పాఠాలు నేర్పడం ఓ మహోన్నత బోధన పద్ధతి అని నేడు ప్లే స్కూల్స్ పేరుతో పాఠశాలలు వెలుస్తున్నాయి. ఆటల ఆధార బోధనలు పిల్లలకు సంతోషాలతో కూడిన చక్కటి, సులభమైన అవగాహనను కల్పిస్తున్నాయి. ఆటల ద్వారా పిల్లలకు ఓపిక, సహనం, సామాజిక సమ్మిళిత భావనలు, సంక్షోభాల నివారణ,శాంతి స్థాపన లాంటివి ఒనగూడుతాయి.పిల్లలు ఆడుకోకవం వారి కనీస మానవ హక్కు. అలాంటి ఆడుకునే హక్కును హననం చేస్తే పిల్లల ఉజ్వల భవితకు తీవ్ర విఘాతం కలుగుతుంది. పిల్లల జీవితంలో ఆటలు ఓ చక్కటి ప్రవర్తనకు మార్గం చూపుతాయి. ప్రపంచ పోకడలను ఆకళింపు చేసుకోవడం, విశ్వ రహస్యాలను ఆవిష్కరించుకోవడం, తమ లక్ష్యాలు ధైర్యంగా చేరుకోవడం, చక్కటి సంభాషణాచాతుర్యాన్ని అలవర్చుకోవడం, భావోద్వేగాలను నియంత్రించుకోవడం, పరిపూర్ణ వ్యక్తులుగా ఎదగడం లాంటి ప్రయోజనాలు కలిగిన ఆటలను ఆడడానికి పిల్లలను ప్రోత్సహిద్దాం, వయస్సును మరిచి పిల్లలుగా మారుతూ వారితో కలిసి ఆటలు ఆడదాం. ఆటలు ఆనందాన్ని పంచే దివ్య సాధనాలని, అమూల్యమైన సంతోషాలను బహుకరించే వేదికలు ఆటలు మాత్రమే అని తెలుసుకుందాం, పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఆటలతో పునాదులు వేద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# ఉత్తర తెలంగాణ తొలి తరం వైద్య నిపుణులు డా: వి. భూం రెడ్డి

**(91 ఏండ్ల డా: వి భూం రెడ్డి 09 జూన్ 2025 సాయంత్రం కరీంనగర్‌లో తుది శ్వాస విడిచిన సందర్భంగా అక్షర నివాళి)**



ఉత్తర తెలంగాణలో డా: భూం రెడ్డి అంటే తెలియని వారుండరు అంటే అతిశయోక్తి కాదు. కరీంనగర్ కేంద్రంగా చేసుకొని తొలితరం సివిల్ సర్జన్‌గా ఆయన చేసిన అపారమైన వైద్య సేవలు అనన్యసామాన్యం, అభినందనీయం. వైద్య రంగంలో ఉత్తర తెలంగాణ "భీష్మ పితామహుడి"గా పేరొందిన "డా: భూం రెడ్డి దవాఖానా" అంటేనే రోగులకు ఒక నమ్మకం, ప్రాణం మీద ఓ గట్టి భరోసా. గ్రామీణ మధ్య తరగతి వ్యవసాయ కుటుంబం నుంచి ఎదిగిన డా: భూం రెడ్డి జీవన ప్రస్థానం మనందరికీ, ముఖ్యంగా నేటి వైద్యులకు దారి దీపంగా నిలుస్తుంది.

**జంగంపల్లి నుంచి ఏయిమ్స్ - ఢిల్లీ వరకు విద్యా ప్రస్థానం:**

09 జూలై 1936న వి. లక్ష్మి దేవి – కిష్టారెడ్డి దంపతులకు నిజామాబాదు జిల్లా, కామారెడ్డి సమీప జంగంపల్లి గ్రామంలో జన్మించిన భూం రెడ్డి పాఠశాల విద్యను జంగంపల్లి, దోమకొండ, కామారెడ్డిల్లో పూర్తి చేసి, 1953–55లో హైదరాబాదు నిజాం కళాశాలలో పియూసి (ఇంటర్) పూర్తి చేశారు. తర్వాత ఉస్మానియా మెడికల్ కళాశాలలో 1955–60 మధ్య ఎంబిబిఎస్ పూర్తి చేశారు. అనంతరం ప్రతిష్టాత్మక "ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ లేదా ఏయిమ్స్", ఢిల్లీలో ఎం ఎస్ జనరల్ సర్జరీని 1963లో ప్రథమ స్థానంలో పూర్తి చేసి, నాటి "దేశ ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ" చేతుల మీదుగా "గోల్డ్ మెడల్" సగర్వంగా అందుకున్న అత్యున్నత వైద్య నిపుణులు మన ప్రియతమ తెలంగాణ ముద్దు బిడ్డ డా: భూతం రెడ్డి. అంతే కాకుండా నెహ్రూకు అనారోగ్యం కలిగినపుడు వైద్యం కూడా చేసిన ఘనుడు మన డా: భూం రెడ్డి. ఏయిమ్స్‌లో జనరల్ సర్జరీ పూర్తి చేసిన తర్వాత అమెరికన్లు తమ దేశం రావాలని వేడుకున్నప్పటికీ తన ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఏకైక లక్ష్యంతో తెలంగాణలో స్థిరపడిన దేశ భక్తుడు మన డా: భూం రెడ్డి.

**ఉద్యోగ, వైద్య వృత్తి పర్వం:**

1963–64లో ఢిల్లీ ఏయిమ్స్‌లో రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహించిన డా: భూం రెడ్డి అనంతరం ఉస్మానియా మెడికల్ కాలేజీ, హైదరాబాదులో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేసారు. అక్టోబర్ 1964 నుంచి 1969 వరకు వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో రిజిస్ట్రార్‌గా, వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ సర్జరీగా అటు బోధనలో, ఇటు వైద్య చికిత్సల్లో విస్తృత అసమాన్య సేవలు అందించారు. 1969 నుంచి 1976 వరకు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ స్థాయిల్లో విశేష వైద్య సేవలను అందించారు. తర్వాత కరీంనగర్ పట్టణంలో "డా: భూతం రెడ్డి దవాఖానా"ను ప్రారంభించి గత ఐదు దశాబ్దాలుగా శస్త్ర చికిత్స నిపుణుడిగా అవిశ్రాంత సేవలను అందించారు. పేదల పక్షపాతిగా, ప్రజా వైద్యులుగా, ప్రజలకు నమ్మకమైన వైద్యులుగా ఉత్తర తెలంగాణ ప్రజలకు ఎనలేని సేవలను అందించిన మన డా: భూతం రెడ్డి నిరాడంబరత మనందరికీ ఆదర్శం.

**బహుముఖ ప్రజ్ఞాశాలి ప్రియతమ డా: భూం రెడ్డి:**

నాటి తొలి తరం జనరల్ సర్జన్‌గా వైద్యరంగంలో అపారమైన సేవలను అందించిన డా: భూం రెడ్డి ఉత్తర తెలంగాణ పౌర సమాజానికి ఎనలేని సేవలను అందించారు. ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షుడిగా, జాతీయ కార్యవర్గ సభ్యుడిగా, ఐఎంఎ కరీంనగర్ శాఖకు జీవితకాల గౌరవ సలహాదారుగా నేటి వైద్యులకు, ఆసుపత్రులకు చక్కటి మార్గనిర్దేశనం చేస్తూ వచ్చిన డా: భూం రెడ్డి వ్యక్తిత్వం మహోన్నతం, ప్రవర్తన ప్రశంసనీయం. ఆయన సరళ జీవన విధానం, రోగుల పట్ల చూపే ప్రేమ, సమాజంతో ఎనలేని పౌర సంబంధాలు ఆయన వ్యక్తిత్వాన్ని మరింత ఇనుమడింపజేశాయి. కరీంనగర్‌లో చలిమెడ ఆనందరావు మెడికల్ కళాశాల, రేకుర్తి లయన్స్ కంటి ఆసుపత్రి, కరీంనగర్ ఐఎంఎ భవన నిర్మాణం, శుశ్రూత క్యాన్సర్ ఆసుపత్రి లాంటి ముఖ్య ఆసుపత్రుల స్థాపనలో ప్రధాన భూమికను నిర్వహిం చారు. ముఖ్యంగా ఆర్‌బివిఆర్‌ఆర్ రెడ్డి సంక్షేమ సంఘం– కరీంనగర్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా ఆయన చూపిన చొరవ, చేసిన కృషి నేటికీ అందరి మనస్సుల్లో నాటుకొని పోవడం హర్షదాయకం.

**వైద్యోనారాయనోహరి:**

డా: భూం రెడ్డి అతి సాధారణంగా కనిపించే అపర మేధావి. ఎన్నడూ నేల విడిచి సాము చేయని మహామనీషి. మానవీయతకు చిరునామా, మనుషుల్లో దేవుడు, వైద్యోనారాయనోహరి. సరోజినీ దేవిని వివాహమాడిన డా: వి భూం రెడ్డికి సుపుత్రుడు ప్రముఖ వైద్యులు డా: వి. సూర్యనారాయణ రెడ్డి, ముగ్గురు యోగ్యులైన కుమార్తెలు ఉన్నారు. నేడు డా: వి. భూం రెడ్డి కుటుంబంలో పలువురు వైద్య నిపుణులు ఉండడం, వారు ప్రజా సేవలో పునీతులు కావడం ఉత్తర తెలంగాణ ప్రజలు చేసుకున్న పుణ్యంగా భావిస్తారు. డా: భూం రెడ్డి చేయి పడితేనే రోగులకు ఉపశమనం కలిగేది అంటే నమ్మశక్యంగా ఉండని వాస్తవం. డా: భూం రెడ్డి విస్తృత పౌర సంబంధాలను కలిగి ఉండడం, ఆయన వైద్య చికిత్సలతో బయట పడిన రోగులు/కుటుంబాలు బోరున విలపించడం, అందరినీ ఆత్మీయంగా పలకరించడం అనుభవించిన వారందరూ నేడు అశ్రునయనాలతో ఆయనకు తుది వీడ్కోలు పలకడం జరుగుతోంది.గత కొన్ని రోజులుగా వయస్సు రీత్యా పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, 09 జూన్ 2025 సాయంత్రం 4:40 గంటలకు తుది శ్వాస విడిచారు. అతి సాధారణ కూలీ నుంచి మంత్రుల వరకు అందరూ ఆయన చేసిన వైద్యపరమైన, ఇతర రంగాల సేవలను గుర్తు చేసుకుంటూ కంటతడి పెట్టడమే ఆయన చేసిన అమూల్య సేవలకు నిదర్శనం. ఆయన చూపిన బాటలో నేటి తరం వైద్యులు నడవాలని, ఆయన ఎదిగిన క్రమం నేటి యువతకు ప్రేరణ కావాలని, ఆయన చూపిన వాత్సల్యం నేటి పౌర సమాజానికి దారి దీపం కావాలని కోరుకుందాం, "డా: భూం రెడ్డి అమర్ రహే" అంటూ కన్నీటి నివాళులు అర్పిద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి


# ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం సీపీఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ





**అనంతపురం 10:**పుట్లూరు మండలంలోని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ బి కె ఎం యు ఆధ్వర్యంలో రాష్ట్ర పిలుపు మేరకు వెలుగు ఆఫీస్ నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీగా ర్యాలీ ధర్నాచేపట్టడం జరిగిందని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి పెద్దయ్యతెలిపారు ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సమస్యలను పూర్తిగా పక్కన పెట్టినది. అధికారం లోకి రాకమునకు ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ అమలు చేస్తామని వాగ్దా నాన్ని చేశారని ఇంతవరకు ఆ హామీలు అమలు నోచుకోలేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికులు పేదల సమస్యల పక్కన పెట్టడం జరిగినదని దేశఆర్థిక అభివృద్ధికి వారి గొప్ప సహకారం ఉన్నప్పటికీ .కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల యొక్క నిర్లక్ష్యకారణంగా వారి జీవన ఇతర గ్రామీణ పేదల అభ్యున్నతి కోసం డిమాండ్ చార్టర్ ను తమరికి సమర్పిస్తున్నామని తక్షణమే ఈ క్రింది సమస్యల పరిష్కారానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్లి కృషి చేయాల్సిందిగా కోరుతున్నమన్నారు చార్టర్ ఆఫ్ డిమాండ్స్ వ్యవసాయ కార్మికులకు సాధికారత కల్పిం చడానికి, శతాబ్దాలుగా డిమాండ్ చేస్తున్న సమగ్ర కేంద్ర చట్టాన్ని అమలు చేయాలి. వారి హక్కులు మరియు ప్రయోజనాలు కాపాడాలని అన్ని రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలు మరియు ఇతర గ్రామీణ కార్మికులకు రక్షణ కోసం చట్టబద్ధమైన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని దేశంలో భూమి పంపిణీ ఒక ముఖ్యమైన సమస్యగా ఉందివ్యవసాయ కార్మికులు దేశంలో అత్యంత నిరుత్సాహానికి గురైన కార్మిక వర్గం భూ సంస్కరణలు దేశంలో సంపూర్ణంగా మిగిలి పోయాయని ప్రకటించిన మిగులు భూమి మరియు ప్రభుత్వాన్ని రకాల భూములనుభూమిలేని వారందరికీ దళితులకు వ్యవసాయ కార్మికులకు, గిరిజనులకు మరియు సన్న కారు పేద రైతులకు పంపిణీ చేయాలని కౌలు రైతుల రక్షణ మరియు భూమిలేని కుటుంబాలకు తగిన ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఐ ఎ ల్ ఓ యొక్క మంచి పని యొక్క చట్టం లో ఉపాధికి హామీ ఇవ్వాలంటే నిరంతరం ఉపాధి ఉద్యోగ భద్రత సామాజిక భద్రత మరియు సామాజిక సంభాషణ ఎంజిఎన్‌ఆర్‌ఈజిఏ కింద రెండు వందల రోజుల పని రోజువారి వేతనం ఏడు వందల రూపాయలు చట్ట ప్రకారం అమలు నిర్ధారించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ పెండింగ్లో ఉన్న బకాయిలు వడ్డీతో తక్షణం చెల్లించాలని వ్యవసాయ కార్మికులకు 55 సంవత్సరాల వయసులో వారికి నెలకు పది వేలు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని ఏ డబ్ల్యూ ఏ ఎస్ యోజన కింద యూనిట్కు పది లక్షలు ఇవ్వాలని కేరళ నమూనాలో సార్వత్రిక ఆరోగ్య సంరక్ష వ్యవస్థలు అమలు చేయాలనిఎల్ కేజీ నుండి పీజీ వరకు అందరికీ ఫీజు లేని నాణ్యమైన విద్య అందించాలని ఎస్సీ ఎస్టీ ( అత్యాచారాల నిరోధక ) చట్టంలోని నిబంధనలను కఠినంగా అమలు చేయాలని వేగవంతమైన విచారణ నిర్ధారించడం అన్ని జిల్లాల్లో ప్రత్యేక కోట్లు ఏర్పాటు చేయాలని ప్రైవేటు రంగాల్లో రిజర్వేషన్లు తప్పనిసరి చేయాలని ప్రభుత్వ రంగాల్లో బ్యాక్ లాగ్ ను వెంటనే పూరించాలని ప్రమోషన్ లో రిజర్వేషన్ పునర్దిం చాలని కేంద్ర బడ్జెట్లో ఎస్సీ ఎస్టీ ప్రణాళిక కోసం కేటాయించిన నిధులను వెంటనే విడుదల చేయాలని దేశవ్యాప్తంగా కుల గణన ను సాధారణ జనాభా గణాలతో పాటు నిర్వహించాలని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తక్షణమే అమలు చేయాలని ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు మేరకు గ్రామాలలో 3 సెంట్లు పట్టణాలలో 2 సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో ఓబుళపతి పెద్దన్న బాలు, వెంకట శివనారాయణ నడిపినారాయణలక్ష్మి నారాయణ రాంబాబు దేవరాజు నారాయణతదితరులుపాల్గొన్నారు

## షైనింగ్ స్టార్ అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు



**అనంతపురం 10:**గార్లదిన్నె మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన ఎస్సీ విద్యార్థి జె.అమూల్య (తండ్రి బాలకృష్ణ )కేజీబీవీ గార్లదిన్నె పాఠశాల లో పదవ తరగతి మార్కుల్లో మండలంలో రెండో ర్యాంకు సాధించి కలెక్టర్ చేతుల మీదుగా సైనింగ్ స్టార్ అవార్డు ప్రశంసా పత్రం 20వేల నగదు తీసుకోవడం జరిగింది. మంచి మార్కులు సాధించి షైనింగ్ స్టార్ పత్రం పొందిన అమూల్య ను విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తరఫున ఆ విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేశాము ఇంకా మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా తెలియజేశాం. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న, డివిజనల్ సభ్యులు లోలూరు కుల్లాయప్ప విద్యార్థి తాత అసిత్తు, సావిత్రమ్మ,నాగేంద్ర రమేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## పాకెట్ పార్కు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**కర్నూలు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**



**కర్నూలు జిల్లా :**నగరంలోని ఆనంద్ థియేటర్ సమీపంలోని హంద్రీ నది ఒడ్డున డంప్ తొలగించి నిర్మిస్తున్న పాకెట్ పార్కు త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక కమిషనర్ యస్. రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన పాకెట్ పార్కు పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్ ఆదేశాల మేరకు, హంద్రీ నది ఒడ్డున ఉన్న డంప్ తొలగించామని,ఆ స్థానం రూ.10 లక్షలతో పాకెట్ పార్కు నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఫెన్సింగ్, గ్రావెల్ పనులు దాదాపు పూర్తి అయ్యాయని, పచ్చదనం పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కాగా అంతకుముందు కమిషనర్.. వెంకటరమణ కాలనీ, అశోక్ నగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పరిష్కార పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, డిఈఈలు కృష్ణలత, గంగాధర్, టిపిఈలు మహేష్, మనోజ్, తదితరులు పాల్గొన్నారు

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసిన సీనియర్ నాయకులు బాల రమేష్ బాబు



**యాడికి జూన్ 10:** మంగళ వారంఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని కలిసిన యాడికి మండల వైఎస్ ఆర్సిపి సీనియర్ నాయకులు బాల రమేష్ బాబు నేడు తాడేపల్లిలోని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు అలాగే బాల రమేష్ బాబు కుమారుడు బాలా వివేక్ సాయిని వైయస్ జగన్మోహన్ రెడ్డిలి గారికి పరిచయం చేశారు

## గాయాలైన యువకునికి పరామర్శించిన జనసేన మండల కన్వీనర్



**యాడికి జూన్ 10:** యాడికి మండలం వెంగమ నాయుడు కాలనీ లో జనసేన కార్యకర్త అయిన అబ్దుల్ కి యాసిడెంట్ అయిన విషయం తెలుసుకున జనసేన యాడికి మండల కన్వీనర్ కోడి సునీల్ కుమార్ వెంగమనాయుడు కాలనీ జనసైనికులు తో కలిసి అబ్దుల్ ఇంటి కి వెళ్ళి ప రా మ ర్శిం చా రు జనసైనికులకి కార్యకర్తలకు ఎటువంటి సమస్య ఉన్న జనసైనికులకి బరోసా ఇస్తాం అన్నీ ధైర్యం చెప్పడం జరిగింది ఇందులో పాల్గొనినవారు మధు ఆచారి పెనుకొండ నాగభూషణ్ వేల్పుల మల్లికార్జున సొమా రాజేష్ పప్పు వెంకటేష్ కార్తీక్ జయసింహ కిరణ్ కల్యాణ్ కర్ణ తదితరులు పాల్గొనడం జరిగింది ఈ ఫోటో పెట్టడానికి ముఖ్య కారణం మన రాష్ట్రంలో ఎక్కడున్న జనసేన కార్యకర్తలు అభిమానులు ప్రజలకు అందరికి జనసైనికులకు అని జనసైన మేము ఉన్నాం అన్ని బరోసా కల్పించడానికి కోసం చేయడం జరిగింది

## రేపు ఆస్పరి మండలానికి ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి గారు రాక



**ఆస్పరి మండలం:** అనగా బుధవారం మధ్యాహ్నం 3.గం ఆస్పరి మండలం లోని డి.కోటకొండ గ్రామంలో నాబార్డు సంస్థ ఆధ్వర్యంలో చిన్న పెండేకల్ నుండి డి.కోటకొండ వరకు తారురోడ్డు ప్రారంభోత్సవ సందర్భంగా ఆలూరు వైకాపా ఎమ్మెల్యే శ్రీ!!.బుసినే వీరుపాక్షి గారు పాల్గొంటారు.కావునా ఆస్పరి మండలంలోని జడ్పిటిసి,ఎంపీపీ,మాజీ సొసైటీ చైర్మన్లు, మండలం లోని అన్ని గ్రామాల ఎంపీటీసీలు ,సర్పంచులు, మాజీ డైరెక్టర్లు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయవలసిందిగా కోరుతూ బసవరాజు ఆస్పరి వైకాపా మండల కన్వీనర్

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

**- తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్**

**- టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్, సీఎం ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి లను కలిసిన గాలి అనిల్ కుమార్**





**పటాన్ చెరు :**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన గాలి అనిల్ కుమార్ మంగళవారం టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి ముఖ్య సలహా దారుడు వేం నరేందర్ రెడ్డి లను హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాటర్స్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి, తన నియామకానికి సహకరించి నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన గాలి అనిల్ కుమార్ అన్నారు. తన నియామకానికి సహకరించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## భూ భారతి చట్టంతో ప్రజల భూ సమస్యలు దూరం

**- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



**పటాన్ చెరు :** నూతన భూ భారతి చట్టం అమలుతో ప్రజల భూ సమస్యలు దూరమవుతాయని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పేర్కొన్నారు. పటాన్ చెరు మండలం, రుద్రారం గ్రామంలో మంగళవారం నిర్వహించిన భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిశీలించారు. ఈ సందర్భంగా చేపట్టిన గ్రామ రెవెన్యూ సదస్సుకు హాజరైన రైతులు, ప్రజల భూ సమస్యల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రజల భూ సమస్యల దరఖాస్తులను తీసుకొని, వారికి రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. భూ భారతి చట్టాన్ని అనుసరించి ప్రజల భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి స్వీకరించిన భూ సమస్యలకు సంబంధించిన వివరాలను రిజిస్టర్లలో అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. సహాయ కేంద్రం (హెల్ప్ డెస్క్)ను పర్యవేక్షించి, పలు వివరాలపై ఆరా తీశారు. జూన్ 20వ తేదీ వరకు జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో భూ భారతి అవగా హన సదస్సులు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తమ భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రజలందరూ ఈ సదస్సులను సద్వినియోగించుకొని తమ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించవచ్చని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ప్రత్యేక అధికారి దేవుజా, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

## రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచిత సన్నబియ్యం

**- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**- రేషన్ షాప్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్నీ పరిశించిన జిల్లా కలెక్టర్**





**పటాన్ చెరు :**పటాన్ చెరు మండలం లోని రుద్రారం గ్రామంలో ఉన్న రేషన్ షాప్ నంబర్ 2, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిశీలించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ.. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచిత నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నామన్నారు. సన్న బియ్యం లబ్ధిదారులతో మాట్లాడుతూ బియ్యం తీసుకున్నారా, ఎలా ఉన్నాయి, ఇంట్లో ఎంతమంది ఉన్నారు, అంటూ లబ్ధిదారులతో మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలిస్తూ ఇండ్లను నాణ్యతతో కట్టాలన్నారు. బేస్మెంట్ పూర్తి చేసిన వారికి లక్ష రూపాయలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజా, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## ఇష్టపడి చదవండి లక్ష్యాన్ని సాధించండి



**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సేవలు అభినందనీయం**
**- బంగారు భవిష్యత్తుకి ఇంటర్మీడియట్ అత్యంత కీలకం**
**- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి**
**- చదువుతో పాటు అన్ని అంశాలపై అవగాహన పెంపొందించుకోండి**
**- ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని ఐపీఎస్ కి ఎంపికయ్యా**
**- సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్**
**- ప్రతిభకు పట్టాభిషేకం చేయడం నా పూర్వజన్మ సుకృతం**
**- పటాన్ చెరు నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా ద తీర్చిదిద్దడమే నా ధ్యేయం**
**- ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహిస్తున్నాం**
**- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**- పటాన్ చెరులో అంగరంగ వైభవంగా పదో తరగతి ప్రతిభావంతులకు నగదు పురస్కారాల పంపిణీ కార్యక్రమం**
**- 450 మంది విద్యార్థులకు 9 లక్షల రూపాయల నగదు బహుమతి పంపిణీ**
**- తరలివచ్చిన విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు**

**పటాన్ చెరు :**విద్యార్థి జీవితంలో లక్ష్యం అనేది అత్యంత కీలకమని, ఇష్టపడి చదివితే సాధించలేనిది ఏదీ లేదని, చదువు అనే ఆయుధం ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ ఫంక్షన్ హాలులో పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదవ తరగతి వార్షిక ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులకు నగదు పురస్కారాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కుమార్, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై, పురస్కారాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ క్రాంతి మాట్లాడుతూ.. పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహిస్తూ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపిన వెంటనే సంతోషం వ్యక్తం చేసి కార్యక్రమానికి హాజరు కావడం జరిగిందని తెలిపారు. తాను విద్యార్థి దశలోనే కలెక్టర్ కావాలన్న లక్ష్యం ఏర్పరచుకొని అందుకు అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకుని, లక్ష్యాన్ని సాధించానని విద్యార్థులకు వివరించారు. లక్ష్య సాధనలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కోవడం తోపాటు నిరాశ నిస్పృహాలు సైతం ఎదురయ్యాయని తెలిపారు. ప్రతి విద్యార్థి జీవితంలో లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని.. అప్పుడే ఉన్నత శిఖరాలు అధిరోహించడం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి సబ్జెక్టును ఇష్టపడి చదువుతూ బలమైన పునాది ఏర్పరచుకోవాలని కోరారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ అనేది అత్యంత కీలకమని, దీని ఫలితాల ఆధారంగానే మనం ఏం సాధించాలనుకున్నామో స్పష్టత లభిస్తుందన్నారు. విద్యార్థి లక్ష్యసాధనలో ఉపాధ్యాయులు మెంటర్ పాత్ర పోషించాలని, తల్లిదండ్రులు ప్రతి అడుగులో తోడుగా నిలవాలని కోరారు. పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల సంక్షేమానికి స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి చేస్తున్న సేవలను ఆమె ప్రశంసించారు. ప్రధానంగా పదవ తరగతి పరీక్షల సమయంలో విద్యార్థులలో మానసిక ధైర్యం పెంపొందించేందుకు వ్యక్తిత్వ వికాస నిపుణులచే మోటివేషనల్ తరగతులతో పాటు, పరీక్ష సామాగ్రి అందించడంతోపాటు ఫలితాలు వెలువడిన అనంతరం నగదు పురస్కారాలు పంపిణీ చేయడం ప్రశంసనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ఇటీవల 30 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు సమాజం లోని అన్ని అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. బీహార్ రాష్ట్రంలోని నిరుపేద కుటుంబం నుండి వచ్చిన తాను ఐపీఎస్ సాధించాలన్న లక్ష్యంతో విద్యార్థి దశ నుండే ప్రణాళికాబద్ధంగా చదువుతూ లక్ష్యాన్ని సాధించానని తెలిపారు. కల కలగా మిగిలిపోకూడదని, దాని సాధనకు నిరంతర కృషి అవసరమని తెలిపారు. పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మినీ ఇండియాగా పేరుందిన పటాన్ చెరు నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో అత్యధిక శాతం నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్న లక్ష్యంతో గత దశాబ్ద కాలంగా ప్రతి ఏటా పదవ తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నిపుణులచే మోటివేషనల్ తరగతులు నిర్వహించడంతోపాటు పరీక్షల సమయంలో పరీక్ష సామాగ్రిని అందిస్తూ వారికి తోడుగా నిలుస్తున్నామని తెలిపారు. పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన. విద్యార్థినీ విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేస్తూ వారిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ పాఠశాలలకు చెందిన 450 మంది విద్యార్థులకు మొదటి బహుమతి 3 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి రెండు వేల రూపాయలు, తృతీయ బహుమతి ఒక వెయ్యి రూపాయల చొప్పున తొమ్మిది లక్షల రూపాయల నగదు పురస్కారాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులోనూ విద్యార్థులకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. నిరుపేద కుటుంబాల నుండి వచ్చిన వ్యక్తులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి నేడు కలెక్టర్లుగా, ఐపీఎస్ అధికారులుగా ఉద్యోగాలు సంపాదించి ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారని తెలిపారు. నేటి తరం యువత పెడదారి పట్టకుండా జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని అభిలాషించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు నగదు పురస్కారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రీనివాస్ వివిధ అంశాలపై విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

బుధవారం,
జూన్ 11, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# వ్యవసాయ విధానంలో లోపం

- సమగ్ర సాంకేతికతకు దూరం
- అనుబంధరంగాలకు దక్కని ప్రోత్సాహం

**న్యూఢిల్లీ,జూన్10:** కేంద్రం మద్దతు ధరలు ప్రకటించి..రైతుకు అండగా ఉన్నామని చెప్పడం...అయినా రైతుల పరిస్థితి మారడం లేదు. ఇటీవలే మద్దతు ధరలను కేంద్రం సవరించింది. వరి మొదలుకుని పలు పంటలకు మద్దతు ధరలను పెంచింది. అయితే వ్యవసాయ ముఖచిత్రం మారినా...ఆర్థికంగా రైతులు, దానిని నమ్ముకున్న ఇతర పనివాళ్లు బాగు పడడం లేదు. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. నూనెల ధరలు మండుతున్నా నూనెగింజల ఉత్పత్తిని ప్రోత్సహించడం లేదు. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూసారం తగ్గుతోంది. ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం ఉన్నా..లేకున్నా ఇబ్బడి ముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. అలాగే మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం తీసుకుని రావాలి. పంటల విధానంలో మార్పులు రావాలని రైతులతో పాటు, శాస్త్రవేత్తలు, నిపుణులు కూడా కోరుకుంటున్నారు. నిజానికి కార్పోరేట్ లేదా ఇతర కంపెనీలకు మించిన ఆదాయాన్ని, ఉద్యోగ కల్పనను వ్యవసాయరంగమే కల్పిస్తోంది. వ్యవసాయానికి పెద్దపీట వేసివుంటే ఈ రంగం దేశ ఆర్థిక పురోగతిలో కీలకం కానుంది. అయినా ఈ విషయంలో ప్రభుత్వాలది నిర్లక్ష్య ధోరణి తప్ప మరోటి కాదు. నేటికీ పంటల విధానం, కొనుగోళ్ల విధానం సక్రమంగా అమలు కావడం లేదు. ధాన్యాగారాల్లో మగ్గుతున్న ధాన్యం దేశం దాటి పోవడం లేదు. వాటిని ఇతర దేశాలకు అమ్ముకునేలా విధానాలు అమలు కావడం లేదు. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. అనేక కంపెనీలకు ఇస్తున్న రాయితీల మాదిరి వ్యవసాయానికి కూడా రాయితీలు ఇచ్చి పంటల ఉత్పత్తిని సవాల్‌గా తీసుకుంటే దేశంలోని సగం దరిద్రం పోతుంది. ఈ క్రమంలో సేంద్రియ వ్యవసాయానికి చేయూతను ఇస్తే అంతర్జాతీయంగా మన పంటలకు డిమాండ్ కూడా పెరుగుతుంది. అలాగే దేశంలో ఉన్న వ్యవసాయ భూముల్లో ఎక్కడెక్కడ ఏ పంట పండుతుందో తెలుసుకుని.. అందుకు అనుగుణంగా పంటల విధానం తీసుకుని



రావాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టి యువతను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టవచ్చు. కానీ అలా జరగడం లేదు. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణంలో వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారు. దేశీయంగా వ్యవసాయ పురోభివృద్ధికి పాటుపడడం లేదని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయం రంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిది. తెలంగాణలో పండే జొన్న, మక్కజొన్న,సజ్జ పంటలకు సరైన ధరలు రావడం లేదు. రైతులను ఆదుకున్నామని చెబుతున్న ప్రభుత్వాలు..క్షేత్రస్థాయిలో రైతులు ధాన్యం కొనాటంలూ ఆందోళన చేస్తున్నా పట్టించుకోని దౌర్భాగ్యం నేటికీ కనిపిస్తోంది. రైతుల గురించి మాట్లాడుతున్న



పాలకులు ధాన్యం కొనుగోళ్లలో వస్తున్న ఆందోళనలను పట్టించుకోవడం లేదు. ముందుగా వానాకాలం ... తరవాత యాసంగిలో ఏ ధాన్యం వేయాలో మండలాల వారీగా నిర్ణయించి.. రైతులకు సూచనలు చేయాలి. అవసరమైతే వారినిచైతన్యం చేయాలి.కానీ అందుకు భిన్నంగా ప్రభుత్వాలు వ్యయసాయ విధానాలను కొనసాగిస్తున్నారు. నిజానికి ధాన్యం కొనుగోలు అన్నది ఒక పంటకు ముందే నిర్ణయించాలి. ఏ పంట వేయాలో ముందే చెప్పాలి. కానీ అదేమీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం మీద కేంద్రం...కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వాలు దుమ్మెత్తి పోసుకోవడం సరికాదు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఒకరి మీద ఒకరు నెపం నెట్టేసుకోవడం తప్ప ధాన్యం నిల్వలను కొనేందుకు నిర్దుష్ట ప్రణాళికతో ముందుకు రావడం లేదు.

# అక్షర సంకల్పానికి తూట్లు !

ప్రతి ఆవాసంలోనూ స్కూలు పెట్టి పిల్లలకు విద్యను చేరువ చేయాలన్న సంకల్పంతో ఏర్పాటు చేసిన ఏకోపాధ్యా పాఠశాలలు కనుమరుగు అయ్యాయి. ప్రభుత్వ పాఠశాలలను ఓ క్రమపద్దతిలో ప్రైవేట్ పాఠశాలలు మింగేశాయి. దీంతో మారుమూల గ్రామాల ప్రజలకు ప్రైవేట్ స్కూళ్లు దిక్కయ్యాయి. వారు మెల్లగా గ్రామాలకు బస్సులను పెట్టి, మండల కేంద్రాల్లో స్కూళ్లు పెట్టి, అందమైన బొమ్మలు చూపి ముగ్గులోకి దించుతూ వచ్చారు. ఇలాగత దశాబ్దకాలంగా ప్రైవేట్ స్కూళ్ల విజృంభణతో ప్రభుత్వ పాఠశాల లు కనుమరుగు అయ్యాయి. ఉమ్మడి ఎపిలో ఇలా అనేక స్కూళ్లు మూతపడ్డాయి. రాష్ట్ర విభజన తరవాత కూడా పాలకులు ఇదే ధోరణి అవలం






బించడంతో అనేక పాఠశాలలు మూతపడ్డాయి. డిఎస్సీల గొడవ, జీతాల గొడవ లాంటివి లేకుండా చేసే కుట్రలో భాగంగా అనేక స్కూళ్లను మూసేశారు. ఘనత వహించిన తెలంగాణలో కెసిఆర్ సర్కార్ ఈ విషయంలో వడివడిగా అడుగులు వేసింది. అందుకే విద్యారంగంలో తీసుకున్న చర్యలు క్షేత్రస్థాయిలో ఎలాంటి ప్రభావం చూపలేదు. పేదలకు విద్య అందించాలన్న ఆలోచన లేకుండా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకున్నాయి. ఇంగ్లీష్ మీడియం ఆశ చూపి స్కూళ్ల విలీనంతో చిన్నపిల్లలు తమ సమీప స్కూళ్లకు వెళ్లే అవకాశం కోల్పోయేలా చేసిన ఘనతను నాటి సిఎం జగన్ సాధించారు. ఒకప్పుడు విద్యను గ్రామస్థాయికి తీసుకుని వెళ్లాలన్న సంకల్పంతో ఏకోపాధ్యాయ పాఠశాలలను ప్రారంభించారు. చిన్న గ్రామానికి కూడా స్కూలు ఉండాలన్న సంకల్పం వచ్చింది. అక్కడ ఒక్కరే టీచర్‌ను నియమించి నడిపించారు. దీంతో అనేక గ్రామాల్లో ఏకోపాధ్యాయ స్కూళ్లు ఏర్పడ్డాయి. తల్లిదండ్రులు తమపిల్లలను ఉన్న ఊర్లోని స్కూలుకు పంపడం వల్ల అక్షరజ్ఞానం వచ్చింది. ఇది అక్షరాస్యతకు తోడ్పడింది. అక్షరాస్యతను పెంచే క్రమంలో ఇదో విప్లవాత్మక చర్యగా చూడాలి. ఈ లక్ష్యం దెబ్బతినకుండా ప్రభుత్వాలు మరింత పకడ్బందీగా విద్యావ్యవస్థను అమలు చేయాల్సింది పోయి వాటిని మూతేశారు. ప్రభుత్వాలు జీతాల భారం తగ్గించుకునే క్రమంలో స్కూళ్ల విలీనం చర్యలకు పూనుకున్నాయి. దీనివల్ల సామాన్యులకు ప్రభుత్వ విద్య దూరం అయ్యింది. ఇది కూడా కార్పోరేట్ కుట్రలో భాగమే అని చెప్పాలి. వారు వెనకవుండి ఆడించిన కారణంగానే ప్రభుత్వాలు ఈ చర్యలకు దిగాయి. ఈ సమస్యను అర్థం చేసుకోకుండా ప్రాథమిక పాఠశాలలను.. ప్రాథమి కోన్నత, ఉన్నత విద్యాపాఠశాలల్లో విలీనం చేసారు. గతంలో పాలించిన జగన్ నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర నిరసన వ్యక్తం అయ్యింది. మా పాఠశాలను వేరే పాఠశాలలో విలీనం చేయవద్దంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చేశారు. నిజానికి ప్రతి గ్రామానికి పాఠశాల ఉండాలన్న సంకల్పం దెబ్బతనికుండా చూడాల్సిన ప్రభుత్వం విలీనం పేరుతో ఇలా చేయడంతో సామాన్యులకు విద్యను దూరం చేశారు. అలాగే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే తంతు కొనసాగింది. ఇలా వందలాది పాఠశాలలను మూసివేశారు. ఇదంతా కుట్రపూరితంగా జరిగిన కార్యక్రమంగా గుర్తించాలి. దీంతో ప్రైవేట్ విద్యా సంస్థలు తమ విస్తరణకు అవకాశంగా తీసుకున్నాయి. గ్రామాలకు బస్సులను నడుపుతూ, మండల కేంద్రాల్లో స్కూళ్లను పెడుతూ, వాటిని పెంచుకుంటూ వచ్చారు. దీంతో విధిలేక తల్లిదండ్రులు ఇంటిముందుకు వచ్చే బస్సులో తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లకు పంపుతున్నారు. దీంతో వారిపై ఆర్థికభారం పడుతోంది. అనివార్యంగా ఇప్పుడు గ్రామాల్లో ప్రజలు తమ పిల్లను ప్రైవేట్ స్కూల్లకు బలిచేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం పెట్టాలన్న సంకల్పం మంచిదే అయినా గ్రామాలకు పాఠశాలలను దూరం చేయడం మాత్రం సరికాదు. ప్రాథమిక పాఠశాలలను విలీనం చేయడం ద్వారా తమ పిల్లలు బడులకు దూరమవుతారంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్న తీరు ప్రభుత్వం వెంటనే గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. సంస్కరణల పేరుతో పాఠశాలలను మూసివేస్తామంటే ఎలాగని గతంలోనే ఎపి హైకోర్టు నిలదీసింది. జాతీయ విద్యావిధానమంటూ విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ఎలా చేపడతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. విద్యాహక్కు చట్టం మేరకు విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తిని పాటిస్తున్నట్లు కనిపించడం లేదని కూడా హైకోర్టు అభిప్రాయ పడింది. ప్రాథమిక విద్య మాతృభాషలోనే ఉండాలని విద్యా హక్కు చట్టం చెబుతోంది. సర్కారు చర్యలు విద్యా వ్యవస్థను బలపరిచేలా ఉండాలే కానీ నిర్వీర్యం చేసేలా ఉండకూడదని పాలకులగుర్తించడం లేదు. నూతన విద్యా విధానం అమలు పేరుతో పాఠశాల విద్య దెబ్బతినకుండా, పిల్లలకు పాఠశాలలు దూరం కాకుండా చూసుకోవాలి. పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ద్వారా స్కూళ్ల సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేయరాదు. స్కూళ్లను పెంచి, సౌకర్యాలు కల్పించి, టీచర్లను పెంచడం ద్వారా మరింత పటిష్టంగా ప్రభుత్వ విద్య అమలయ్యేలా చూడాలి. ప్రభుత్వ అనాలోచిత చర్య కారణంగా చిన్నారులు, బాలికలు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉంది.



## ఆషాఢ బోనాలకు దగ్గర పడుతున్న
# సమయం

- ముందస్తు ఏర్పట్లో అధికార గణం

**హైదరాబాద్,జూన్10:** మరికొన్ని రోజుల్లో ఆషాడ మాసం రానుంది. ఈ నేపధ్యంలో హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలూ బోనాల జాతరను జరుపుకునేందుకు రెడీ అవుతున్నాయి. ఈ నెల 26వ తేదీ నుంచి ఆషాడ మాసం ప్రారంభం కానుంది. అయితే మొదటి రోజే గురువారం రావడంతో జూన్ 26వ తేదీ నుంచే బోనాల సంబురాలు ప్రారంభం కానున్నాయి. జూన్ 26న ఆషాడం మాసం ప్రారంభం కానుంది. ఆరోజు గురువారం కనుక తొలి బోనం గోల్కొండ లోని అమ్మవారికి సమర్పించడంతో బోనాల సంబురాలు ప్రారంభం అవుతాయి. ఆషాఢ మాస బోనాల ఏర్పాట్ల గురించి ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేస్తోంది. అధికారులకు సూచనలు ఇస్తోంది. జంట నగరాల్లోని మొత్తం 28 ఆలయాల్లో ఆషాఢ బోనాల జాతర ఘనంగా జరపాలని చెప్పారు. భక్తులకు ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు రావొద్దని.. బోనాల పండగను జరపడం కోసం ఎక్కడ లోటు- లేకుండా ప్రభుత్వం బడ్జెట్ కేటాయించిందని.. ప్రభుత్వం నుంచి ఇప్పటికే రూ 20 కోట్ల మంజూరు చేశామని చెప్పారు. ఒకవేళ బోనాల ఏర్పాట్లకు ఈ డబ్బులు సరిపోలేదు ఇంకా కావాలంటే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్నీ తీసుకెళ్దామని.. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. భక్తులకు ఇబ్బందులు ఎక్కడా రానివ్వకుండా ఏర్పాట్లు- చేయాలనీ అధికారులకు సూచించారు. ఆషాఢ మాస బోనాలు సందర్భంగా అమ్మవారి ఆశీర్వాదం అందరి మీద ఉండాలని.. గతంలో ఏర్పాట్లు- చేసే సమయంలో జరిగిన సమస్యలను దృష్టిలో పెట్టుకుని.. మళ్ళీ జరగకుండా ఈ ఏడాది ముందస్తు గా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఎ÷-లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేసుకుని ముందుకు వెళ్ళాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. గోల్కొండ తర్వాత వరసగా బల్కంపేట, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ బోనాలు ఉంటాయి. ఈ బోనాల సందర్భంలో విధులను నిర్వహించే అధికారులు.. ఉద్యోగంలా భావించకుండా.. ఒక సేవ చేస్తున్నామని భావించాలని చెప్పారు. ఎందుకంటే సాంస్కృతిక కార్యక్రమాలు దైవ చింతనతో జరగాలని అన్నారు.



# కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం

**- మాట ఇచ్చి నిలబెట్టుకున్న రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి**
**- సీఎం రేవంత్ చొరవతో బలహీన వర్గాలకు మంత్రి వర్గంలో ప్రాధాన్యం**
**- బహుజనులకు అందులో ముఖ్యంగా ముదిరాజ్ లకు పెద్ద పీట వేసిన కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటాం**
**- స్థానిక సంస్థల ఎన్నికల్లోను అన్నివర్గాలకు ప్రాధాన్యత**
**- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్**
**- రాహుల్ గాంధీ, రేవంత్, పీసీసీ చిత్రపటాలకు పాలాభిషేకం**



**పటాన్ చెరు** :కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. తెలంగాణ మంత్రి వర్గ కూర్పులో బహుజనులకు ప్రాధాన్యత ఇవ్వడాన్ని స్వాగతిస్తూ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ మహేష్ గౌడ్ చిత్రపటాలకు చిట్కుల్ లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, మెదక్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల ఎన్ఎంఆర్ యువసేన సోషల్ మీడియా ప్రతినిధులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ...ఎన్నికల ముందు అన్ని వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ బహుజన రాజ్యాధికారం సాధిస్తామని ప్రకటించిన రాహుల్ గాంధీ అందుకు అనుగుణం గా నిర్ణయం తీసుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు.తెలంగాణ మంత్రివర్గంలో సామాజిక సమీకరణల ఆధారంగా బీసీ ముదిరాజ్ నుంచి వాకాటి శ్రీహరి, ఎస్సీ సామాజిక వర్గం నుంచి వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ లకు మంత్రి పదవులు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనమన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే బడుగు బలహీన వర్గాల నాయకులకు ముఖ్యంగా ముదిరాజ్ బిడ్డకు మంత్రి వర్గంలో పెద్ద పీట వేశారని కొనియాడారు. బీసీ కుల గణన చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచిన రేవంత్ సర్కార్ జనాభా దామాషాను ఆచరణ లో పెట్టీ మంత్రి వర్గంలో అన్ని కులాలను భాగస్వామ్యులను చేశారని వివరించారు. బహుజనులకు పెద్ద పీట వేసిన కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలంతా రుణపడి ఉంటామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ అన్ని కులాలకు అవకాశాలు కల్పించాలని కోరారు.

# విజయవంతంగా ముగిసిన ఎఫ్ డీపీ

**- ప్రధాన శిక్షకులుగా పాల్గొన్న ఐఐటీ మద్రాసు, మహీంద్రా విశ్వవిద్యాలయాల ఆచార్యులు**

**పటాన్ చెరు** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరా బాదులో కంప్యూటర్ ఆర్గనైజేషన్, ఆర్కిటెక్చర్ పై నిర్వహించిన వారం రోజుల అధ్యాపక వికాస కార్యక్రమం (ఎఫ్ డీపీ) విజయవంతంగా ముగిసింది.స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని కంప్యూటర్ సైన్స్, కృత్రిమ మేధస్సు-డేటా సైన్స్ (ఏఐ&డీఎస్) విభాగాలు సంయుక్తంగా ఈ ఎఫ్డీపీని హైబ్రిడ్ విధానం (ఆన్ లైన్, ఆఫ్ లైన్)లో నిర్వహించి, గీతం మూడు ప్రాంగణాల ఆచార్యులకు తగిన మార్గనిర్దేశనం చేశారు. ఐఐటీ మద్రాసు ప్రొఫెసర్ మధు ముత్యం, మహీంద్రా విశ్వవిద్యాలయం నుంచి డాక్టర్ భార్గవ రాజారాం, డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆలపాటి వంటి ప్రముఖ నిపుణులు (రిసోర్స్ పర్సన్లు) విస్తృత శ్రేణి అంశాలను వారికి విశదీకరించారు. వీటిలో హార్డ్ వేర్ ఫండమెంటల్స్, మెయిన్ మెమరీ ఆర్కిటెక్చర్, ఇన్ స్ట్రక్షన్-లెవల్ ప్యారలలిజం, క్యాచి మేనేజ్మెంట్, సిస్టమ్ ఆప్టిమైజేషన్ టెక్నిక్ వంటివి ఉన్నాయి. వాటిపై లోతైన అవగాహన ఏర్పడేలా అభ్యాస అనుభవాన్ని గీతం అధ్యాపకులలో వారు మెరుగుపరిచారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.రామశాస్త్రి, సీఎస్ఈ డీన్ ప్రొఫెసర్ అరుణ్ కుమార్, అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ శాంతి చిలుకూరి, సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా, ఏఐ%డ%డీఎస్ విభాగాధిపతి ప్రొఫెసర్ వి.శిరీష నేతృత్వంలో, డాక్టర్ యు. శ్రీనివాసరావు, శ్రీసౌమ్యల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు. ఈ వారం రోజుల అధ్యాపక వికాస




కార్యక్రమంలో గీతం హైదరాబాదు, బెంగళూరు, విశాఖపట్నం ప్రాంగణాలలోని 70 మంది అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇది ఆయా ప్రాంగణాల మధ్య సమన్వయ సహకారాలతో పాటు విద్యాభివృద్ధిని కూడా పెంపొందించింది అనడంలో అతిశయోక్తి లేదు.

# ప్రజలకు ఉచితంగా వైద్యం అందించడం ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రభుత్వాల కనీస బాధ్యత...

**హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సందర్శనలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**

నిరుపేదలకు పూర్తిగా ఉచితంగా వైద్యం అందించడం ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రభుత్వాల కనీస బాధ్యతని , ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో నాణ్యమైన వైద్యం అందించినప్పుడే సర్కార్ ధావాఖానాలపై లపై నమ్మకం ఏర్పడుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం రోజున హుజురాబాద్ పట్టణ బిజెపి శ్రేణులతో కలిసి స్థానిక ప్రభుత్వాసుపత్రిని గంగాడి కృష్ణారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల పై, రోగుల సమస్యల గురించి ఆయన ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రి సిబ్బంది, వైద్యులను కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ ప్రజల ఆరోగ్య భద్రత పట్ల నిర్లక్ష్యం చూపుతుందన్నారు. ముఖ్యంగా నిరుపేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్య సదుపాయాలు అందే పరిస్థితి లేదని ఆరోపించారు, పలు వైద్య విభాగాల సేవలు అరకొరగా అందే దుస్థితి లు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలు సరిగా లభించకపోవడంతో, నిరుపేద ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి వైద్యం కోసం భూములు , ఇల్లు , వాకిలి అమ్ముకునే పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ప్రజలకు ప్రభుత్వాసుపత్రిలో, అన్ని రకాల వైద్య సేవల తో నాణ్యమైన వైద్యం అందించడానికి రాష్ట్ర



ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాసుపత్రులలో మౌలిక వసతుల కల్పన కోసం తగిన చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా హుజురాబాద్ ప్రధాన ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు లభించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇక్కడి ఆసుపత్రిలో రోగులు పలు వైద్య సేవల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులను నమ్ముకుని వస్తున్న ప్రజలకు, రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్య భద్రత కోసం పెద్దపీట వేసిందని,ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆరోగ్య భద్రత కోసం ఆలోచించి తగిన నిర్ణయాలు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి హుజురా బాద్ బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి





ప్రభాకర్ జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ రావుల వేణు మాజీ కౌన్సిలర్ పైళ్ల వెంకటరెడ్డి మహిళా మోర్చా అధ్యక్షురాలు ఓడ్నాల చంద్రిక బిజెపి సీనియర్ నాయకులు ఎంసా ని శశిధర్ తిప్పబత్తిని రాజు సబ్బని రమేష్ యల సంజీవరెడ్డి అంకతీ వాసు వడ్నాల విజయ్ గంట సంపత్ కొల్లిపాక వెంకటేష్ పోతుల సంజీవ్ బోరగాల సారయ్య వృత్తిక్ దేవేంద్ర మాధవి బూత్ అధ్యక్షులు ఆవుల సదయ్య గుడిపాటి కొండల్ రెడ్డి యాట రాజేష్ కన్నా క్యాష్ వెంకటేష్ గుర్రం సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మోడీ ఎన్నికల్లో గెలిచి ప్రధాని అయితే దేశ ప్రజల మనసు గెలుచుకున్న గొప్ప నేత ఓవైసి

**దళిత, ముస్లిం ఓట్లను చీల్చి ఎంఐఎం గెలవకుండా కుట్రలు చేసి..బిజెపికి లాభం చేస్తున్న బల్దియా అధికారులు**
**ఎంఐఎంను కరీంనగర్లో బలోపేతం చేద్దాం..బల్దియాపై పట్టు నిలుపుకుంటాం**
**మేయర్ ఎంపికలో ఎంఐఎందే కీ రోల్ ఈద్ మిలాప్ లో ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్**

**కరీంనగర్, జూన్ 10:-**ఎన్నికల్లో గెలిచి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయితే దేశ ప్రజల ఆత్మాభిమానాన్ని చూడమని వారి మనసులు గెలుచుకొని చెరగని ముద్ర వేసుకున్న గొప్ప నేత అసదుద్దీన్ ఒవైసీ అని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. సోమవారం రాత్రి ఎంఐఎం పార్టీ కార్యాలయంలో బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈద్ మిలాద్ కార్యక్రమంలో గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ కరీంనగర్ పట్టణంలో కొంతమంది మున్సిపల్ అధికారులు బిజెపి పార్టీ నాయకులకు అడుగులకు, మడుగులు ఒత్తుతూ డివిజన్ల డీలిమిటేషన్ ప్రక్రియ అశాస్త్రీయంగా చేశారని మండిపడ్డారు. ఇందులో బిజెపి నాయకులు కీలకంగా వ్యవహరించి కావాలని ఎంఐఎంపై విమర్శలు చేసి దొంగే దొంగ అన్నట్లు వారి వ్యవహార శైలిఉందని దుయ్యబట్టారు. ఎంఐఎంపై ఆరోపణలు ప్రెస్ మీట్ పెట్టి చెప్పినప్పుడే ప్రజలకు అర్థమైందన్నారు. కొంతమంది మున్సిపల్ అధికారులు దళితులు, ముస్లింల మెజారిటీ ఓట్లను చీల్చి మున్సిపల్ కార్పొరేషన్ లో ఎంఐఎం పార్టీ గెలవకుండా కుట్రలు చేశారని ఆరోపించారు. ఇదే డివిజన్ల డీలిమిటేషన్ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ ఎందుకు నోరు మెదపలేకపోతుందని ప్రశ్నించారు. బిజెపి, బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలకు సంబంధించిన అభ్యంతరాలను ఎందుకు పరిగణలోకి తీసుకోకుండా తాత్సారం చేస్తున్నారని విమర్శించారు. డీలిమిటేషన్ ప్రక్రియను పాత పద్ధతిలో ఉంచేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దళిత, ముస్లింలను అణగదొక్కాలని ప్రయత్నం చేస్తే ఆ అధికారులకు రాబోయే రోజుల్లో భంగపాటు తప్పదన్నారు. డీ లిమిటేషన్ ప్రక్రియను అశాస్త్రీయంగా, అసంబద్ధంగా చేసిన అధికారులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని, గుర్తింపు పొందిన ఏజెన్సీకి బాధ్యతలు అప్పగించి డీలిమిటేషన్ ప్రక్రియను తిరిగి మరొక్కసారి చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన బిజెపి రాజకీయ లబ్ధి కోసం అధికారులను మచ్చిక చేసుకొని ప్రాకులాడిన ఎంఐఎం పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచి నిలుస్తుందన్నారు. బల్దియాలో తన పట్టు నిలుపుకుంటుందన్నారు. ఎంఐఎం పార్టీని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో నిర్మాణ పరంగా, సంస్థాగతంగా మరింత




రెట్టింపుగా బలోపేతం చేద్దామని, కరీంనగర్ బల్దియా పై ఆకుపచ్చ జెండా ఎగురవేయడానికి యువకులు, ప్రజలు స్వచ్ఛందంగా కంకణం కట్టుకొని ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎంఐఎం పార్టీ ఏరాజకీయ పార్టీతో పొత్తు పెట్టుకోకుండా 25 స్థానాల్లో పోటీ చేయబోతుందని, మెజార్టీ స్థానాల్లో గెలిచి, మేయర్ ఎంపికలో హీరో ఎంఐఎం పార్టీ పోషించబోతుందన్నారు. గడచిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు, ఓటములను నిర్ణయించే నిర్ణయాత్మక శక్తిగా ఎదిగిన ఎంఐఎం పార్టీ, రాబోయే 2028 అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీని నిర్మాణ పరంగా, సంస్థగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా తమ అధినేత భారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు పనిచేస్తుందని చెప్పారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కార్పొరేటర్ టికెట్లు అధిష్ఠానం మాత్రమే నిర్ణయిస్తుందని వెల్లడించారు. ఎవరికి టికెట్లు వస్తాయి అనే సందేహాలు తలెత్తుతున్నాయని అందరి అనుమానాలను నివృత్తి చేయడానికి గులాం అహ్మద్ ఈ సమాధానం ఇచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ ఎంఐఎం నాయకులు సయ్యద్ బర్కత్ అలీ, హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాదిరి యూసుఫ్, ఖమరుద్దీన్, ఆతిన, ఖాజా, ఇబ్రహీం, మాజీ కార్పొరేటర్లు అఖిల్ ఫిరోజ్, షర్ఫుద్దీన్, నాయకులు అలీబాబా, అజర్, అన్నేమల్ల సురేశ్, సుధాకర్, బాలరాజు, శంకర్ బాబు, సాజిద్, అసిమ్, మాజిద్ హుస్సేన్, అబ్దుల్లా ఖాన్, షాకిర్ నహ్దా, ఇంతియాజ్ సుల్తాన్ మిర్జా తదితరులు పాల్గొన్నారు.

## గంజి నీళ్లు పారబోస్తున్నారా..? ఇలా వాడితే ఒత్తైన జుట్టు మీ సొంతం..! ట్రై చేయండి..



గంజి అప్లై చేసుకుంటే జుట్టు పొడిబారకుండా ఉంటుంది.జుట్టు చిక్కులు పడకుండా మృదువు గా ఉండేందుకు రైస్ వాటర్ ఉపయోగపడుతుంది. జుట్టు మృదువుగా మారడంతో ఈజీగా స్టైల్ చేసుకోవచ్చు. రైస్ మీ జుట్టుకు కండీషనర్లా కూడా పని చేస్తుంది. ఇది జుట్టును ఆరోగ్యాన్ని కాపాడి మృదువుగా మారుస్తుంది.అన్నం వండిన తరువాత వచ్చే గంజితో అనేక లాభాలు న్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ రైస్ వాటర్ ఆరోగ్యానికి మాత్రమే కాదు.. అందానికి, జుట్టు సంరక్షణకు కూడా ఉపయోగపడుతుందని చెబుతున్నారు. గంజిలో అమైనో ఆమ్లాలు, విటమిన్లు అధికంగా ఉంటాయి. ఈ రైస్ వాటర్ను జుట్టుకు అప్లై చేయడం వల్ల పెరుగుదలను వేగవంతం చేస్తుంది. గంజి నీళ్లలో ఉండే యాంటీఆక్సిడెంట్లు తల చర్మాన్ని శుభ్రంగా ఉంచుతాయి. గంజి నీళ్లు స్కాల్ప్పై ఉండే మలినాలను తొలగించడంలో సమర్థవంతంగా పనిచేస్తాయి. రెగ్యులర్గా రైస్ వాటర్ను ఉపయోగించడం వల్ల జుట్టు మెరుస్తుంది. నల్లని నిగారించే జుట్టు కోసం తరుచూ గంజిని అప్లై చేసుకోవచ్చు అంటున్నారు నిపుణులు. బియ్యం నీళ్లలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు తలపై దురద, డ్రై స్కాల్ప్ సమస్యలను తగ్గిస్తాయి. దీంట్లో విటమిన్లుంటాయి. ఇవి జుట్టును మాయిశ్చరైజ్ చేస్తాయి. సిల్కీగా, ఆరోగ్యంగా తయారు చేస్తాయి. మాడు దురదతో పాటూ చుండ్రు కూడా తగ్గిస్తుంది. సీబమ్ ఉత్పత్తిని నియంత్రించి మాడు పొడిబారకుండా మరీ జిడ్డుగా కాకుండా చేస్తుంది. బియ్యం నీళ్లలో ఉండే స్టార్చ్ వల్ల పేల సమస్య కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు.రైస్ వాటర్ లో ఉండే ఇనాసిటోల్ జుట్టు రాలడాన్ని తగ్గించి కుదుళ్లను బలంగా తయారు చేస్తుంది. గంజి నీళ్లు జుట్టులో తేమ పోకుండా చూసుకుంటాయి. గంజి అప్లై చేసుకుంటే జుట్టు పొడిబారకుండా ఉంటుంది. జుట్టు చిక్కులు పడకుండా మృదువుగా ఉండేందుకు రైస్ వాటర్ ఉపయోగపడుతుంది. జుట్టు మృదువుగా మారడంతో ఈజీగా స్టైల్ చేసుకోవచ్చు. రైస్ మీ జుట్టుకు కండీషనర్లా కూడా పనిచేస్తుంది. ఇది జుట్టును ఆరోగ్యాన్ని కాపాడి మృదువుగా మారుస్తుంది.

## ఆకుపచ్చ యాపిల్ తింటే శరీరానికి ఏమవుతుందో తెలుసా..?



అలాంటి సమస్యలున్న వారికి వరం!ఇవి ఊపిరితిత్తులు, ప్యాంక్రియాటిక్, కొలన్ క్యాన్సర్స్ని దూరం చేస్తాయి. ముఖ్యంగా గ్రీన్ ఆపిల్స్లోని పీల్లో యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి లివర్, కొలన్ క్యాన్సర్ సెల్స్ని తగ్గిస్తాయి. గ్రీన్ యాపిల్స్ లో ఉండే పీచు ఎక్కువగా తిన్న భావనను తగ్గిస్తుంది.ఇది బరువు తగ్గడంలో సహాయ పడుతుంది. గ్రీన్ యాపిల్ రసం ఉబ్బసం వచ్చే వారికి మంచి రెమిడీ.గ్రీన్ యాపిల్ జీర్ణ ప్రక్రియను మెరుగుపరుస్తుంది. పేగు కదలికలను నియంత్రిస్తుంది, జీవక్రియను పెంచుతుంది. దీని చర్మంలో చాలా ఫైబర్ ఉంటుంది. పేగులు, జీర్ణవ్యవస్థ శుభ్రం చేస్తుంది. రక్తంలో ఆక్సిజన్ స్థాయిలను పెంచుతుంది. జింక్ -రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సీజనల్ జబ్బులు రాకుండా కాపాడుతుంది. ఎముకలను ఇది ఆరోగ్యంగా బలపరుస్తుంది. చర్మ క్యాన్సర్ను నివారిస్తుంది, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది థైరాయిడ్ గ్రంథి పనితీరును కూడా నియం త్రిస్తుంది.గ్రీన్ యాపిల్స్ లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఇన్ఫ్లమేషన్ తగ్గించి గుండె జబ్బులు రాకుండా కాపాడతాయి. గ్రీన్ యాపిల్స్లో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గ్రీన్ యాపిల్స్ లో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది మెదడు కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది. జ్ఞాపకశక్తి కోల్పోవడం, చిత్తవైకల్యం ప్రమాదాన్ని తగ్గిస్తుంది.గ్రీన్ ఆపిల్స్లో ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవి ఊపిరితిత్తులు, ప్యాంక్రియాటిక్, కొలన్ క్యాన్సర్స్ని దూరం చేస్తాయి. ముఖ్యంగా గ్రీన్ ఆపిల్స్లోని పీల్లో యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి లివర్, కొలన్ క్యాన్సర్ సెల్స్ని తగ్గిస్తాయి. గ్రీన్ యాపిల్స్ లో ఉండే పీచు ఎక్కువగా తిన్న భావనను తగ్గిస్తుంది. ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది. గ్రీన్ యాపిల్ రసం ఉబ్బసం వచ్చే వారికి మంచి రెమిడీ.

## పోషక ఖజానా పర్పుల్ క్యాబేజీ..పవర్ ఫుల్ ప్రయోజనాలు తెలిస్తే..



పర్పుల్ క్యాబేజీలోని ఫైబర్ మంచి కొలెస్ట్రాల్ పెంచి చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది. కళ్ళ ఆరోగ్యానికి పర్పుల్ క్యాబేజీ చాలా మంచిది. కంటి చూపు మెరుగుపరచడమే కాకుండా, కంటిశుక్లం రాకుండా కూడా ఇది సహాయ పడుతుంది. విటమిన్ సి ఎక్కువగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పర్పుల్ క్యాబేజీలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. క్యాలరీలు తక్కువగా ఉండటం వల్ల శరీర బరువు తగ్గించడానికి ఇది తినడం మంచిది. ఫైబర్, ప్రోటీన్, విటమిన్ సి, కె, ఎ, ఫోలేట్, పొటాషియం, కాల్షియం, ఐరన్, కార్బోహైడ్రేట్, మెగ్నీషియం వంటివి పర్పుల్ క్యాబేజీలో ఉంటాయి. పోషకాలు నిండిన పర్పుల్ క్యాబేజీలో యాంటీఆక్సిడెంట్లు, అవసరమైన విటమిన్లు ఉంటాయి. ఇది రక్తపోటును నియంత్రించి గుండె జబ్బులను తగ్గిస్తుంది.ప్రతి సీజన్లో వచ్చే ప్రత్యేక కూరగాయలలో క్యాబేజీ ఒకటి. ఇది ఆరోగ్యానికి ఔషధ నిధిలా పనిచేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అయితే, దాదాపు అందరూ ఆకుపచ్చ క్యాబేజీని ఎక్కువగా తింటూ ఉంటారు. కానీ, చాలా తక్కువ మందికి మాత్రమే ఊదా రంగు క్యాబేజీ, దాని ఉపయోగాల గురించి తెలిసి ఉంటుంది. కానీ, ఇందులో పొటాషియం, విటమిన్ ఎ, విటమిన్ సి మరియు ఐరన్ వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది బరువు తగ్గడం నుండి ఆర్థరైటిస్, అల్సర్ల వరకు సమస్యలలో ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.పర్పుల్ క్యాబేజీలో ఉండే విటమిన్ సి, కె, కాల్షియం ఎముకల ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పర్పుల్ క్యాబేజీలోని ఫైబర్ మంచి కొలెస్ట్రాల్ పెంచి చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది. కళ్ళ ఆరోగ్యానికి పర్పుల్ క్యాబేజీ చాలా మంచిది. కంటి చూపు మెరుగుపరచడమే కాకుండా, కంటిశుక్లం రాకుండా కూడా ఇది సహాయపడుతుంది. విటమిన్ సి ఎక్కువగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పర్పుల్ క్యాబేజీలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

## మ్యాంగో జ్యూస్ - పాలు కలిపి ఎందుకు తాగకూడదు.. అసలు కారణం ఇదే!


తాజా మామిడి పండ్లను పాలలో కలపడానికి బదులుగా, వాటిని విడిగా తాగడం మంచిది. మీరు మామిడి మిల్క్షేక్ తాగాలని కోరుకుంటే, మామిడి పండినది, తీపిగా ఉందని, పాలు ఉడకబెట్టి చల్లబరిచినట్లు లేదా బాదం లేదా వోట్ పాలు వంటివి తయారు..వేసవి కాలంలో మార్కెట్లో మామిడి షేక్ అమ్మకాలు ప్రారంభమవుతాయి. మామిడి షేక్ త్రాగడానికి చాలా రుచి కరంగా ఉంటుంది. కానీ దానిని తాగడం మీ ఆరోగ్యానికి అస్సలు మంచిది కాదు. ఆయుర్వేదం ప్రకారం.. పాలు, మామిడి కలిపి తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం అంటున్నారు ఆయుర్వేద నిపుణులు. మామిడి అనేది సహజ చక్కెర, ఫైబర్ కలిగిన తీపి, గుజ్జులాంటి పండు. అయితే పాలు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం తీసుకునే జంతువుల ఆధారిత ఉత్పత్తి.కలిపి తీసుకుంటే ఈ కలయిక జీర్ణక్రియలో సమస్యలను కలిగిస్తుంది.మరి పాలు, మామిడిని ఎందుకు కలిపి తినకూడదో తెలుసుకుందాం.మామిడితో సహా కొన్ని పండ్లతో పాలు కలపడం వల్ల టాక్సిన్లు ఏర్పడతాయని ఆయుర్వేదం హెచ్చరిస్తుంది. మామిడితో సహా కొన్ని పండ్లతో పాలు కలపడం వల్ల ప్రమాదం ఏర్పడుతుందని ఆయుర్వేదం హెచ్చరిస్తుంది. శరీరంలో రోగనిరోధక శక్తి తగ్గుతుందని,చర్మ సమస్యలు,జీవక్రియ మందగించడానికి దోహదం చేస్తుందని చెబుతున్నారు. చర్మ సమస్యలు: మామిడి, పాలు కలిపి తీసుకోవడం వల్ల చర్మ సమస్యలు వస్తాయి. మామిడి, పాలు కలిపి తీసుకోవడం వల్ల మొటిమలు, దద్దుర్లు అలెర్జీలు వంటి చర్మ సమస్యలు వస్తాయి

# కేంద్ర విద్య శాఖ మంత్రిని కలిసిన మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్



**వర్ధన్నపేట ప్రతినిధి: జూన్ 10**
11 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా హైదరాబాద్ నాంపల్లి లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విచ్చేసిన సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి ఆహ్వానించిన వరంగల్ జిల్లా వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా బిజెపి అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎంపీలు, రాష్ట్ర పదాధికారులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు



**గుర్రంపోడు :జూన్ 11,**
బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం బీసీ యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలో కేక్ కట్ చేసిన అనంతరం వృద్ధులకు, యాచకులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అణగారిన వర్గాల అభివృద్ధి కోసం నిత్య శ్రామికుడై అలుపెరుగని పోరాటం చేస్తున్న బహుజన సూర్యుడు – బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని మనసారా ప్రార్థిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, పట్టణ అధ్యక్షుడు విశ్వాధుల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ ఛాంపియన్స్ స్కూల్ ని ప్రారంభించిన ఎస్సై పసుపులేటి మధు



**గుర్రంపోడు: జూన్ 10**
:నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలో నూతనంగా స్థాపించిన లిటిల్ ఛాంపియన్స్ స్కూల్ ని స్థానిక ఎస్సై పసుపులేటి మధు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక సదుపాయాలతో గ్రామీణ ప్రజలకు కార్పొరేట్ విద్యను అందుబాటులోకి తీసుకు వస్తున్న లిటిల్ ఛాంపియన్స్ వ్యవస్థాపకులు పిల్లి శ్రీనివాస్ ను అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో నైతిక విలువలతో ఉత్తమ విద్యను అందించడానికి సిద్ధంగా ఉన్నామని, తల్లితండ్రులు తమ పిల్లలను నమ్మకంతో మా పాఠశాలకు పంపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యులు స్వామి, ఉపేందర్, నవీన్, హరీష్, నరేష్, చంద్రకళ,రమాదేవి, జోష్న, మంజుల, సుభి, సాక్షి పరిమళ, జీని,గ్రామ పెద్దలు జాల యాదయ్య,తగుళ్ల యాదయ్య, కురాకుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ 11 సంవత్సరాల పరిపాలన పూర్తి చేసిన సందర్భంగా మొక్కలు నాటడం జరిగింది



**ఓదెల: జూన్ 10** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి ఆదేశాల మేరకు, ఓదెల మండలంలోని ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా, ఓదెల మండలంలో మల్లికార్జున స్వామి దేవాలయం నందు అలాగే పోచమ్మ తల్లి దేవాలయం దగ్గర మొక్కలు నాటడం జరిగింది. కార్యక్రమానికి ఇన్చార్జిగా పెద్దపల్లి బిజెపి సీనియర్ నాయకు లు క్రాంతి రావడం జరిగింది .బిజెపి బిజెవైఎం నాయకులు పాల్గొనడం జరిగింది. బీజేవైఎం పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి పుల్లూరి పృథ్వీరాజ్, దాత రాకేష్,అనిల్ రావు, కుమార్ స్వామి, కారంగుల నవీన్,ఆది సతీష్, బిక్షపతి,తుడిరాజేందర్, సత్యనారాయణ,ముత్యాల సంతోష్, లింగాల గోపాల్ రెడ్డి, చర్లపల్లి రాజు,రామినేని రాజేంద్రప్రసాద్,గతం సాయి,తదితరులు పాల్గొనడం జరిగింది.


# పేకాట సావరం పై దాడి

**8 మందిని అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న సిర్పూర్ (టి)ఎస్.ఐ కమలాకర్**



**సిర్పూర్ టౌన్:జూన్10,**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలో టోకిని గ్రామ శివారులో ఉన్న వ్యవ సాయ భూమిలోని షెడ్ లో పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులో తీసుకున్న పోలీసులు.సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కమలాకర్ తెలిపిన వివరాల ప్రకారం పేకాట ఆడుతున్నారని అందిన పక్క సమాచారం తో పోలీస్ సిబ్బందితో కలిసి రైడ్ చేసిన ఎస్ఐ కమలాకర్. 25,100,నగదు తోపాటు 8 చరవాణులు,9 చైర్లు,వాటర్ క్యాన్,రెండు జతల ప్లే కార్డులు,నాలుగు ద్విచక్ర వాహనాలు,స్వాధీ నం చేసుకొని ఒడ్డేటి నానయ్య,సర్వజిత్ మండల్,బేతం శ్రీనివాస్,మూట తిరుపతి,కారం రాజన్న,గాడి సంతోష్,డోంగ్రి నితిన్,ఒడ్డేటి శ్రీకాంత్, అనే ఎనిమిది మంది పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కమలాకర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్సై కమలాకర్ తో పాటు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నీటి సంపులో పడి మహిళ వృద్ధురాలు మృతి



**కల్వకుర్తి:జూన్10,** కల్వకుర్తి పట్టణంలోని 08వ వార్డు సుభాష్ నగర్ కాలనీ కి చెందిన రుద్రాక్ష బాలమ్మ(65) అనే మహిళా వృద్ధురాలు మంగళవారం ఉదయం ఇంటి నీటి సంపులో పడి మృతి చెందింది 20వ వార్డు లో ఉండే బాలమ్మ కూతురు ఇంటి నుండి సోమవారం సుభాష్ నగర్ లో ఉన్న ఆమె ఇంటికి చేరుకుంది. మంగళవారం ఉదయం నీళ్ల సంపూ లో పడినట్టు తెలుస్తోంది. బాలమ్మ కూతురు, కొడుకు తల్లి కనిపియట్లేదు అని ఇరుగు పొరుగు వారిని అడుగుతూ,పట్టణం అంత తిరిగి వచ్చారని తెలిపారు. ఇంటి వద్ద ఉన్న సీసీ కెమెరా ను గమనించి చూడగా సంపు పక్కన తిరుగుతూ కనిపించినట్టు ఉందని, సంపులో పడి నట్టు సీసీ కెమెరాలో గుర్తించి, బాలమ్మ మృతదేహాన్ని ఉదయం 11 గంటల సమయంలో సంపులో నుంచి బయటకు తీశారు. మృతురాలి కి ముగ్గురు కొడుకులు, ముగ్గురు కూతుర్లు ఉన్నారని, అయితే ఇద్దరు కొడుకులు మృతి చెందారని స్థానికులు తెలిపారు..

# పోయిన ప్రాణాలు తెచ్చి ఇవ్వగలరా ? : శీతల రోషపతి

**హుజుర్నగర్ : జూన్ 10,** :క్రికెట్ మ్యాచ్ లు, బోలె బాబాల ప్రదర్శనలు, సినిమా వేడుకలు ఇలాంటి ఎన్నో సందర్భాలలో మన భారతదేశంలో జనం భారీగా కదలిక వచ్చే ప్రదేశాలకు చట్టపరంగా అనుమతులు ఇవ్వడం ప్రభుత్వ అధికారుల బాధ్యత. ప్రాణాలు పోయిన తర్వాత హడావుడి చేసే ప్రభుత్వాలు ప్రాణాలను తెచ్చి ఇవ్వగలరా? అని టిఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి ఆవేదన వ్యక్తం చేశారు. హుజూర్నగర్ లో గ్రామీణ హామాలీల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత సంవత్సరం జూలై నెలలో బోలె బాబా ఆయన తొక్కిన మట్టి కోసం ఆయన పాదం తాకిన దూళి కోసం భక్తులు ఆరాటపడుతూ తొక్కిసలాటలో దాదాపు 121 మంది మృతి చెందిన బాబా అడ్రస్ లేదు ఆయనకి క్లీన్ చిట్టి ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం పనికిరాని బోలె బాబా ఒక్కరికైన ప్రాణంపోయగలడా? అని ప్రాణాలు కోల్పోయిన కుటుంబ



సభ్యులు అడుగుతున్నారని అన్నారు. క్రికెటర్ లోని క్రికెటర్ ఆటగాళ్లని సినిమా హీరోలని బాబాల్ని కాపాడే ప్రభుత్వాలు ప్రజలకి ప్రాణం పోయగలరా?ఒకసారి ఆలోచించాలని, ఇప్పటి కైనా చట్టపరంగా పర్మిషన్ ఇచ్చే పోలీస్ వ్యవస్థ పై ప్రభుత్వం ఎలాంటి ఒత్తిడి తెచ్చిన పర్మిషన్ ఇవ్వకుండా సామర్థ్యం గుర్తించి పరిమిషన్ ఇవ్వాలని ప్రజల ప్రాణాలను కాపాడాలని ఇలాంటి దుర్ఘటనలు భవిష్యత్తులో జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గ్రామీణ హమాలీల కు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని వీరికి 55 సంవత్సరాల దాటిన ప్రతి ఒక్కరికి నెలకి ?5000/- పెన్షన్ ఇవ్వాలని, అర్హులైన హమాలీలకి ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇంటిని ఇవ్వాలని ప్రభుత్వ అన్ని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు జరిగే జూలై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి నాయకుడు గుండె బోయిన వెంకన్న యాదవ్, హమాలి యూనియన్ నాయకులు శంభయ్య,మట్టయ్య రామ య్య, వెంకటేశ్వర్లు, సైదులు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ డాక్టరేట్ పొందిన కమలాకర్ కు సన్మానం

**సిర్పూర్ (టి) జూన్ 10,**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పుర్ (టి) మండల కేంద్రంలో ఇటీవలే గౌరవ డాక్టరేట్ పొందిన సమాచార హక్కు రక్షణ చట్టం 2005 రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్ ను ఆర్టీఐ,లైవ్ న్యూస్, సమాచార హక్కు రక్షణ చట్టం- 2005 సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా అధ్యక్షులు కబీర్, జిల్లా కోశాధికారి ఖుర్షీద్ హుస్సేన్ మాట్లాడుతూ సామాజిక రంగంలో గౌరవ డాక్టరేట్ పొందడం అభినందనీయమన్నారు. సమాజానికి సేవ చేయడం ద్వారా గుర్తింపు దానంతట అదే వస్తుంది అనడానికి కమలాకర్ నిదర్శనం అని అన్నారు. నిరంతరం గ్రామస్థాయి వరకు కమలాకర్ సమాచార హక్కు చట్టంపై, మానవ హక్కుల పై, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై, చట్టాలపై మరియు సైబర్ మోసాలపై నిరంతరం ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. నేటి యువకులకు విద్యార్థులకు సేవా కార్యక్రమాలు ఆదర్శమని అన్నారు. సమాజం కొరకు కష్టపడే వ్యక్తికి సరియైన గుర్తింపు డాక్టరేట్‌తో రావడం జిల్లా కమిటీ సభ్యులందరికీ సంతోషకరమని అన్నారు. మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ ముబారక్ హుస్సేన్, అవినాష్, జియా హుస్సేన్, తబారక్ హుస్సేన్, సజ్జద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ సిద్ధి వినాయక క్లినిక్ తడ్కల్ లో సంతాన సాఫల్యత ఉచిత వైద్య శిబిరం

**డాక్టర్ ఆదుముల్లా శృతి సింధనూరి**

**సంగారెడ్డి,కంగ్టి,జున్ 10** :సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలోని శ్రీ సిద్ధి వినాయక క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత సంతాన సాఫల్యత శిబిరాన్ని డాక్టర్ అదుముల్లా శృతి సిందునూరిమంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మహిళలలో అధికంగా పీరియడ్స్ ప్రాబ్లం, పౌష్టిక ఆహారాన్ని తీసుకోకపోవడం, అధికంగా బరువు ఎత్తడం వల్ల సంతానం కాకపోవడానికి ముఖ్య కారణాలని అన్నారు. పురుషులు అధికంగా మందు పిచికారి



చేయడం వల్ల మందు చల్లడం వల్ల, శుక్రకణాల లోపం వల్ల లైంగిక సంబంధాన్ని సరియైన కలవవలసిన రోజుల్లో కలవక పోవడంతో సంతాన సాఫల్యత సాధించకపోవడానికి ముఖ్య కారణాలని అన్నారు. సంతాన సాఫల్యత చేకూరాలంటే స్త్రీ పురుషులు వైద్య పరీక్షలు చేయించుకోవలసి వస్తుందని అన్నారు. పరీక్షలు నిర్వహించిన పిమ్మట వైద్యుల సలహాలు సూచనలతో మందు మాత్రలు స్వీకరించినట్లయితే సంతాన సాఫల్యత పొందవచ్చని అన్నారు.సంతాన సాఫల్యత అవగాహన కోసం ప్రతి 3 నెలలకి ఒకసారి ఉచిత వైద్య శిబిరం శ్రీ సిద్ధి వినాయక క్లినిక్ నందు నిర్వహిస్తామని అన్నారు వారితో పాటు క్లినిక్ యాజమాన్యం, సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు

# శరీర దారుఢ్యానికి, మానసికోల్లాసానికి కరాటే శిక్షణ అవసరం: రాజ్ కుమార్ రెడ్డి

**విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి**
**కరాటే, కిక్ బాక్సింగ్ విద్యార్థులకు బెల్టులు, మెడల్స్, షీల్డుల అందజేత**

**ఎల్బీనగర్:10 జూన్** శరీర దారుఢ్యానికి, మానసికో ల్లాసానికి కరాటే శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. యొద్ద గోజురియు స్పోర్ట్స్ కరాటే డు ఆర్గనైజేషన్ ఇండియా మాస్టర్ తీగల శ్రీనివాస్, కిక్ బాక్సింగ్ కోచ్ అరుణ్ సింగ్ ఆధ్వర్యంలో కరాటే, కిక్ బాక్సింగ్ విభాగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ విద్యార్థులకు మంగళవారం ఉదయం హైదరాబాద్ ఎల్బీనగర్ లో బెల్టుల ప్రదానోత్సవాన్ని ఏర్పాటు చేశారు. బెల్టుల ప్రదానోత్సవానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు బెల్టుల ప్రదానం చేయడంతో పాటు మెడల్స్, షీల్డ్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు చదువుతో పాటు క్రీడారంగంలో రాణించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. కరాటే, కిక్ బాక్సింగ్ విభాగాల్లో విద్యార్థినీ విద్యార్థులకు మాస్టర్లు మంచి తర్ఫీదును ఇస్తున్నారని మాసర్ శ్రీనివాస్, కోచ్ అరుణ్ సింగ్ లను అభినందించారు. అంతకుముందు రాజ్ కుమార్ రెడ్డిని మాస్టర్లు శాలువలతో సత్కరించి, షీల్డ్ ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో కోచ్



కార్తీక్, కిక్ బాక్సింగ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దేవేందర్, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, మాస్టర్లు పాల్గొన్నారు.

# 7వ రోజు కు చేరుకున్న ధర్నా.. దిందా రైతులకు మద్దతుగా జర్నలిస్ట్ సూరన్న...

**రైతులు సాగు చేస్తున్న భూములు ఫారెస్ట్ అధికారులు తప్పుడు నివేదికలతోస్వాధీనంచేసుకుంటమంటువేధింపులు..**
**ఫారెస్ట్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నత అధికారులు వెంటనే పోడు భూముల సమస్య పరిస్కారం చేయాలని డిమాండ్,, సూరన్న..**

**చింతల మానేపల్లి:జూన్ 10** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్ నియోజకవర్గం చింతల మానేపల్లి మండలపరిధిలోని దిందా గ్రామ రైతులు గత 3నెలల నుండి ఫారెస్ట్ అధికారులు రైతులు 40సంవత్సరాలనుండి సాగుచేస్తున్న భూములు స్వాధీనం చేసుకుంటా మంటు తీవ్ర ఇబ్బందులు, వేధింపులకు గురిచేస్తునందున, రైతులందరు ఐక్యతతో గత 7రోజులనుండి దిందా గ్రామసమీపన కోనప్ప నిర్మాణం చేపట్టి పూర్తి చేస్తా మన్న హామీ తుంగలో తొక్కి బ్రిడ్జి పూర్తి చేయని బ్రిడ్జి వద్ద ధర్నా, నిరసన కార్యక్రమం చేస్తున్నాము. ఇట్టి రైతుల సమస్య సమాచారం తెలుసుకొని హుటాహుటిన హైదరాబాద్ నుండి దిందా రైతుల ధర్నా వద్దకు వచ్చి జర్నలిస్ట్ సూరన్న



రైతులకు ధైర్యం ఇచ్చారు. అధైర్యాపడకండి, నేనున్నానని, భూముల సమస్య పరిస్కారం అయ్యేంత వరకు పోరాడి హక్కులు సాధించుకుందామని భరోసా ఇచ్చారు. అనం తరం వారు మాట్లాడుతూ ఇది ప్రభుత్వం ప్రజా పాలన ప్రజల వద్దకు పాలన అంటూ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సభలలో సాగుచేసే భూములలో ఫారెస్ట్ అధికారులు వెళ్లి రైతులను ఇబ్బందులు పెట్టద్దు అంటూ ఒక పక్కా ఫారెస్ట్ అధికారులు రాత్రింబవాళ్ళు భూముల చుట్టూ కంచెవేసి వేసి కాపు కాస్తూ సాగు చేసే భూములలో ట్రాక్టర్ నాగళ్ళు లతో వెళ్తే అడ్డుకుంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు మాట్లాడుతూ అధికారు లకు, ప్రజా ప్రతినిధులకు, మంత్రులకు, చెప్పిన పట్టించుకోవడం లేదని కంటి తడి పెడుతూ వాపోయారు. 2014వరకు పోడు భూములు మాత్రమే సాగుచేస్తామని,తర్వాత పొడుకొట్టిన భూము లు వదిలి పెడతమని తేల్చి చెప్పారు. ప్రాణా లైనా అర్పిస్తాం, భూములు ఎట్టి పరిస్థితిలో వదలం అంటూ నినాదాలు చేస్తూ డిమాండ్ చేశారు. సమస్య పరిస్కారం కానీ యెడల ఆందోళన కార్యక్రమం ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, రెవిన్యూ, ఫారెస్ట్ అధికారులు న్యాయం చేయాలని, ధర్నా నిరసన కార్యక్రమం రాత్రింబవాళ్ళు వంట వార్పు పోడు భూములలో చేస్తూ ఉంటున్నమని రాత్రి వేళలో అనుకోని ప్రమాదం ప్రాణ నష్టం జరిగిన ఫారెస్ట్ అధికారులు, ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలిఅని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాకు అవమానం

**కల్వకుర్తి:జూన్ 10,**
ల్వకుర్తి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాకు అవమానం జరిగింది. జాతీయ జెండా లో ఉన్న మూడు రంగుల త్రివర్ణ పతాకం చివరలో చినిగిపోయి ఉన్న కానీ అధికారులు మాత్రం జెండా వైపు కన్నెత్తి చూసే పరిస్థితి కనిపించడం లేదంటున్నారు పట్టణ ప్రజలు మున్సిపల్ కార్యాలయానికి రోజు అధికారులు, సిబ్బంది తరుచూ వస్తుంటారు.. అయితే రోజు జాతీయ జెండా రేప రేపలాడుతున్న తీరును చూస్తున్నారు కానీ, జెండా చినిగిపోయి ఉన్నదా లేదా అని మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు. జాతీయ జెండా అని ఆగస్ట్ 15, జనవరి 26 నాడు గౌరవించడం కాదు అని, భారత జాతీయ జెండాను ప్రతీ రోజు గౌరవించుకోవాలని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. దేశ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా జాతీయ పతాకానికి విలువ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కొందరు



# విపత్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మన్యం జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్.**

**పార్వతీపురం మన్యం జిల్లా : జూన్ 10, :** పార్వతీపురం మన్యం జిల్లా, విపత్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ తెలియజేశారు. విపత్తులు కారణంగా ప్రజలకు ఇటువంటి అవంతినియ్య సంఘటనలు, ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా, ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. నైరుతి రుతుపవనాలు రాక నేపథ్యంలో భారీ వర్షాలు, వరదలు సంభవిస్తే తక్షణమే రక్షణ చర్యలు తీసుకోవాలని , అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని, రెడ్ క్రాస్, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, విఏఓలు, అధికారులందరూ అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.



# రిషబ్ పంత్ భారీ సిక్సర్.. పగిలిన స్టేడియం పైకప్పు.



**లండన్ :** ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్ ఆడేందుకు టీమిండియా లండన్ చేరుకున్నది. గిల్ నేతృత్వంలోని భారత జట్టు ప్రాక్టీస్ కూడా మొదలుపెట్టింది. వైస్ కెప్టెన్ రిషబ్ పంత్. ప్రాక్టీస్‌లో భారీ సిక్సర్ కొట్టాడు. అతని పవర్ షాట్‌కు.. స్టేడియంలో పైకప్పు పగిలింది. వాషింగ్టన్ సుందర్ వేసిన బౌలింగ్‌లో.. రిషబ్ పంత్ భారీ షాట్ కొట్టాడు. బెకన్‌హమ్ స్టేడియంలో ఉన్న పైకప్పుకు రంధ్రం పడింది. ఇటీవల ముగిసిన ఐపీఎల్‌లో తన చివరి లీగ్ మ్యాచ్‌లో సెంచరీతో ఆకట్టుకున్న విషయం తెలిసిందే.ఇండియన్ టీమ్ ఇన్‌స్టా అకౌంట్‌లో గిల్, పంత్, బుమ్రా, సిరాజ్, జడేజా ప్రాక్టీస్ చేస్తున్న విజువల్స్ ఉన్నాయి. హెడ్ కోచ్ గౌతం గంభీర్.. ప్లేయర్లతో మాట్లాడుతున్న వీడియోలు కూడా ఉన్నాయి. గిల్, పంత్.. బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశారు. సిరాజ్, బుమ్రాలు .. బౌలింగ్ ప్రాక్టీస్ చేశారు. ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్.. ప్లేయర్లతో డ్రిల్ ప్రాక్టీస్ చేయించాడు. గిల్ బ్యాటింగ్.. బుమ్రా బౌలింగ్ సెషన్‌లో చాలా సేపు సాగింది.ఇంగ్లండ్‌తో జూన్ 21 నుంచి తొలి టెస్టు ప్రారంభంకానున్నది. లీడ్స్, బర్మింగ్‌హామ్, లార్డ్స్, ఓవల్, మాంచెస్టర్‌లో టెస్టు మ్యాచ్‌లు జరగనున్నాయి.

# గిల్‌కు మరో ప్రమోషన్.. అదృష్టం అంటే ఇదేనేమో




టీమిండియాకు ఆడటం చాలా మంది యువ క్రికెటర్ల కల. అలాంటిది భారత జట్టుకు సారథ్యం వహించే అవకాశం దక్కితే.. దాన్ని మించిన అదృష్టం ఉండదనే చెప్పాలి. అలాంటి లక్కే యంగ్ బ్యాటర్ శుబ్‌మన్ గిల్‌కు దక్కింది. మెన్ ఇన్ బ్లూలోకి ఎంట్రీ ఇచ్చిన కొద్ది కాలంలోనే తన స్థానాన్ని పదిలం చేసుకున్న గిల్.. ఇప్పుడు భారత టెస్ట్ టీమ్‌కు కెప్టెన్సీ వహించే స్థాయికి ఎదిగాడు. ఇంగ్లండ్‌తో జరిగే 5 టెస్టుల సిరీసే సారథిగా అతడికి మొదటి సవాల్ కానుంది. ఈ చాలెంజ్ కోసం గిల్ గట్టిగా రెడీ అవుతున్నాడు. ఇంగ్లీష్ జట్టును చిత్తు చేయాలని వ్యూహాలు పన్నుతున్నాడు. ఈ తరుణంలో అతడికి మరో జాక్‌పాట్ దక్కిందని తెలుస్తోంది. అదేంటో ఇప్పుడు చూద్దాం..భారత టెస్ట్ టీమ్‌కు సారథిగా ఎంపికైన గిల్‌ను వన్డేలకూ కెప్టెన్ చేయాలని బీసీసీఐ అనుకుంటోందట. 50 ఓవర్ల ఫార్మాట్‌కు ప్రస్తుతం రోహిత్ శర్మ సారథిగా ఉన్నాడు. 2027 వన్డే వరల్డ్ కప్‌లో పక్కా ఆడాలని హిట్‌మ్యాన్ భావిస్తున్నాడట. అయితే అప్పటికి అతడికి 40 ఏళ్లు నిండుతాయి. ఫామ్, ఫిట్‌నెస్ ఎంతవరకు సహకరిస్తాయో చెప్పలేం. కాబట్టి వన్డే పగ్గాలు గిల్‌కు అప్పగించాలని బోర్డు పెద్దలు భావిస్తున్నారట. మూడు ఫార్మాట్లకు మూడు వేర్వేరు సారథులు కాకుండా ఒకే కెప్టెన్ ఉండాలని సమాలోచనలు చేస్తున్నారట. టీ20 సారథిగా ఉన్న సూర్యకుమార్‌ను పొట్టి ప్రపంచ కప్-2026 పూర్తయ్యే వరకు కొనసాగించి.. ఆ తర్వాత గిల్‌ను నయా కెప్టెన్‌గా ప్రకటించాలని చూస్తున్నారట. ముందుగా వన్డే సారథ్యం, ఆ తర్వాత టీ20 పగ్గాల మార్పు చేయాలనేది బోర్డు ప్లాన్ అని సమాచారం.

# లేడీ అంపైర్‌తో వివాదం.. ఏంటి భయ్యా ఇలా చేశావ్!




టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కొత్త వివాదంలో ఇరుక్కున్నాడు. తమిళనాడు ప్రీమియర్ లీగ్-2025లో దురుసు ప్రవర్తనతో విమర్శల బారిన పడ్డాడీ స్పిన్నర్. దిండిగల్ డ్రాగన్స్-తిరుప్పూర్ తమిళయన్స్ మధ్య మ్యాచ్‌లో అశ్విన్ ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. బౌలర్ సాయి కిషోర్ అప్పీల్ చేయడంతో లేడీ అంపైర్ వెంకటేశన్ కృతిక వెంటనే అతడ్ని ఔట్‌గా ప్రకటించింది. అయితే తాను నాటౌట్ అంటూ ఆమెతో వాగ్వాదానికి దిగాడు అశ్విన్. అంపైర్ నిర్ణయం మార్చుకోకపోవడంతో అశ్విన్ సీరియస్ అయ్యాడు. సహనం కోల్పోయిన మాజీ ఆల్‌రౌండర్ పెవిలియన్‌కు వెళ్తూ బ్యాటును బలంగా తన ప్యాడ్లపై కొట్టుకున్నాడు. బౌండరీ లైన్ వద్దకు రాగానే తన గ్లౌవ్స్‌ను తీసి గ్యాలరీలోకి విసిరేశాడు. దీంతో జీతం కట్ చేసి అతడికి బిగ్ షాక్ ఇచ్చారు లీగ్ నిర్వాహకులు.అశ్విన్ మ్యాచ్ ఫీజులో నుంచి 30 శాతం మొత్తాన్ని కట్ చేసేశాడు మ్యాచ్ రిఫరీ అర్జున్ కృపాల్ సింగ్. అంపైర్లతో వాగ్వాదానికి దిగడం, దురుసుగా ప్రవర్తించడంతో పాటు పరికరాలను దుర్వినియోగం చేశారనే అభియోగాల కింద అతడికి జరిమానా విధించాడు మ్యాచ్ రిఫరీ. అశ్విన్ తన తప్పును ఒప్పుకున్నాడని తమిళనాడు ప్రీమియర్ లీగ్ అధికారులు తెలిపారు. కాగా, తిరుప్పూర్‌తో మ్యాచ్‌లో 18 పరుగులు చేసి ఔట్ అయ్యాడు అశ్విన్. ఈ మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో అతడి జట్టు ఓటమిపాలైంది. అశ్విన్ ఔట్ అయిన బంతి లెగ్ స్టంప్ ఆవల పిచ్ అయినట్లు రీప్లేలో స్పష్టంగా కనిపించింది. అయినా అంపైర్ ఔట్ ఇవ్వడం, అప్పటికే డీఆర్‌ఎస్‌లు పూర్తవడంతో తీవ్ర అసహనానికి గురయ్యాడు అశ్విన్.

# వరుస లాభాలకు బ్రేక్.. ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు..!



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ఫ్లాట్‌గా ముగిశాయి. ఇటీవల వరుస సెషన్లలో లాభాల్లో ముగిసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్లు అస్థిరతకు గురయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 82,643.73 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటిక మార్కెట్లు ఒడిదొడుకులను ఎదుర్కొన్నాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ ఇంట్రాడేలో 82,680.79 పాయింట్ల గరిష్టాన్ని తాకగా.. అత్యల్పంగా 82,240.40 పాయింట్ల కనిష్టానికి తగ్గింది. చివరకు 53.49 పాయింట్లు పతనమై.. 82,391.72 వద్ద స్థిరపడింది.నిఫ్టీ 1.05 పాయింట్లు పెరిగి 25,104.25 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,160 షేర్లు పెరిగాయి. మరో 1,723 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో గ్రాసిమ్ ఇండస్ట్రీస్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్ లాభపడగా.. ట్రెంట్, ఆసియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్ నష్టపోయాయి. రియాల్టీ ఇండెక్స్ ఒకశాతం పతనం కాగా.. ఐటీ ఇండెక్స్ 1.7 శాతం పెరిగింది. మీడియా ఇండెక్స్ ఒకశాతం వృద్ధిని నమోదు చేసింది. పవర్ ఇండెక్స్ దాదాపు ఒకశాతం లాభపడింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగియగా.. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.3 శాతం పెరిగింది.

# దేశంలో తగ్గుతున్న పేదరికం.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక




దేశంలో పేదరికం క్రమంగా తగ్గుతోందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%ాదీ×%) తాజా నివేదిక స్పష్టం చేసింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 5.3 శాతంగా ఉన్న పేదరికం.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 4.6 శాతానికి తగ్గిందని ఎస్బీఐ తన రిపోర్టులో తెలిపింది. దేశంలో పేదరికం విషయంలో ఎస్బీఐ నివేదిక, ప్రపంచ బ్యాంక్ నివేదిక దాదాపు ఒకే విధంగా ఉన్నాయి.ప్రపంచ బ్యాంక్ కూడా దేశంలో పేదరికం క్రమంగా తగ్గుతోంది. 2023లో 5.3 శాతంగా ఉన్న పేదరికం ఇప్పుడు 4.6 శాతానికి తగ్గిందని తెలిపింది. పేదరిక నిర్మూలనలో దేశం పురోగతి సాధిస్తున్నదనడానికి ఇది నిదర్శనమని ఎస్బీఐ ఎస్బీఐ తన రిపోర్టులో పేర్కొంది. ఇదిలావుంటే ప్రపంచ బ్యాంక్ ఇటీవల గ్లోబల్ పావర్టీ లైన్‌ను సవరించింది. గతంలో రోజుకు 2.15 అమెరికా డాలర్ల కంటే తక్కువ సంపాదన ఉన్నవారిని పేదలుగా పరిగణించగా.. ఇప్పుడు దాన్ని మూడు డాలర్లకు పెంచింది. అంటే రోజుకు రూ.260 కంటే తక్కువ సంపాదన కలిగి వారిని పేదలుగా పరిగణలోకి తీసుకుంది.ప్రపంచ బ్యాంకు పేర్కొంది. 2011-12 ఆర్థిక సంవత్సరంలో దేశంలో పేదరికం 27.1 శాతంగా ఉండెనని

# అంతర్జాతీయ క్రికెట్‌కు విండీస్ విధ్వంసక బ్యాటర్ నికోలస్ పూరన్ గుడ్‌బై




అంతర్జాతీయ క్రికెట్ నుంచి మరో స్టార్ ప్లేయర్ తప్పుకున్నాడు. వెస్టిండీస్ విధ్వంసక బ్యాటర్ మూడు ఫార్మట్లకు వీడ్కోలు పలికాడు. 29 ఏండ్ల వయస్సులోనే రిటైర్మెంట్ ప్రకటించి క్రికెట్ ప్రపంచానికి షాకిచ్చాడు. విండీస్ వికెట్ కీపర్-బ్యాటర్ నికోలస్ పూరన్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై చెప్పాడు. అయితే ఫ్రాంచైజ్ క్రికెట్‌లో మాత్రం కొనసాగుతానని వెల్లడించారు. దక్షిణాఫ్రికా క్రికెటర్ హెన్రిచ్ క్లాసెన్ రిటైర్మెంట్ ప్రకటించిన కొన్ని రోజుల వ్యవధిలోనే పూరన్ అంటర్జాతీయ క్రికెట్ నుంచి తప్పుకోవడం విశేషం. ఈమేరకు పూరన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేశాడు. ఇది ఎంతో కఠినమైన నిర్ణయమని, అయినప్పటికీ చాలా ఆలోచించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నా అని రాసుకొచ్చాడు.'చాలా ఆలోచించిన తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాలని నిర్ణయించుకున్నా. తాము ఎంతో ఇష్టపడే ఈ ఆట చాలా ఇచ్చింది. ఇస్తూనే ఉంటుంది. వెస్టిండీస్ ప్రజలకు ప్రాతినిధ్యంవహించే అవకాశం ఎంతో ఆనందాన్ని, మరపురాని జ్ఞాపకాలు మిగిల్చింది. ఆ మెరూన్ రంగు ధరించడం, జాతీయగీతం కోసం నిలబడటం, మైదానంలోకి అడుగుపెట్టిన ప్రతిసారీ పూర్తిస్థాయిలో ప్రదర్శన ఇవ్వడం. నిజంగా మాటల్లో చెప్పడం కష్టం. కెప్టెన్‌గా జట్టును నడిపించడం నేను ఎల్లప్పుడూ గుర్తుంచుకునే గౌరవం' అని రాసుకొచ్చారు. నాపై చూపిన అమితమైన ప్రేమకు ధన్యవాదాలు, కష్ట సమయాల్లో నావెంటే ఉన్నారంటూ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఈ ప్రయాణంలో నాతో కలిసినందుకు కుటుంబ సభ్యులు, స్నేహితులకు ధన్యవాదాలు తెలిపారు. వారి నమ్మకం, మద్దతు తనను ముందుకు నడిపించాయని చెప్పారు.

# భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీకి మరో గౌరవం దక్కింది.




క్రికెట్ కు చేసిన అత్యుత్తమ సేవలకు గాను ఇంటర్ నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ధోనిని ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్ లోకి చేర్చింది. లండన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ధోనితో పాటు క్రికెట్ దిగ్గజాలు మాథ్యూ హేడెన్, హాషీమ్ ఆమ్లా, గ్రేమ్ స్మిత్, డేనియల్ వెట్టోరి, సనా మీర్, సారా టేలర్‌లను కూడా హాల్ ఆఫ్ ఫేమ్‌లోకి చేర్చారు.ఈ సందర్భంగా ధోనీ మాట్లాడుతూ "ఈ గౌరవం జీవితాంతం గుర్తుండిపోతుంది. ప్రపంచవ్యాప్తంగా గొప్ప క్రికెటర్లతో నా పేరును చేర్చినందుకు గర్వంగా ఉంది." అని పేర్కొన్నారు. ధోనీ ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు సంపాదించిన 11వ భారతీయుడిగా నిలిచారు.ఇదిలా ఉండగా, ధోని తన అంతర్జాతీయ కెరీర్‌లో 538 మ్యాచ్‌లు ఆడి 17,266 పరుగులు చేశాడు. వికెట్ కీపర్‌గా 829 అవుట్‌లను నమోదు చేశాడు. ధోని నాయకత్వంలో టీమిండియా 2007 ప్రపంచ కప్, 2011 ప్రపంచ కప్, 2013 ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది.

# అప్పుడే గుడ్‌బై చెబుతాడనుకుంది

## -రోహిత్ వన్డే భవితవ్యంపై బీసీసీఐ



**న్యూఢిల్లీ:** రోహిత్ శర్మ..తెల్లబంతుల ఫార్మాట్‌లో అన్ని తరాలకు నిస్సందేహంగా గొప్ప క్రికెటర్. 38 ఏళ్ల రోహిత్ టీ20లలో అత్యధిక రన్స్ చేసిన బ్యాటర్. అలాగే వన్డేలలో 11వేలకు పైగా పరుగులు సాధించిన ఆటగాడు. నిరుడు జూన్‌లో టీమిండియా వరల్డ్ కప్ నెగ్గాక పొట్టి ఫార్మాట్‌కు హిట్‌మ్యాన్ రిటైర్మెంట్ ప్రకటించాడు. తాజాగా టెస్ట్‌లకూ వీడ్కోలు పలికాడు. ప్రస్తుతం కేవలం 50 ఓవర్ల ఫార్మాట్‌కే పరిమితమైన రోహిత్ 2027 వన్డే ప్రపంచ కప్ ఆడాలన్న పట్టుదలతో ఉన్నాడు. కానీ గత మార్చిలో ముగిసిన ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ తర్వాత హిట్‌మ్యాన్ వన్డేలకు గుడ్‌బై చెబుతాడని బీసీసీఐ భావించిందట! 'నిజం చెప్పాలంటే.. చాంపియన్స్ ట్రోఫీ అందుకున్నాక రోహిత్ వన్డేలకూ రిటైర్మెంట్ ప్రకటిస్తాడని అంచనా వేశాం. అయితే రోహిత్ వన్డే భవితవ్యంపై అతడికి, సెలెక్టర్లకు నడుమ ఎలాంటి చర్చా జరగలేదు' అని బీసీసీఐ అధికారి ఒకరు వెల్లడించారు. భారత జట్టు తదుపరి వన్డే సిరీసను ఆగస్టులో బంగ్లాదేశ్‌తో ఆడాల్సి ఉంది. అయితే ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో పరిస్థితుల రీత్యా చూస్తే ఆ సిరీస్ జరిగేది అనుమానమే. అది రద్దయితే అక్టోబరులో మూడు వన్డేల సిరీసకోసం భారత జట్టు ఆస్ట్రేలియా వెళ్లాల్సి ఉంది. కాగా..సౌతాఫ్రికా ఆతిథ్యమిచ్చే తదుపరి వన్డే వరల్డ్ కప్‌నకు రెండేళ్లకు పైగా వ్యవధి ఉంది. ఆ మెగా టోర్నీ సమయానికి రోహిత్ 40వ ఏట ప్రవేశిస్తాడు.అయితే రాబోయే వన్డే వరల్డ్ కప్ వరకూ అతడు ఇదే స్థాయిలో దూకుడుగా ఆడగలడా..అన్నది ప్రశ్న. ఈ క్రమంలో రోహిత్ కెప్టెన్సీ నిలబెట్టుకుంటాడా అనేది కూడా చూడాలి. సారథ్య బాధ్యతలు లేకపోవడం రోహిత్‌కు ప్రతికూలమే కాగలదు. ఇప్పటికే భిన్న ఫార్మాట్లకు భిన్న సారథుల దిశగా భారత క్రికెట్ అడుగులు వేస్తోంది. టీ20లకు సూర్యకుమార్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇక టెస్ట్ జట్టు గిల్ సారథ్యం వహిస్తున్నాడు. ఈక్రమంలో వన్డేలకూ కొత్త నాయకుడిని ఎంపిక చేసే అవకాశాలు ఎంతో దూరంలో లేకపోలేదు.

# రేపు మార్కెట్లోకి వివో సరికొత్త 5జీ ఫోన్.. ఫీచర్లు ఇవే!





ఎ చైనాకు చెందిన మొబైల్ తయారీ కంపెనీ వివో తన టీ4 సిరీస్‌లో సరికొత్త మోడల్‌ను దేశీయ మార్కెట్లోకి తీసుకొస్తున్నది. ఇప్పటికే %ు4, ు4ఇ 5+% స్మార్ట్‌ఫోన్లను అందుబాటులోకి తీసుకొచ్చిన సంస్థ వివో టీ4 అల్ట్రా 5జీ పేరుతోయూజర్లకు పరిచయం చేసింది. 50 ఎంపీ కెమెరా, 5500 అందిచనుంది. దీనిని జూన్ 11న మధ్యాహ్నం 12 గంటలకు భారతదేశంలో విడుదల చేయనుంది. ఈ మొబైల్ ధర, ఫీచర్ల వివరాలు (16.94 సెంటీమీటర్లు) క్వాడ్-కర్వ్ డిస్‌ప్లేను కలిగి ఉంటుంది. ఇందులో మీడియాటెక్ 9300ం చిప్‌సెట్‌ను ఉపయోగించింది. ఓఎస్ 15 పై రన్ అయ్యే ఈ ఫోన్‌లో 3 స్టోరేజ్ అందుబాటులో ఉన్నాయి.ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ సపోర్ట్‌తో 50ఎంపీ సోనీ ఐఎంఎక్స్ 921 ప్రైమరీ కెమెరా, 50ఎంపీ కెమెరా ఉన్నాయి. ఫ్లీ ప్రియుల కోసం, ఈ ఫోన్‌లో 50%వీూ% సెల్ఫీ కెమెరా ఉన్నాయి. ఇందులో 90%ఔ% ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్‌తో ఉండనుంది.అధికారికంగా ఇంకా వెల్లడించనప్పటికీ.. భారతదేశంలో వివో %ు%4 అల్ట్రా 5%+% ధర దాదాపు రూ. 35 వేల లోపు ఉంటుందని తెలుస్తున్నది. గతంలో వివో %ు%3 అల్ట్రా 5%+% మోడల్‌ను కూడా రూ.31,999కి ప్రవేశపెట్టింది. ఈ ఫోన్ ప్రముఖ ఈకామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్‌తోపాటు వివో ఇండియా ఈ-స్టోర్, ఎంపిక చేసిన రిటైల్ స్టోర్లలో (ఆఫ్‌లైన్‌లో) అందుబాటులో ఉన్నది.

బుధవారం,
జూన్ 11, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక


# మాల్దీవులకి గ్లోబల్ బ్రాండ్

## అంబాసిడర్‌గా ఎంపికైన కత్రినా కైఫ్




పర్యాటకులకి మాల్దీవ్స్ ఎంతటి ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తుందనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. నీలి రంగు సముద్రం చూస్తుంటేనే మనసు పులకరించిపోతుంది. అయితే మాల్దీవ్స్ జీవితంలో ఒక్కసారైన చూడాలని చాలా మందికి కల ఉంటుంది. ఆ కలని కొందరు సాకారం చేసుకుంటున్నారు. అయితే ఇప్పుడు మాల్దీవులకి గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా కత్రినా కైఫ్ ఎంపికయింది. మాల్దీవులను ప్రముఖ పర్యాటక గమ్యంగా పరిచయం చేయడంలో భాగంగా కత్రినాని అంబాసిడర్‌గా ఎంపిక చేసినట్టు మాల్దీవుల టూరిజం ప్రమోషన్ సంస్థ అయిన మాల్దీవ్స్ మార్కెటింగ్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ కార్పొరేషన్ (%వీపీ=జ%) తాజాగా ప్రకటించింది. కత్రినా కైఫ్ రాయబారిగా ఎంపిక కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ.. మాల్దీవులు అనేవి సహజసిద్ధమైన అందం, ఎంతో ప్రశాంతంగా ఉండే ప్రదేశం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యాటకులని పెంచేందుకు, వారికి అత్యుత్తమ అనుభవాలను అందించేందుకు నా వంతు కృషి చేస్తానని కత్రినా స్పష్టం చేశారు. మరోవైపు, మాల్దీవ్స్ రాజకీయంగా కూడా భారత్ సంబంధాలు మెరుగుపరచుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తుంది. మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముఇజ్జు ఇచ్చిన ఆహ్వానానికి సానుకూలంగా స్పందించిన , భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూలై నెలలో మాల్దీవులకు వెళ్లే అవకాశముందంటూ నెట్టింట ప్రచారం జరుగుతుంది. ఇదే నిజమైతే ముఇజ్జు అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రధాని మోదీ మొదటి పర్యటన అవుతుంది. కత్రినా కైఫ్ గ్లోబల్ అంబాసడర్‌గా, మరోవైపు ప్రధాని మోదీ పర్యటన ..ఈ రెండు సంఘటనలూ మాల్దీవులను ఒక ప్రపంచ చేయడం ఖాయం అని నెటిజన్స్ అంటున్నారు. కాగా, ఆ మధ్య ప్రధాని మోదీపై మాల్దీవులకు చెందిన ముగ్గురు మంత్రులు మరియం షియూనా, మాల్షా షరీఫ్, మజూమ్ మాజిద్.. చేసిన అనుచిత వ్యాఖ్యలు చేసిన తర్వాత భారతీయులంతా మాల్దీవులను బహిష్కరించారు. ఈ క్రమంలో భారతీయులని ఆకర్షించే ప్రయత్నం చేస్తుంది. అందుకే కత్రినాని అంబాసిడర్‌గా ఎంపిక చేసినట్టు తెలుస్తుంది.

# పెద్ది' సినిమా షూటింగ్ నుంచి లీకైన కేక్ కటింగ్ ఫొటో!



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఓ భారీ సెట్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు మేకర్స్. ఈ షెడ్యూల్‌లో భాగంగా భారీ పోరాట సన్నివేశాలతో పాటు, చిత్రంలోని ముఖ్య తారాగణంపై కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది. ఇదిలావుంటే, తాజాగా ఈ మూవీ సెట్స్ నుంచి ఒక ఫోటో బయటకు వచ్చింది. 'పెద్ది' చిత్రయూనిట్‌లోని ఒక సభ్యుడి పుట్టినరోజు సందర్భంగా టీమ్ సభ్యులు అతడి బర్త్‌డేని గ్రాండ్‌గా సెలబ్రేట్ చేశారు. రామ్ చరణ్‌తో పాటు జాన్వీ కపూర్ దగ్గరుండి అతడితో కేక్ కట్ చేయించారు. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో రామ్ చరణ్‌తో పాటు కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తుండగా, రత్నవేలు సినిమాటోగ్రఫీ, కొల్లా అవినాష్ ఆర్ట్ డైరెక్షన్, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. జగపతిబాబు, దివ్యేందు భట్టాచార్య వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. వృద్ధి సినిమాస్ సమర్పణలో సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్, టీ-సిరీస్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.

# యోగా.. ప్రపంచానికి భారత్ ఇచ్చిన పెద్ద గిఫ్ట్




యోగానుఉద్దేశించి అగ్ర కథానాయకుడు చిరంజీవి తన అభిప్రాయాన్ని తెలిపారు. ప్రపంచానికి భారత్ ఇచ్చిన బహుమతి అని ఆయన అన్నారు. జూన్ 21న యోగా దినోత్సవాన్ని అందరూ కలిసి సెలబ్రేట్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. దీని గురించి ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. "ఫోకస్ వల్ల ఫిట్‌నెస్ పెరుగుతుంది. యోగా చేస్తే ఈ రెండూ వస్తాయి. యెగా డేను సెలబ్రేట్ చేసుకుందాం.. ప్రపంచానికి మన దేశం ఇచ్చిన బహుమతి యోగా. సరిహద్దులు దాటి దీన్ని సెలబ్రేట్ చేసుకుందాం" అని ట్వీట్‌లో పేర్కొన్నారు. యోగాకు మరింత ప్రాచుర్యం కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా అంతర్జాతీయ యోగా మాసోత్సవాలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా అన్ని రాష్ట్రాల్లో యోగా డేను నిర్వహిస్తున్నారు. దీనిపై ప్రధాని మోదీ కూడా హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో యోగా దినోత్సవంపై ప్రజల్లో ఉత్సాహాన్ని చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని, ఏపీ ప్రజలు చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు. యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. జూన్ 21న ఏపీలో యోగా దినోత్సవం నిర్వహించుకునేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.


# మరింత వెనక్కి దేవరకొండ సినిమా!




ఇవాళ భారీ తెలుగు సినిమాలన్నీ విఎఫ్ఎక్స్‌మీదనే ఎక్కువగా డిపెండ్ అవుతున్నాయి. ఆ వర్క్ కాస్తంత ఆలస్యమైనా... పోస్ట్ ప్రొడక్షన్ లో ఊహకందని జాప్యం ఏర్పడుతోంది. దాంతో సినిమాలను ముందు ప్రకటించిన తేదీకి విడుదల చేయలేని నిస్సహాయ స్థితిలోకి నిర్మాతలు జారిపోతున్నారు. పవన్ కళ్యాణ్ (%ఖుఖుఅ కారణంగానే 'హరిహర వీరమల్లు' సినిమా పూర్తి కావడం లేట్ అయ్యిందన్నది వాస్తవం. అయితే... పవన్ కళ్యాణ్ డేట్స్ ఇచ్చి, షూటింగ్ పూర్తి చేసినా... విడుదల మరోసారి వాయిదా పడింది. ఇప్పుడు దానికి కారణం సకాలంలో కాని వీఎఫ్ఎక్స్ పనులు. జూన్ 12న జనం ముందుకు రావాల్సిన ఈ మూవీ ఇప్పుడు వాయిదా పడింది. ఎప్పుడు వస్తోందో మేకర్స్ ఇంకా చెప్పలేకపోతున్నారు. ఇదిలా ఉంటే... విఎఫ్ఎక్స్ కారణంగానే పలుమార్లు వాయిదా పడిన 'కన్నప్ప'సినిమా ఎట్టకేలకు ఈ నెల 27న విడుదల అవుతోంది. అలానే అనేక సార్లు పోస్ట్ పోన్ అయిన నితిన్ 'తమ్ముడు' సినిమాను జూలై 4న విడుదల చేస్తున్నారు. నిజానికి ఇదే తేదీన విజయ్ దేవరకొండ 'కింగ్ డమ్' సైతం రావాల్సి ఉంది. కానీ ఇప్పుడు ఆ తేదీన అది రావడం లేదని, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ చాలా బాలెన్స్ ఉందని తెలుస్తోంది. ఇప్పటి నుండి నాన్ స్టాప్ గా టీమ్ వర్క్ చేస్తే... జూలై 25న ఈ సినిమాను విడుదల చేసే ఆస్కారం ఉందట. మొదట్లో జూలై 24న చిరంజీవి 'విశ్వంభర' విడుదల కావచ్చుననే వార్తలు వచ్చాయి. కానీ ఆ సినిమా విఎఫ్ఎక్స్ కూడా ఆశించిన స్థాయిలో రాకపోవడంతో మళ్ళీ చేస్తున్నారు. సో... అవి ఒక కొలిక్కి వచ్చే వరకూ 'విశ్వంభర' రిలీజ్ డేట్ గురించి ఆలోచించవద్దని చిరంజీవే స్వయంగా చెప్పాడని అంటున్నారు. దాంతో జూలై 25వ తేదీ స్లాట్ దాదాపుగా ఖాళీ ఉన్నట్టే! కేవలం హొంబలే ఫిల్మ్స్ 'మహావతార్ నరసింహ' అనే పాన్ ఇండియా మూవీ మాత్రం ఆ రోజున వస్తుందని


# 'ది ఢిల్లీ ఫైల్స్'కి బదులుగా 'ది బెంగాల్ ఫైల్స్'

## సినిమా టైటిల్ మార్చిన దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి




ది కశ్మీర్ ఫైల్స్', 'ది తాష్కెంట్ ఫైల్స్' వంటి సంచలన చిత్రాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి తన తదుపరి చిత్రం 'ది ఢిల్లీ ఫైల్స్' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాను 'ది కశ్మీర్ ఫైల్స్' నిర్మించిన టాలీవుడ్ బ్యానర్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 5 2025న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ చిత్ర టైటిల్‌పై సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఈ సినిమా టైటిల్‌ను 'ది ఢిల్లీ ఫైల్స్ నుంచి 'ది బెంగాల్ ఫైల్స్: రైట్ టు లైఫ్ అని మార్చినట్లుగా ప్రకటించాడు. దీంతో ఈ చిత్రం ది బెంగాల్ ఫైల్స్ అంటూ ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమా టీజర్‌ను జూన్ 12న విడుదల చేయనున్నారు అభిషేక్ అగర్వాల్, పల్లవి జోషి సహనిర్మాతలుగా వ్యవహరించిన ఈ చిత్రంలో మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, పల్లవి జోషి, గోవింద్ నామ్‌దేవ్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం అగ్నిహోత్రి 'ఫైల్స్' ట్రయాలజీలో మూడవ భాగం, దీనిలో 'ది తాష్కెంట్ ఫైల్స్' (2019) మరియు 'ది కశ్మీర్ ఫైల్స్' (2022) కూడా ఉన్నాయి.

# మళ్ళీ తెరపైకి షారుఖ్ ఖాన్ సుకుమార్ కాంబో



బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ మరోసారి సౌత్ దర్శకుడితో చేతులు కలపబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. పుష్ప ది రూల్ సినిమాతో నేషన్ వైడ్ బ్లాక్ బస్టర్ అందుకున్న దర్శకుడు సుకుమార్ తో కలిసి షారుఖ్ తన తదుపరి ప్రాజెక్ట్ చేయబోతున్నట్లు చాలా రోజులుగా వార్తలు ప్రచారంలో ఉన్నాయి. అయితే ఈ కాంబో మళ్లీ తెరపైకి రాగా.. ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ నిర్మించబోతుందని వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా బడ్జెట్ దాదాపు రూ.200 నుంచి రూ.300 కోట్లు ఉండబోతుందని సమాచారం. అలాగే ఈ సినిమాకు షారుఖ్‌తో పాటు సుకుమార్ భారీ పారితోషికం ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. అయితే, ఇప్పటివరకు ఈ మెగా ప్రాజెక్ట్‌పై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. షారుఖ్ ఖాన్ ప్రస్తుతం తన 'కింగ్', 'పఠాన్ 2' వంటి ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. సుకుమార్ కూడా ప్రస్తుతం తన తర్వాతి ప్రాజెక్ట్ కోసం సిద్ధమవుతున్నట్లు సమాచారం.

# పవన్ కళ్యాణ్, బాలయ్య మధ్య బిగ్ ఫైట్

## నటసింహం బర్త్‌డే రోజు పవర్ స్టార్ ఆసక్తికర ట్వీట్




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, నందమూరి నటసింహం బాలయ్య ప్రస్తుతం సినిమాలతో పాటు రాజకీయాలలో యాక్టివ్‌గా ఉన్నారు. ఈ ఇద్దరు హీరోలు 2025లో బిగ్గెస్ట్ వార్‌కి తెరలేపనున్నట్టు అర్థమవుతుంది. దసరా పండుగని టార్గెట్ చేసుకొని ఈ ఇద్దరు హీరోలు పోటీ పడేందుకు సిద్ధమైనట్టు తెలుస్తుంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న ఓజీ చిత్రానికి సుజిత్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో ప్రియాంక అరుళ్ మోహన్ కథనాయికగా నటిస్తుండగా, శ్రియా రెడ్డి కీలక పాత్రను పోషిస్తుంది. ఈ చిత్రానికి తమన్ సంగీతాన్ని అందిస్తున్నారు. డివివి ఎంటర్‌టైన్మెంట్స్ పై దానయ్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మూవీ షూటింగ్ పూర్తైనట్టు తెలుస్తుండగా, ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్టు మేకర్స్ పోస్టర్ ద్వారా తెలియజేశారు. మరోవైపు అఖండ చిత్రానికి సీక్వెల్‌గా రూపొందుతున్న అఖండ 2 చిత్రంతో బాలయ్య సందడి చేసేందుకు సిద్ధమయ్యారు. బాలయ్య, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రూపొందుతున్న అఖండ 2 జరుపుకుంటుంది. ఇందులో సంయుక్త హీరోయిన్‌గా నటిస్తోంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపిచంద్ ఆచంటలు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా నందమూరి తేజస్విని సమర్పిస్తున్నారు. ఈ చిత్రానికి కూడా తమన్ సంగీతాన్ని అందిస్తున్నాడు. రీసెంట్‌గా చిత్ర టీజర్ విడుదల చేస్తూ మూవీని సెప్టెంబర్ 25న విడుదల చేయబోతున్నట్టు ప్రకటించారు. ఈ రెండు సినిమాలు కూడా దసరా హాలీడేస్‌ను క్యాష్ చేసుకోవాలని భావించి ఒకే రోజు విడుదల కాబోతున్నాయి. దీంతో పవన్ , బాలయ్య సినిమాల మధ్య బిగ్ ఫైట్ అయితే ఉంటుంది. ఇక ఈ రోజు బాలయ్య బర్త్ డే సందర్భంగా పవన్ కళ్యాణ్ తన సోషల్ మీడియా ద్వారా విషెస్ చెప్పడం ప్రాధాన్యత సంతరించుకుంది. శతాధిక చిత్రాల కథానాయకుడు, హిందూపురం శాసన సభ్యులు, నందమూరి బాలకృష్ణకి జన్మదిన శుభాకాంక్షలు. చారిత్రక, జానపద, పౌరాణిక పాత్రలు పోషించి మెప్పు పొందిన కథానాయకుడు. ప్రజాల జీవితంలో భాగంగా హిందూపురం ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఆయనకు సంపూర్ణ ఆరోగ్యం, సుఖ సంతోషాలు అందించాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను అని పవన్ తన ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. ఈ పోస్ట్ ఇప్పుడు వైరల్‌గా మారింది.

# ఓటీటీలోకి సంతానం హారర్ కామెడీ..స్ట్రీమింగ్ ఎక్కడంటే!




ఎ ప్రముఖ తమిళ నటుడు సంతానం నటించిన హారర్ కామెడీ చిత్రం 'డీడీ నెక్స్ట్ లెవెల్'. తమిళ హారర్ కామెడీ ఫ్రాంచైజీ డీడీ నుంచి వచ్చిన నాలుగో చిత్రమిది. ఈ సినిమాకు ఎస్. ప్రేమ్ ఆనంద్ దర్శకత్వం వహించగా.. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్, ది షో పీపుల్ బ్యానర్‌లపై వెంకట్ బోయనపల్లి, ఆర్య సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించారు. సంతానంతో పాటు గౌతం వాసుదేవ్ మీనన్, సెల్వరాఘవన్, నిజల్గల్ రవి, గీతికా తివారీ, మొట్ట రాజేంద్రన్, యషికా ఆనంద్, కస్తూరి శంకర్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. మే 16న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఇదే చిత్రం తాజాగా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక జీ5లో తెలుగులో జూన్ 13 నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది. ఈ సినిమా కథ కృష్ణమూర్తి (సంతానం) అనే సినీ విమర్శకుడు, యూట్యూబర్ చుట్టూ తిరుగుతుంది. తన జెన్యూన్ రివ్యూలతో కృష్ణమూర్తి యూట్యూబ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకోవడంతో పాటు ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందుకుంటాడు. అయితే ఒకరోజు కృష్ణమూర్తికి హిచ్‌కాక్ ఇరుదరాజ్ (సెల్వరాఘవన్) అనే దర్శకుడు తీసిన 'డీడీ నెక్స్ట్ లెవెల్' అనే సినిమా స్క్రీనింగ్‌కు హాజరుకావాలని ప్రత్యేక ఆహ్వానం వస్తుంది. దీంతో అతను తన కుటుంబంతో కలిసి ఆ సినిమా చూడడానికి వెళ్తాడు. అయితే తాను వెళ్లింది ఒక దెయ్యాల థియేటర్ అని, అక్కడికి వెళ్తే బయటకు రావడం అసాధ్యమని కృష్ణమూర్తికి తెలుస్తుంది. ఎ ప్రముఖ తమిళ నటుడు సంతానం నటించిన హారర్ కామెడీ చిత్రం 'డీడీ నెక్స్ట్ లెవెల్'. తమిళ హారర్ కామెడీ ఫ్రాంచైజీ డీడీ నుంచి వచ్చిన నాలుగో చిత్రమిది. గతంలో తాను రివ్యూ ఇచ్చిన ఒక సినిమా నిర్మాత తనపై పగ తీర్చుకోవడానికే ఇలా చేశాడని గ్రహిస్తాడు. దీంతో ఆ థియేటర్ నుంచి ఎలాగైనా బయటపడాలని కృష్ణమూర్తి ప్రయత్నిస్తాడు. అయితే ఆ థియేటర్ నుంచి కృష్ణమూర్తి ఎలా బయటపడ్డాడు. అసలు కృష్ణమూర్తిని టార్గెట్ చేసిందేవరు అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిం

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com